First Edition 1945
Second Edition 1946
Third Edition 1947

Approved for Class Use—Non detailed study
Vide Supplement to Part I-B of Fort St. George Gazette dated 14-5-46, Page 90.

Printed at
Sree Parasakti Printing Works Tenali. G 97
For Rao Brothers (Regd.) Tenali.
(Q. H. G/17)

విషయసూచిక

పాదుషా

మొదటి ప్రకరణము

నిరంకుశాధికారము

> ఏమఱి రక్షసాలని మృ
> గేంద్రుని నక్కయు గోలుపుచ్చు......
>
> —తిక్కన సోమయాజి.

'సార్వభౌమేంద్రుఁడు సూర్యారాధన యందు నిమగ్నులై యున్నారు కాఁబోలు.' అనియొకయువకుఁ డరుదెంచి అక్బరుపాదుషాను హెచ్చరించు కొనెను.

అది స్కంధావార సన్నివేశము. అల్లంత దూరమున నొక వృక్షచ్ఛాయ యందు శిలాతలముపైఁ జక్రవర్తి అక్బరు స్కంధము నానుకొని నిలిచి యుండెను. పశ్చిమాద్రి నధిరోహించి మందరశ్మితో నుండు పతంగబింబము వంకఁ జూపులఁ బఱపుచుండు సార్వభౌముఁడు మిత్రునిఁ గాంచి 'కుమారసింహా! ఇది పరిహాసము కాదుగదా! ప్రభాకరుఁడు ప్రత్యక్షదైవమని నాయభిప్రాయము' అని భావగంభీరముగాఁ బలికెను.

అక్బరు పాదుషాకు రమారమి పదునైదు వత్సరము లుండును. అతని వదనారవిందము దిదృక్షుసమ్మోహనకరమై సత్కుల ప్రసూనతను జెప్పకయే చెప్పుచుండును. నిర్నిద్ర తేజస్కములును, ఆకర్ణాంతములు నగు నాధరణీపతి నేత్రములు ప్రేక్షక మర్మ విభేదకము లయ్యును ప్రసన్నత కాలవాలములై యుండును. సమ విభక్తాంగక మగు నాతని శరీరము సౌష్ఠవోపేతమై సుకుమార సుందరమై యుండును. చిత్రాలంకార విలసితమును, అమూల్యము నగు అంగరఖా నవరత్న ఖచితమగు నాతని యుష్ణీషమునకు శోభ నిచ్చుచుండెను. ఆతని సింహమధ్యమునకుఁ గల కరవాలముపై 'సంగ్రామ' మను నక్షరములు ప్రకాశించు చున్నవి. ఇట్లు తేజఃపుంజమైన పాదుషారూపము తదీయ ప్రతాప పౌరుషాదులను జాటుచుండెను.

ఆగంతుక యువకుఁడు చక్రవర్తిని సమీపించి గౌరవపురస్సరముగా 'వీరవిఖ్యాతులును, మొగలు సామ్రాజ్య రమాదురంధరులు నగు అక్బరుచక్రవర్తితో సరసము లాడునంతటి మూర్ఖుఁడఁ గాను' అని విన్నవించెను.

అందులకుఁ బాదుషా 'కుమారసింహా! నీవు వచించినట్లు నేను భూమీశుఁడనే; కాదనను. కాని దివ్యానంద బంధురమును, గాఢానురాగ సుందరము నగు మనమైత్రికి నా పదవి శోభాదకారిమై యుండవలయునుగాని యీషణ్మాత్రమేని ప్రతిబంధకమై యుండరాదు. సఖునకు లేని చనవు మఱి యెవరి కుండును?' అని వాని భుజముపైఁ దట్టుచుఁ జిఱునవ్వు మొఱయఁ బలికెను.

'ఉండక యేమి?' విజయలక్ష్మి కున్నది. పాదుషాగారికి నా యభివందనములు. నేఁటి సమరమున విజయశ్రీ యశో ధామముతో మీ కంఠసీము నలంకరించినది. లక్ష్మి గ్రుడ్డిది యని కవీశ్వరు లనుచుందురు. ఆ వాక్యము సత్యేతర మని యీ సంఘటనము నిరూపించినది' అని కుమారసింహుఁడు ప్రస్తుతించెను.

'మిత్రమా! ఆనంద శిఖర సోపానములు నిట్టనిలువుగా నుండును. అధికార భారము తోడను, భాగ్యావరోధము తోడను నరుఁడు వాని నారోహించి చరితార్థుఁడగుట సులభ సాధ్యము కాదు.'

'నిజమే. అది సామాన్యుల విషయము. మీయట్టి మహా పురుషులు కేవలము ఖ్యాతికామిత్వము తోడఁ గాని, భోగ పరాయణత్వము తోడఁ గాని అధికార ప్రకటనార్థము గాని, ఉన్నతపదవుల నలంకరింపరు. ధర్మసంస్థాపనార్థమును, దీన జనరక్షణార్థమును మీరు మొగలు రాజ్య సింహాపీఠి నధిష్ఠించి తిరి. ఉదార చరితులకు వసుధయంతయు కుటుంబము కదా.

'రణాంగణము నందలి నీ వీరవిక్రమ విహార మనన్యమై యుండినది. అసంఖ్యాకు లగు నరివీరులను కృతాంత నిశాంత మున కతిథులనుగా బుత్తెంచితివి. నీ మిత్రవాత్సల్య మద్వితీ యము; నీ రాజభక్తి నిరుపమానము.'

'సార్వభౌమ వరేణ్యా! నా దేశభక్తి కూడ అమో ఘము. పరస్పర ద్వేషానల జ్వాలలకుఁ జిక్కించి ఆసేతు హిమాచలము సర్వనాశ మొనరింప సమకట్టియుండును

అశేషరాజన్యమ్మన్యుల బాఱి నుండి స్వదేశమును రక్షించి, ధర్మనిరతులును, స్వకులాభిమానరహితులును, బలాఢ్యులు నగు మీయట్టి ధరాధీశుల రక్షణయం దుంచుట మాబోంటి యువకవీరులకు విధి యని నా మనవి.'

'ఔను కుమారసింహా! మహోత్కృష్టమగు నా బాధ్యతను సక్రమముగను, నిష్పక్షపాతముగను నిర్వహించుటయు నా ధర్మమై యున్నది. నా ప్రభుత యందు జాతి మత వివక్షతలను పాటింపను. సుగుణ పుంజములును, శక్తిసామర్థ్యములును, ఎక్కడున్న నేమి, వానిని సత్కరింప వలయునని నా యభిమతము. ప్రజానురాగము ప్రభుత్వమునకుఁ బ్రధానాంగ మని నాకుఁ దెలియును. తండ్రికిఁ దనయులపై సమాన వాత్సల్యాను రాగము లుండుఁగాని, ఒక్కనిపైఁగాని ప్రత్యేకప్రేమ యుండదు; అట్లే ప్రభువు సైతము ప్రవర్తింపఁ జనును.'

కుమారసింహుఁడు భక్తిశ్రద్ధలతో పాదుషామాటల నాలకించుచుండెను. 'సార్వభౌమా! మీ యాశయము లన్నియు ఫలోదయములగుఁగాక! సత్వరము భారతాంబరమున భాగ్యభానూదయ మగుఁగాక! భగవానుఁ డిరువురకుఁ దోడగుఁగాక!' అని యా యువకుం డానందముతోఁ బలుకుచుండ 'బేటా' అను పిలుపు వారికి విననయ్యెను.

వా రా శబ్దము వచ్చిన దిక్కు మొగమై నిలిచిరి. దూరమున నొక మానవుఁడు వారి కభిముఖుఁడై యరుదెంచుచుండుటను వారు గాంచిరి. 'కుమారసింహా! బైరాంఖాను బాబాజీ వచ్చుచున్నాఁడు. ఏదియో విశేష ముండును' అని అక్బరు

పలికెను. ఖానునిపేరు విన్నంతనే, కుమారసింహుఁడు చకితాత్ముఁ డయ్యెను.

ఇప్పు డారంగమున కొక నూతనపురుషుఁడు ప్రవేశించెను. దర్శనమాత్రమున వాని యాకార వేషములు భయ సంజనకములై యుండెను. తామ్రవర్ణముతో నెకసక్కెము లాడు వాని వదనకాంతి పరిసరప్రాంతముల నలమియుండు వృద్ధాదిత్యుని యరుణాంశు కాంతులతో మేళవించి యుండెను. నాసిస్థూలమును, సుదీర్ఘ మునగు పన్నగరాజము బుసలుగొట్టుచు వర్తులాకృతులను దాల్చియున్నదో యని భ్రమఁగొల్పు పగిది, బుటేదారి పట్టుబట్టల మడత లొండొంటిఁ బెనవైచి కొని యామహమ్మదీయ వీరునకు శిరోవేష్టమై తనరారి యుండ, దానికుచ్చెకొంగు అల్లన వీతెంచు పిల్లగాలులకు లోనై వాని విశాలవక్షోభాగము నంతటిని గ్రమ్మియుండు గడ్డముపై నెడనెడఁ బ్రాఁకుచుండెను. వాని మిడిగ్రుడ్లు క్రూరకఠోర వీక్షణములను విఱఁజిమ్ముచు హృదయాంతర్గతములగు నిశితనిష్ఠుర భావములను వెలికి గ్రక్కుచుండెను. తనుత్రాణాచ్ఛాదితమును, బలిష్ఠము నగు నాతని దేహమునకు దక్షిణభుజమునుండి వల్లెవాటుగా నుండు పట్టుపగ్గమునకుఁ బట్టాకత్తి తగిలింపఁ బడియున్నది.

బైరాంఖానుఁడు వారిని జూచి 'బేటా! నిత్యనూతనాభివృద్ధుల నందు మొగలుసామ్రాజ్యమునకు నీవునాథుఁడవు. హిందూస్థాన మంతయుఁ బ్రస్తుతము నీపైఁ గన్నిడి యున్నది. పితృపితామహ ప్రదత్తమగు నీమహాసామ్రాజ్యము నీకు

దక్కఁగించుటకై హైందవులును, కొందఱు హైందవేతరులును పన్నాగములఁ బన్నుచున్నారు. ఇది నీకుఁ దెలియనిది కాదు. కాని మృగరాజునోటి కబళమును గొనఁ గమకించు గోమాయువు కృతకృత్యులు కాదనుట నాకుఁ దెలియని విషయము గాదు. అయినను కార్యసిద్ధిపట్ల మానవుఁ డప్రమత్తుఁడై యుండరాదు. మీఁదుమిక్కిలి నీవు బాలుఁడవు; లోకానుభవము చాలదు. అగుట నిట్లొంటరి పాటున నీవుండ రాదు. వేగులవలన నీవిచట నుండుట యెఱింగి వచ్చితిని. రాచకార్యములు పెక్కులున్నవి' అని మందలించెను.

అక్బరుపాదుషా యందులకు 'బాబాఖాన్! అనవరతము నీవు నన్నుఁ గంటిని ఱెప్పవలెఁ గాపాడుచుండ నాకు దిగులెక్కడిది? భీతియెక్కడిది? ఆపత్సముద్రముల నవలీలగఁ దరింపఁగల యుపాయముల నెన్నింటినో నీవు నాకు నేర్పితివి. క్లిష్ట పరిస్థితుల నకలంక హృదయముతో నలరారు యుక్తులను జెక్కంటిని నాకుఁ గఱపితివి. అంతియే కాదు; వీరవిక్రమోపేతులు రొంటిమై ప్రతిఘటింపఁగల ధైర్యసాహస శౌర్యాదులను నాకుఁ బ్రసాదించితివి. కష్ట సమయములఁ గాని మానవుల గుణావగుణములును, ధీరతా భీరుత్వములును బ్రకటింపఁ బడవని నాకు బోధించితివి. నీయుపదేశములను గార్యరూపమున నుంచుటకే అంగరక్షకుల జోలిమాలి నేను విహరించుచున్నాను' అని ప్రత్యుత్తర మొసంగెను.

ఖానుఁ డందులకుఁ గర్కశ స్వరమున 'బేటా! అంతయు నాకుఁ దెలియును. పిల్లకాకికి వుండేలుదెబ్బ త్రేఁబు తెలియదు.

కావున మీవుల మేలఁకువతో మెలఁగుచుండుము. స్ఫటికశిలా ప్రస్ఫుటమగు నీహృదయ ఫలకమును మతేతరుల తోడి మైత్రి కల్మషముఁ జేసిన జేయవచ్చును; ఇదియే నా సంశయము; నా భయము ' అనెను.

కుమారసింహుఁ డా పలుకుల నాలకించి పాదుషాను గాంచి 'ఖాన్ బాబా పలుకులు సత్యగర్భితములు. కాని కుశాగ్రబుద్ధియు, విశాల హృదయుఁడు నగు సార్వభౌముఁడు నిందాస్తుతులకు దాసుఁడై కుమార్గముల బట్టఁడని నా విశ్వాసము' అని ఖానుని యభిప్రాయములకు వ్యాఖ్యాన మొనరించెను.

'బాబాజీ ! నీ సంశయమును, నీ భయమును నిరాధారములు. నాకును గొంత యింగితజ్ఞాన మున్నది. రాచకార్యములంటివి; అవి నీకు మించియుండినఁ గదా, నాదాఁక వచ్చుటకు ?' అని పాదుషా పలికెను.

బైరాంఖానుఁ డందులకు సగర్వముగా 'బేటా! అవును; నా యెఱుక లేక యీ విశాల సామ్రాజ్యమునఁ జీమ యైన జిటుక్కు మనుటకు వీలులేదు. కాని నీవు రాజ్యాధీశుఁడవు; కాబట్టి నా చర్యలకుఁ గడకు నీయామోదమైన నుండవలయునని నా యభిప్రాయము. . . . . అటుఁజూడుము. మన భటులు బందీయగు హీమూను గొనివచ్చుచున్నారు. వారు వానిని నా యాజ్ఞానుసార మిటకు నీసమక్షమునకుఁ దెచ్చుచున్నారు. ద్రోహకర్ముఁ డగు నా పాతకునిఁ దగువిధమున దండించుట యిప్పట్టున నీ ధర్మమై యున్నది 'అని సూచించెను.

హేమూ కులమున వైశ్యుఁడు. అసమాన పరాక్రమము చేతను, అనన్య శేముషీ విశేషముఁ బట్టియు, అద్వితీయ స్వామిభక్తి వలనను, ఆతఁడు సామాన్య సైనిక పదవి నుండి అమాత్యస్థానము నాక్రమించి సూర్ వంశజుఁడగు మహమ్మదు షాహాకుఁ గుడిభుజమై యుండెను. వీర్యవిక్రమోపేతుఁ డగు నాతఁ డట్లు విక్రమాజితుఁ డను బిరుదు వహించి ఢిల్లీరాజ్యమును బాలించుచుండ, అక్బరుపాదుషా ప్రబల సైన్యసమేతుఁడై వాని నెదిరించెను. ఇరువాఁగులును దలపడినవి. నాఁటి బవరము హోరాహోరిగ జరిగినది. రణాంగణమంతయుఁ బీనుఁగుపెంట యయ్యెను. కడకు విజయలక్ష్మి అక్బరునే వరించినది. విక్రమాజిత బిరుదాంకితుఁ డయ్యును హేమూ కాలగతికి లోనై చెఱఁ జిక్కినాఁడు. అదిసుత వానిని బైరాంఖానుఁడు చిక్కిన సింగ మెక్కడ తప్పించుకొని పోవునో యని వేయికన్నులతోఁ గాచుచుఁ గత్తులబోనులో నుంచియుండెను. ఋణాగ్ని వ్రణ శేషములఁ బెద్దకాలము నిలిపియుంచుట రాజనీతి కాదని తెలిసిన బైరాంఖానుఁడు హేమూ నిప్పుడు వధార్థము ప్రభుసమక్షమునకుఁ గొనివచ్చెను.

హేమూ శృంఖలానిబద్ధుఁడై యున్నాఁడు. అతని క్షతగాత్రము వీరోచితముగా నున్నది. ప్రళయ వాతూలముచే మహోత్తుంగ తరంగ మగు నుదధిచందమున, పరాజయానిల సంక్షుభిత మగు నా మహావీరుని హృదయవారిధి యందలి ఝల్లకల్లోలము ప్రబల నిశ్వాసములచే వెల్లడియగు చుండినది. సటలు పెకికిన నాగ్రహోదగ్ర మగు మృగరాజు కరణి నాతఁడు రోఁజుచు 'మొగలుసార్వభౌమా! జోహారులు

స్వామిభక్తిపరాయణుండ నగు నేను నా ప్రభు క్షేమార్థము రణభూమియందు విహరించి యెట్లో మీకుఁ జిక్కితిని. స్వధర్మ నిర్వహణమున నెట్టి యిక్కట్టులు వచ్చిన నేమి? నాకు లెక్కలేదు' అని నిర్భయముగాఁ బలికెను.

అది విని బైరాంఖానుఁ డాజ్యాహుతులకుఁ బ్రజ్వరిల్లు వీతిహోత్రుని మాడ్కి మండిపడి 'ద్రోహీ! నోరుమూయుము. పెదవి కదిపితివా, నీ తల నూఱువ్రయ్యలగును; నీ నాలుకను జీల్చి గ్రద్దలకు వేసెదను' అని బెదరించెను.

బంధితుని మాటలను, బైరాంఖానుని బెదరింపులను గంభీరముగ నాలకించుచుండిన పాదుషా 'ఓయీ! సమయోచితముగఁ బలికితివి; సంతసించితిని' అని ఖానుని వైపై 'బాబాజీ! ఇట్టి పవిత్రాచరణుఁడు, ఇట్టి ప్రభుభక్తి పరాయణుఁడు మనపట్ల నుండిన నెంత బాగుగా నుండును?' అనెను.

ఖానుఁ డసమ్మతి సూచకముగాఁ దల నాడించుచు 'వీఁడు క్షంతవ్యుఁడు కాఁడు. మనపైఁగత్తి నెత్తిన పాతకుని మెత్తని చిత్తముతోఁ జూడరాదు. అందును వీఁడు మహమ్మదీయేతరుఁడు. వీనిని మన్నించుట నాకు సమ్మతము కాదు' అని ఖండితముగాఁ బలికెను.

అందులకుఁ బాదుషా 'బాబాజీ! నీయభిప్రాయము నాకు నచ్చలేదు. ఇంతకును హీమూ గావించిన యపరాధ మేమి? పెట్టి పోషించిన ప్రభువున కండగానై నిలిచి, వాని విరోధులను మార్కొని నాఁడు; పరాజితుఁ డైనాఁడు. చచ్చిన పామును జంపుట మనకు శౌర్యమా?' అని వచించెను.

ఖానుఁ డామాటలకు 'బేటా! ఇది వాదోపవాదములకు సమయముకాదు. విషమును విషముతోడనే హరింపవలయుఁ గాని అందులకు సుమములు కోటియైనను జాలవు. నా మాట విని, నీ కరవాలముతో వీని శిరము నెఱకఁగొట్టుము' అని బోధించెను.

పాదుషా యంమల కంగీకరింపక 'నీమాటల నేనాదరింపఁ జాలను. విద్వేషాసురుని ప్రేమాస్త్రముచేఁ గొట్టవలయు నని నాయభిమతము. శౌర్యోదారుఁ డగు నిట్టి పురుషవరేణ్యుఁడు మన కెంతయేని యుపకరింపఁ గలఁడని నా యభిప్రాయము. ప్రస్తావించి చూతును. ఓ వీరవరేణ్యా!.......' అను లోపల ఖానుఁ డడ్డువచ్చి కన్ను లెఱ్ఱచేసి 'కాఁడదు. రాగము శ్రుతి మీఱుచున్నది. ఈ ద్రోహకర్ముని దర్శనము కూడ మనకుఁ బతితకారణమని నేనందును......' అనియనుచుండ హీమూ కాలాంతకుని కరణిఁ గనలుచు 'ఓయీ బైరాం! పాదుషా పసివాఁడు; అయ్యును, పరిపాలనాదక్షుఁడు. నీవా, నిరంకుశుఁడవు; నీ క్రూరకర్మలే నిన్నుఁ గూల్చును. ప్రస్ఫుటమగు ప్రభుహృదయమును దుర్మంత్రములతోఁ బంకిల మొనరించితివా, తప్పక నీవు పతితుఁడ వగుదువు' అని పలుకుచుండ బైరాంఖానుఁడు దెబ్బఁదిన్న నాగము వలె నెగిరి పాదుషాతో 'బేటా! నీ చంద్రహాసముతో వీని తలనుదెగ వేయకుంటి వేని. ఇదిగో అహిరాజ సంకాశ మగు నా ఖడ్గరాజము. దీని కిట్టి కార్యము క్రొత్తకాదు' అని తన కైజారు నాతని కందిచ్చెను.

అక్బరందులకు రూక్షస్వరమున 'బాబాఖాన్! ఇది నాకు సమ్మతము గాదని ముందేయంటిని. ఈ వీరుని నావానిగఁ

చేసికొనవలయు నని నా యభిమతము గాని యంత మొందింప వలయునని కాదు' అని పలికెను.

భావ గాంభీర్యములును, ద్వ్యర్థకములు నగు పాదుషా భాషణములకు జ్ఞానదేవు ముగ్ధుండయ్యెను. చాఁచిన చేతి నాతఁడు పట్టి వంచి బాదుషా తనవైపుఁ దిగిచి 'ఓయీ! నీభాగ్యము పండినది. నీ కొక్క మాట యడిగెదను. సముచితముగఁ బ్రత్యుత్తర మొసంగితివా, అదియే నీకుఁ బ్రాణదాన మొనరించును. నీవు హైందవుఁడవు గదా! తుచ్ఛమగు నీ మతమును విడిచి మహోన్నత మగు మహమ్మదీయ మతమును స్వీకరింతువా?' అని ప్రశ్నించెను.

ఆ పలుకులకు హిందూ మండిపడి తీవ్రము లగు వీక్షణములను బాదుషాపైఁ బఱపసాగెను. ఆతని యధరము లదరుచుండెను. ఒక్కమారు సార్వభౌముని వంక మఱలి 'మొగలు బాదుషా ప్రజ్ఞయు, రాజనీతియు నింత నీచములా?' అని తూలనాడెను.

హైదరాఖానుఁ డందుల కేమియో యననుండఁ జక్రవర్తి 'శాబాష్! నిర్బంధముగా మహమ్మదీయ మతము నవలంబింపఁ జేయుట నాకిష్టము లేదు. సత్యమునకు స్థావర నియమ మెక్కడిది? నిజమారయ నన్నిమతము లేకైకములని నా యభిప్రాయము. వాని సిద్ధాంతములకుఁ దారతమ్య మగపడదు. హిందూ మహమ్మదీయ మతములు రెండును నాకు రెండు కన్నుల వంటివి. వాని యందు నాకించు కేని పక్షపాతబుద్ధి లేదు. మార్గములు వేఱయ్యును గమ్యస్థాన మొక్కటియే

యగునట్లు, మతములు పలువిధములయ్యును మోక్ష సామాన్యము కాదనుట నిర్వివాదము. కాన వీనిని బలవంత మొనరింపకుము' అని ముగియించెను.

ఒక్క పెట్టున ఖానుఁడు ప్రళయకాల పర్జన్యునిలీల గర్జిల్లుచు 'రాజపుత్రికని మతమునకును సంబంధము లేదు' అని నిర్భాగ్యుఁడగు సీమామస్తకము నొక్క వ్రేటున దెగ నేసెను. చిమ్మనగ్రోవి నుండి వోలె రక్త మొక్కసారిగాఁ బైకెగిరి ధరణీ తలమును దడిపెను. తల మొండెమునుండి వేఱై కొంతదూరమునఁ బడెను. ఈసంఘటనము మెఱుపు మెఱయు నంతలో జరిగినది. కానకూడదని యడ్డుతగులుటకుఁ గూడ బాదుషాకు వ్యవధి లేకపోయినది. విషాదాశ్చర్యము లాతనిఁ బెనఁ గొనినవి. ఆక్రాంతములగు నాతని నేత్రగోళములు క్రోధోద్రేకమున రుధిరారుణము లయ్యెను. తీవ్రవీక్షణములతోఁ జక్రవర్తి సింహపీఠకము నుండి దూఁకి బైరాంఖానుని కరవాలమును బట్టుకొని 'నీవు క్రూరాత్ముఁడవు. కుటిల కర్ముఁడవు. ఇది నీవు నాకొనరించిన యపకృతిగాని యుపకృతి కాదు' అని నిష్ఠురోక్తు లాడెను.

దురహంకార చిత్తుఁడగు బైరాంఖానుఁడు సరకుగొనక 'బేటా! నీవు బాలుఁడవు. పచ్చని దంతయు పసిఁడియని నమ్ముదువు. కాని మేమనుభవజ్ఞులము. ఆవులించినఁ బ్రేవులెన్ను ప్రతిభ మాకుఁ గలదు. చూచితివా! నేఁడు నీ పథమునందలి యొక ప్రతిబంధకమును దొలఁగించితిని. పోవుదము రమ్ము' అనెను. 'వచ్చెదను; పద.'

3ంవ ప్రకరణము

బీజారోపణము

పృచ్ఛకులు వారి పరిమితాచరణమతులు

—ఏనుగు లక్ష్మణ కవి.

సచ్చిదానందస్వామి వైభవప్రవృత్తులు తెలియనివా రా ప్రాంతముల మనుష్యుఁడైన లేఁడు. ఆబాలగోపాలమున నాయోగీంద్రుఁ డుపకరించు చుండును. స్వాములవారి యాశ్రమము ఆగ్రాపట్టణమునకుఁ గ్రోశెడు దూరములో నున్నది. ఆశ్రమోపాంతమున యమునాతరంగిణి కలకలఁ బ్రవహించు చుండును. మధుర మంజుల ఫలపుష్పవిరాజితములగు పాదపరాజములచే నాయాశ్రమము నేత్రోత్సవము గావించు చుండును. ఆయుద్యానమునకు నడుమ సద్గురుస్వామి మఠమున్నది. ఆశ్రమము నంతటిని ప్రశాంతత పరిపాలించు చుండును.

సద్గురుస్వామి పుట్టువునకుఁ బూర్వోత్తరము లెవ్వనికిఁ గాని తెలియవు. ఆ యతీశ్వరుఁ డేజాతివాఁడైనదియుఁ గూడ నెఱింగిన వాఁడు లేఁడు. ఆ సంయమికి రాని భాష లేదు; తెలియని సిద్ధాంతములు లేవు; అనుష్ఠింపని మతవిధానము లేదు. దానం జేసి, అతనిని మహమ్మదీయులు మహమ్మదీయుఁ డనియు, హిందువులు హైందవుఁ డనియు భావించి సన్మానించు చుందురు.

నేఁడాతఁడు వ్యాఘ్రాజినముపైఁ బద్మాసనమున బాలభానున కభిముఖముగా నాసీనుఁడై యుండెను. వాని ముంగల

పీఠముపై ఖురాన్ షెరీఫ్ ప్రతియు, శ్రీమద్భగవద్గీతా ప్రతియు నున్నవి. వినయ వినమ్రయై ఆశ్రమద్వారమున నిలిచియుండు జవ్వని నాతఁడు గాంచి 'కుమారీ! రమ్ము! కూర్చుండుము. చిరంజీవి శ్రీధరుఁ డెక్కడ?' అని యాదర పూర్వకముగా నడిగెను.

ఆకోమలి సద్గురుస్వామి సన్నిధి కరుదెంచి సాష్టాంగ దండ ప్రణామ మాచరించి 'వనములోనికిఁ బోయినాఁడు. తమ యాశ్రయమును గోరుకొన్న దాది, నామది కుదుటఁ బడుచున్నది' అని విన్నవించెను.

ఇంతలో నచటికి శ్రీధరుఁడు వచ్చెను. అతఁడు తిన్నగా యోగీంద్రుని జేరి 'దేవా! దూరమున భైరాంఖానుఁడును, అక్బరుపాదుషాయును వచ్చుచున్నారు.' అని మనవిచేసెను.

సద్గురుస్వామి వాని నాలకించి "రానిమ్ము! కుమారీ! హీరా! నేనుండగా నీ కేమియు భయములేదు. కుమారా! శ్రీధరా! భీతిల్లకుము. కష్టములు మానవులకుఁ గాఁక ద్రూఁకు లకు వచ్చునా? అని యనునంతలో సార్వభౌముఁడును, ఖానుఁడును ప్రవేశించిరి. వారిరువురును సద్గురుస్వామికి మ్రొక్కి చెంతనుండు ఆసనములయం దుపవసించిరి. వెంటనే హీరాశ్రీధరులు లోనికిఁ బోయిరి.

'పాదుషాకుఁ గుశలమేకదా? ఖాన్ సాహేబునకు క్షేమమే కదా?' అని సద్గురుస్వామి సాదరముగ నడిగెను.

అందులకుఁ జక్రవర్తి మందహాసమే ప్రత్యుత్తర మయ్యెను. భైరాంఖానుఁడు మాత్రము 'స్వామీజీ! పాదుషా

ప్రత్యక్షి హేమూ పరలోకయాత్రం జేసెనని వింటిరిగదా! ఇది మీాకు ముదావహమేనా?' అని ప్రశ్నించెను.

స్వామి యామాటలకు 'వింటిని. ప్రభుభక్తిపరాయణుం డగు హేమూ మొగలుసామ్రాజ్యమున కెంతయో యుపకరించి యుండెడివాఁడు. కాని గతమునుదలంచి ప్రయోజనమేమి?' అని యనుచుండ, బాదుషాయందుకొని 'భాగ్యహీనుం డగు హేమూ కుమారుని, కుమారిని మీారక్షణ మందుంచి, పర లోకమందున్న వానియాత్మను తృప్తిపఱచితిని.' అని వచిం చెను. బైరాంఖానుఁడు 'స్వామీజీ! మొగలుసామ్రాజ్య సంరక్షణార్థము హేమూవంటి యుద్ధవీరుల నెందఱినో బలియొ సంగక తప్పదు. రోగగ్రస్తమగు దుష్టాంగమును ఖండించినం గాని శరీర మాద్యంత మారోగ్యవంతము కాదుగదా! వైరము ఆమరణాంతము కాన హేమూబిడ్డలతో మాకు శాత్రవము లేదు. అన్నివిధముల వారికి రక్షణ నొసంగుట మాకు ధర్మమై యున్నది' అనెను.

సద్గురుస్వామి వాని పలుకుల నాలకించి 'ప్రభుచంద్రమా! ఖానుసాహేబు భాషణములు యథార్థములు. మీా జనకుఁడు హుమాయూను చక్రవర్తి రాజ్యభ్రష్టుఁడై పరుల పంచలం బ్రాఁకుచుండినప్పుడీ బైరాంఖానుఁడు నిన్ను సాఁకి సంతరించి యీనాఁటి కింతవానింగాఁ జేసినాఁడు. కాబట్టి వానియెడ నీవు విశ్వాసముతో నుండుట నీ విధ్యుక్తధర్మము. నీవు స్వధర్మమును తూచా తప్పక నిర్వహింతు వనియు, అశేష ప్రజానీకమునకుఁ బ్రతినిధి వని భావించి సర్వమత సమత్వ

బుద్ధితోఁ బాలించుచుండు వనియు నా నమ్మకము' అని బైరాంఖానుఁ గాంచి 'ఖాన్‌సాహేబ్! నీకుఁ దెలిసియే యుండుననుకొందును. బాబరుచక్రవర్తి అవసాన సమయమునఁ దన కుమారుఁడు హుమాయూనునకు మహోపదేశమును గావించెను. దానిఁ జరిత్రకారులు సువర్ణాక్షరములతో లిఖించి పదిలపఱచియున్నారు' అని చెప్పెను.

వెంటనే అక్బరుపాదుషా యానందాతిరేకమున 'స్వామీజీ! ఆ మరణశాసన మెట్టిది?' అని యడిగెను.

బైరాంఖానుఁ డందులకు 'దేశమందలి నాఁటి పరిస్థితులు వేఱు; నేఁటి పరిస్థితులు వేఱు. నాఁడు భారతీయులు స్వాతంత్ర్యప్రియులై విదేశీయులను బ్రతిఘటించుచుండిరి. కాబట్టి అప్పటికా మహోపదేశ మవసరమైనది. కాని నేఁ డది యనావశ్యకము' అనినను సార్వభౌముఁ డంతతో నిలువక 'స్వామీజీ! ఆ చరమసందేశమును నాకు వినిపింపుఁడు. పితృపితామహులు చనిన మార్గమును వీలుండినచో నేనింకను సుగమ మొనరించి ధన్యాత్ముఁడ నౌదు నేమో చూచెదను' అని ప్రార్థించెను.

సద్గురుస్వామి సస్మితవదనమున 'ఖాన్‌సాహేబ్! సత్యవాక్యములు నిత్యాత్మకములు; దేశకాలాదులు వానిని బాధింపవు. కావున నేఁటికే కాదు ఏనాఁటికైన బాబరుసార్వభౌముని మరణశాసన మన్వయించునని తెలియుము. ధరణీశా! ఆలకింపుము' అని సంయమీంద్రుఁ డిట్లు వచింప సాగెను.

'ఈ సందేశ రాజము సర్వమత సామరస్యమును చాటుచున్నది. ప్రత్యేకముగా నెట్టి మతమునకుఁగాని యిది యన్వయింపదు.'

ఇది బాబరు చక్రవర్తి మరణశయ్యపైఁ గుమారునిఁ గూర్చి పలికిన పలుకులు: 'వత్సా! స్వరాజ్య సంరక్షణార్థ మిట్లు సూచించుచున్నాను. హిందూస్థానము వివిధమతములకు జన్మస్థానము. దైవము నందనీయుఁడు; ధర్మాత్ముఁడు; శుభప్రదుఁడు; సర్వేశ్వరుఁడు. అది కారణముగ నీకుఁ బాదుషాపదవిని ప్రసాదించినాఁడు. పరమత ద్వేషమును లేశమైన నీ హృదయమందిరమున నిలుపుకొనకుము. ఆయా మతానుసారముగా నీవు న్యాయపాలనమును సాగింప వలయును.'

'కుమారా! ఇటు వినుము. ఇది మాత్రము మిగుల ముఖ్యము. గోవధను మానుము. ఈ మార్గమున నీవు హిందువుల మనసు లెక్కఁగలవు. వారిని దయావిలోకనములఁజూచు చక్రవర్తి నగు నీ యెడల వారు సైతము భక్తిశ్రద్ధలతో వర్తించుచుందురు.'

'నీసామ్రాజ్యమునందలి దేవాలయములను, ప్రార్థనామందిరములను అన్ని మతములవారివి నీవు కాపాడుచుండవలెను. ప్రభువు ప్రజలవలనను, ప్రజలు ప్రభువువలనను, పరస్పర సౌఖ్యము నొందునట్లు నీవు పరిపాలనా చక్రమును త్రిప్పవలయును. హింసయను నాయుధముకంటె, ఇస్లామ్ ప్రేమయను పరికరముతో నెంతో వ్యాప్తిఁ గాంచును.'

'షియాలకును, సున్నీలకును గల వివాదములను వినకుము. సర్వమతస్థులగు జనుల యెడ మైత్రితో నుండుము. నీ రాజ్యపరిపాలన మప్పుడు సుకరముగను, సక్రమముగను సాగుచుండును.'

అక్బరుచక్రవర్తి యీయుపదేశమునాలకించి బైరాంఖానునితో 'బాబాజీ! మపితామహుని ప్రబోధమును నాకిప్పటికే వినిపించి యుండవలసినది' అని సద్గురుస్వామిం గాంచి 'స్వామీజీ! తెలిసియో తెలియకయో నాహృదయ కేదారమున నిట్టి భావబీజము లెన్నఁడో నాఁటుకొని మోసులెత్తి మొక్కలై పుష్పించుచున్నవి. పూర్వసంప్రదాయమే యిందులకుఁ గారణమని యిప్పుడు విదితమైనది. ఈ సందేశ చంద్రికల నా యానందామృత సాగరతరంగము లంబరచుంబితములగుచున్నవి. మీకు నా ధన్యవాదములు' అని పలికెను.

సూక్ష్మగ్రాహి యగు శిష్యునిఁ గాంచిన దేశికోత్తమునకువలె, పాదుషా ప్రసన్నవదనమును గమనించిన సద్గురుస్వామి సంతస మేమని వర్ణింపఁగలము! 'వత్సా! బాబరు మహోపదేశము నిరాధారము కాదు. మహమ్మదీయ మతమునకు మూలగ్రంథ మగు ఖురాన్ షెరీఫ్ నందును నిట్లున్నది :

'ఇది దేవవాక్యము. ప్రతి సంప్రదాయమునకుఁ బ్రత్యేకమగు నారాధనవిధిని నేను నిర్ణయించి యున్నాను. వారు వాని ననుసరించు చున్నారు. కావున వారితో నీవు కలహింపకుము.......అవసానసమయమున కవతారపురుషు లందఱి యెడలను, దైవత్వమును బ్రకటించు ప్రతి గ్రంథము పైనను

సమాన గౌరవ విశ్వాసములఁ గలిగి యుండువాఁడే సన్మార్గ గామి; వాఁడే కృతార్థుఁడు. సత్యవ్రతుఁడును, అనాథ సేవా నిరతుఁడు నగు మహాపురుషుఁడే సజ్జనుఁడు. ఆపత్సమయము లందును, స్వపక్షమును నిర్వహించువాఁడే మనుష్యుఁడగును.'

'దేవాలయములను, ప్రార్థనా మందిరములను నాశ మొనర్చుటఁ బ్రయత్నించి ఆరాధకులను నిర్బంధించు వానికంటెఁ బాపాత్ముఁ డెవఁడు? అట్టి కఠినాత్ములు పవిత్రము లగు తమ ప్రార్థనాలయములలో సైతము అడుగు పెట్టుటకైన యోగ్యులు కారు. అట్టివారు లోకనింద్యులు. వారు పరమున రౌరవాది నరకములఁ గూలుదురు' అని సద్గురుస్వామి బోధించెను.

యోగిచంద్రుని యుపదేశామృతము బైరాంఖానునకుఁ గత్రానంద ప్రదము గాకుండుటం జేసి, ఆతఁ డీవలికే యాశ్రమము నెడలి బయటి వనములోనికిఁ బోయి యుండెను. సద్గురుస్వామి విషయమై యేమనుకొనెనో యని నిర్ణయించుటకు సాధ్యము కాకున్నది. హిందూ మహమ్మదీయ మతైక్యత నాతఁడు ప్రబోధించును. అది కాదనుటకు సార్వభౌముని సమక్షమున నెవ్వరికిఁగాని ధైర్యము చాలదు. సద్గురుస్వామి యిట్టి కపట వేషమున మొగలుసామ్రాజ్య విచ్ఛిత్తికై ప్రయత్నించు చున్నాఁడా? లేక బైరాంఖానునకును, పాదుషాకును భేదాభిప్రాయములఁ గల్పింపఁ బన్నాగము లొనరించు చున్నాఁడా? ఇట్టి భావపరంపరలు బైరాంఖాని హృదయదేశమునఁ దళుక్కున మెఱసి మాయ మగు చుండినవి. ఏయెడనో భావ వీథుల విహరించు బైరాంఖానుఁ డప్పు డన్యమానసముతో

నొక నికుంజమున విశ్రమించి యుండ నీ క్రింది గీతమును సంభాషణమును వానికి శ్రుతిగోచర మయ్యెను. దాని నాతఁడతి మెలఁకువతో నాలకింప సాగెను.

వకుళ పున్నాగ చంపక వనజ ముఖ్య
పుష్పతతి మనోహర మంచు భువి వచించు,
పూచి చిగిరించి శోభనుబూని యివ్వి
కాముకానంద సంధాయకము లటంచు,
వసుమతీజంబు లందున వల్లికలను
వనమనోహర భూషలై పరగునంచుఁ;
బూలఁ బూజలఁ జేసినఁ బుణ్యమన్చు
అంద మైనను నా భావ మరసిచూడ,
వికసనామోదములె గౌరవించె వాని;
కుసుమ సౌందర్య మెఱుఁగని గ్రుడ్డినయ్యు
పరిమళముఁ బట్టి జాతి నేర్పఱతు నేను;
కాన నరుని రూపం బెట్టిదైన నేమి
గౌరవార్హ సౌశీల్యంబె ఘనతరంబు;
కాదు భాగ్యంబు, కాదు వాక్చాలనంబు
అరయ నిర్గంధసుమము నిరర్థకంబు.

'గౌతమీ! కుశలమా?'

'ఎవరు వారు? కుమారసింహుఁడా?'

'అవును గౌతమీ, నేనే.'

'రాజకీయములపై వచ్చితివి కాఁబోలు.'

'కాదు. పాదుషా కంగరక్షకుడనై యరుదెంచితిని. మఠములో బాబాభానును, చక్రవర్తియు సద్గురుస్వామి సన్నిధియం దున్నారు.'

'అన్నట్లు మఱచితిని. విక్రమాజిత బిరుదాంకితుఁ డట; ఆ హీమూ యెవరు? వాని పుత్రికయుఁ బుత్రుఁడును ప్రస్తుతము సద్గురుస్వామి యాశ్రయ మందాశ్రమమం దున్నారు. హీమూ పరలోకమునకుఁ బోయినాఁడా? పోవు నని నాకు మాసము క్రిందనే తెలియును.'

బైరాంఖానుఁడు విస్మయ మందెను.

కుమారసింహుఁడు: గౌతమీ! నీమాటలు నాకర్థ మగుట లేదు. మాసమునకుఁ బూర్వమే తెలియు నంటివి. యుద్ధము జరిగి పదిదినములైనను కాలేదు. వారముక్రింద యీ వేళ కింకను హీమూ ప్రాణములతోడనే యుండినాఁడు.

గౌతమి : కుమారసింహా! ఇందు నామహిమ లేదు. మాయలమల్లి చెప్పినది. ఆమెను నీకుఁ దెలియును గదా? ఇంతకాలముగా నే నక్కడనే యుంటిని. సద్గురుస్వామి సేవకు వచ్చి వారమురోజులైనది.

కుమార: మాయలమల్లి కంతటి ప్రభావ మున్నదా?

గౌతమి : కలదని యిప్పుడైన గ్రహింపుము. ఈహీమూ మాయలమల్లి గహ్వరమునకు వచ్చియుండినాఁడు. వానితో నామె కుండబ్రద్దలు కొట్టినట్లు ఉన్నది యున్నట్లు చెప్పినది; ఒక్కయక్షరము పొల్లుపోక చెప్పినట్లు జరిగినది. కుమార

సింహా! మాయలమల్లికి దెలియని మంత్రములు గాని, మాయలుగాని, మరులుమందులు గాని, విషౌషధములు గాని యెక్కడను లేవు. ఆమాంత్రిక చక్రవర్తినికి భేతాళుఁడు పిలిచినఁ బలుకుచుండును. భూత ప్రేత పిశాచాదు లామెకు భృత్యానుభృత్యులై ఆమెగీచినగీటు దాఁట కుండును.

కుమార : సద్గురుస్వామి సన్నిధి యందొక సుందరీరత్న మాసీనయై యుండినది. సీమా కుమారిత యాతరుణీమణి గదేనా? ఆమె లావణ్యము నిరుపమానముగా నున్నది.

గౌతమి: నేను గ్రుడ్డిదానను గదా! నాకు భౌతిక సౌందర్య మెట్లు తెలియును? కాని ఆమోహనాంగి యాధ్యాత్మిక సంపద మాత్రము నిస్తులము. ఆమెకును నాకును స్నేహ మనుదినాభి వృద్ధి నందుచున్నది. నాకుఁ జాలసంతోషముగా నున్నది.

కుమార : అక్కయుఁ దమ్ముఁడును యెంతకాల మిక్కడనే యుందురు కాఁబోలు?

గౌతమి : ఏమో, చెప్పఁ జాలను. శ్రీధరుఁడు స్వభావముగా వేదాంతి. వానికిఁ బ్రపంచముపై మమకార మంతగా లేదు. సద్గురుస్వామి సేవయందుఁ దరింపవలయునని వాని యభిమతము. . .మఱి, నాకు వేళ యైనది. స్వామి పూజార్థ మింకను బుష్పముల సేకరింప వలయును.

సంభాషణ యాగినది. అక్షరమేని విడువక సాంతముగ దానినాకర్ణించిన భైరవాంభానునకు విషయము లెన్నియో తెలిసినవి. అతఁడు లేచి యాశ్రమము లోనికిఁ బోయెను.

మరమునందుఁ గూడ నదియే సమయమునకు సద్గురుస్వామి సార్వభౌమునితో ‘వత్సా! తాపసు లార్జించు ఫలమున నాఱవభాగము ధరణీశులకుఁ జేరును. నీ శ్రేయోభివృద్ధులే నాకు క్షేమంకరములు. నీవు పలికినట్లు హిందూజనాజను బహుజాగరూకుఁడవై కాపాడుచుండుము. ఆతలిరుఁబోఁడి సౌందర్యరాశి; సుశీల. ఆమెను జేపే పయనము చేసి పట్టణమునకుఁ బంపెదను. ఎడనెడ నేను నైతమామె యోగక్షేమముల నారయుచుందును. ఇఁక శ్రీధరుఁడా! కొంత కాలము వాని నిచటనే యుండనిమ్ము’ అని చెప్పుచుండుటను బైరాంఖానుఁ డరుదెంచి యాలకించెను.

‘బేటా! ఇఁకఁ బోవుదమా?’ అని ఖానుఁడు పాదుషాను హెచ్చరించెను.

అక్బరు లేచి ‘స్వామీజీ! మీసందర్శనార్థము నాకుఁ గాని, నన్నుఁగాంచుటకు మీకుఁ గాని దేశ కాల సంప్రదాయాదు లభ్యంతరపెట్టకుండ నలయునని నాయభిలాష’ అని ముదలఁ గొనెను.

ప్రాకారద్వారమున వారికి గౌతమి యెదురయ్యెను. ఆమె యంధురాలు. కనుక వచ్చువారెవ్వరో తెలియక ‘ఎవరు వారు?’ అని దారి తొలఁగి నిలిచెను.

‘మనుష్యులే’ అని బైరాంఖానుఁడు తనచాతుర్యమునకు దిక్కులు పిక్కటిల్లునట్లు నవ్వెను.

గౌతమి చురచుర లాడుచు ‘ఇంతకును నీవు మనుష్యుఁడవేనా?’ అనెను.

పోవుచుఁ బోవుచు పాదుషా ఖానునితో ' బాబాఖాన్ ! మగువలతో మాటలాడి మగవారు గెలువఁగలరా ?' అని పలికెను.

గౌతమి లోనికిఁ బోయి కుసుమ విసరమును మందసము కడ నుంచెను. అచటికి హీరాసుందరి యరుదెంచి, 'అక్కా ! సద్గురుస్వాములవారు నిన్నుఁ బిలుచుచున్నారు' అనిచెప్పెను.

గౌతమియు హీరాసుందరియుఁ దిన్నఁగా స్వామిసమక్షము నకు వచ్చిరి. అచటఁ గుమారసింహుఁ డుండెను. స్వామి వారిఁ గాంచి 'గౌతమీ ! మన హీరాసుందరి విషయమై సార్వభౌమునితో సంభాషించితిని. హీరాసుందరి సుకుమారి; సుందరాంగి: ఆమె సౌశీల్యమే యామెకు రక్షాకవచము. అట్లయ్యును అబల యెప్పుడును ఒంటరిగ నుండరాదు. ఆ సాధ్వీ మణి జాతిసంకర మొనరింపక స్వయంవర నిర్ణయ మొన రించుకొని పాణిగ్రహణము చేసికొనుదనుక, ఆమెకు నీవు సఖివై, చుట్టమవై యుండవలసి యున్నది. రేపటి నుండి యామె ఆగ్రానగరమున నివసించును. కుమారసింహా ! వింటివికదా ! పాదుషాకు నీవు మిత్రకోటిలోని వాఁడవు. ఆ ధర్మపరాయణత్వము క్షత్రియోత్తముల కుగ్గుపాలతోఁ గలిపిన విద్య. ఈ కోమలాంగి నొక కంటఁ గనిపెట్టి యుం డుము; ధర్మపాలనమున ధన్యాత్ముఁడ వగుము' అనివచించెను.

కుమారసింహుని హృదయ మొక్కమాఱు జల్లుమనెను. ఆ యువకుని కాపాదమస్తకము పులకాంకురిత మయ్యెను. అప్రయత్నముగా వాని వీక్షణాళి హీరాసుందరి వదనసరోజ ముపై వ్రాలినది. ఆ యువతీయువకుల విలోకనములు

తియ్యని విస్మయ మందినది. ప్రేమాభరమునఁ గాఁబోలు హీరాసుందరి ముఖము వంచుకొని కాలి బొటనవ్రేల నేలరాయుచుఁ గ్రీగంటఁ గుమారసింహు నవలోకించు చుండెను. అంతలో నెక్కడనుండి వచ్చినదో, ఒక్క బాష్పబిందువు టప్పుని నేలపైఁ బడినది. వ్రాయుట కింత యైనది కాని ఆ సంబరమంతయు నొక్క ముహూర్తమాత్రమునఁ జరిగి పోయినది.

'మహేంద్రుని యానతియం దప్రమితి కలదా?' అను నభిలాష కుమారసింహునకుఁ గలిగినది. 'ఆ యతీశ్వరుని యభిమత మాశీర్వాద పూర్వకమా?' అను కాంక్ష వాని మది నంకురించినది. అంతలో నాతఁడు యథాస్థితికి వచ్చి 'తాపసోత్తముల సంకల్పముల కన్యథా యెట్లగును? తమ యాజ్ఞను శిరసాఁ దాల్తును' అని యంజలి సేయుచు సెలవందెను.

ఏదియో వికారము హీరాసుందరి నావేశించినది; ఆమెకుఁ బిచ్చియెత్తి నట్లుండెను. ఒకవంక జనకుని మరణము: వేఱొకవంక కుమారసింహ వరణము. ఆ వనవల్లిని శోకభారమునఁ బాతాళమునకుఁ గ్రుంగుచుండ, ఆనందపక్షములు వేఱొకవైపు ఆ వనితామణి నుద్ధరించుచుండెను. ఆ తరుణీరత్నము మొలబంటి దుఃఖములో మోకాలిబంటి సంతోషము ననుభవించు చుండెను.

లోనికిఁ బోవుచు గౌతమిని 'అక్కా! ఈ కుమారసింహుఁ డెవరు?' అని యామె యడిగెను.

'అతఁ డొక యువకుఁడు. సౌందర్య మూర్తి' అని గౌతమి పకపక నవ్వ సాగినది.

బీ జాం కు ర ము

......వలరాజుకేల నున్న
బలువలలుగావె కాంతలచెలువు లెల్ల !
—ఎఱ్ఱాప్రగడ.

షోడశ కళా పరిపూర్ణమగు చంద్రబింబము నభోమండలము నలంకరించి యుండ, కౌముదీకాంతు లంతటను వ్యాపించి సమస్త వస్తుజాలమునకు వెండిపూఁతఁ బూయుచుండెను. చల్లని పిల్లవాయువు లెల్ల కడల నల్లనల్లన నడయాడు చుండెను.

కువలయాహ్లాదకరుఁడయ్యును చందమామ బైరాంఖానుని పట్ల దోషాకరుఁడయ్యెను. వాని నిప్పుడు మోహపిశాచము పైకొని యున్నది. కార్మెఱుంగుఁదీఁగెవగిది దృష్టికి మిఱుమిట్లుగొల్పు హీరాసుందరిసోయగము క్రమక్రమముగా ఖానునిఁ గామధ్వాంతమునందుఁ బరిభ్రమింపఁ జేయసాగినది. ఆ కలికి త్రిజగన్మోహనాకారము వాని కున్మాద కారణమయ్యెను. కాని ఖానుఁడు మొగలు సామ్రాజ్యాధి నాథునకుఁ బోషణకర్త. అక్బరు పాదుషా బాల్యావస్థ యందున్నాఁడు. ఆదర్శ పూర్వకముగ వానికి సుగుణములఁ గఱపుట ఖానునకు ముఖ్యకర్తవ్యమైయున్నది. అదికారణముగ ఖానుఁడు విధిలేక గోముఖవ్యాఘ్రము భంగిఁ బ్రవర్తింపవలసి వచ్చెను. లవలేశమేని దన రహస్యోద్యమము సార్వ

భాముని చెవులఁ బడరాదనియు, తనకృత్రిమ ప్రకృతి నాతఁ డెఱింగినచోఁ బతకమంతయు యథాయథ లగుననియు భానుఁడు సందేహించుచుండెను. తాని కామము వాని కాళ్ళను ముందునకు లాగుచుండ, అపయశము వెనుక కీడ్చుచుండినది.

'ఏమి చేయుటకుఁ గాని తోఁచుట లేదు. అఁటులని నాప్రయత్నము నెటులు విరమింతును?.........హీరాసుందరి నాహృదయమును హరించినది. ఆ తరళాక్షి దిక్కు లేనిపక్షి రీతి నాపజ్జఁ జేరినది. ఇఁక నా శౌర్యపంజరమునఁ జిక్కకుండునా? ఆ జలజాక్షి నన్ను నిరాకరింపదు.........ఒక వేళ నిరాకరించిన ?...ఆవల ?......ఈ విషయము చక్రవర్తికిఁ దెలిసిన ?...ఏమైన నేమి? ఎవరికిఁ దెలిసిన నేమి? నా శౌర్యమనన్య సామాన్యము; నా బుద్ధిబల మప్రతిమానము. అక్బరు మొగలు సింహపీఠముపై నెక్కి కూర్చుండుటకు నా సహకారమే కదా కారణము? మరుని రాచిల్క సాంగ్రామికే యయ్యాను, మానవమాత్రుఁ డగు వాఁడు కన్నెత్తియైనఁ జూడకుండఁ దగురక్షణను నేను బ్రసాదింపఁ బట్టియే కదా, యీనాఁటికిట్లు హీరాసుందరి హంసతూలికా తల్పములపై నిరామయముగాఁ గాలము గడుపఁ గలిగియున్నది......నేను పోషించు లత ప్రసాదించిన లతాంతము నాఘ్రూణించు నధికారము నాకు లేనిది మఱియెవరి కుండును?.........సాధ్యమైనంతవఱకు సామోపాయమునసే సాధింతును. ఆ శ్రీధరుఁడు అజాగళస్తనసగోత్రుఁడు; వాఁడు నాచేపట్టు కుంచము. నాపేరనిన వానికి సింహస్వప్నము. వానిచే హీరాసుందరికిఁ జెప్పింతును; అందులకు వాని మెడలు విఱుతును. అంతకును గార్యము చక్కఁ

బడదా ఆవల మంత్రమును ప్రయోగింతును', అని భానుఁడు నిర్ధారించుకొని తిన్నఁగా హీరాసుందరి సౌధమునకు బయలు దేఱెను.

ప్రణయ ప్రవాహమున భ్రాంతినౌక నెక్కి భైరాంభానుఁ డంతలో హీరాసుందరి గృహాంగణమును జేరి ద్వారమును బ్రవేశింపనుండ, గౌతమి వాని కెదురై 'ఎవరు వారు ?' అని హెచ్చరించుకొనెను.

వెతకఁ బోయిన తీఁగె కాలఁ దగిలినదనియు, గౌతమిపరిచయ భాగ్యమునఁ దనప్రేమ నిధానమును సాధించుట సులభసాధ్య మనియు భానుఁడు భావించి 'గౌతమీ! నేనే ; భైరాంభానుఁడను. హీరాసుందరీమణి యున్నదా?' అని తొందరపాటుతో నడిగెను.

గౌతమి గ్రుడ్డి దయ్యును వివేకవతి. అంధురా లనియే గాని, అటుకాలఁ గన్నులున్నట్లు పట్టణమంతయుఁ గ్రమమునఁ జుట్టిరాఁగల ప్రతిభావతి. ఒక్క మాఱాలకించినఁ గలకాలము గుర్తుపట్టఁ గలప్రజ్ఞావతి. ఆమె కిరువది యేండ్లుండును; కాని స్ఫోటకము యామె యందమును ఛిందఱవందఱ సేసినది. ఆవ్యాధివలననే ఆమె నేత్రములు బోయినవి. కాని, కన్నులను బోఁగొట్టిన దేవుఁ డామెకుఁ గుశాగ్రబుద్ధి నిచ్చినాఁడు; వాక్చాతుర్యమును బ్రసాదించినాఁడు ; సమయజ్ఞత నను గ్రహించినాఁడు ; కన్నుండగనే కనుపాపను దీయు నేర్పును సమకూర్చినాఁడు.

ఖానుని ప్రశ్నను, దాని యంతరార్థమును గౌతమి యంతలో గ్రహించి 'ఉండక యెచటికిఁ బోవు ననుకొంటివి'? అని ప్రత్యుత్తర మిచ్చెను.

బైరాంఖాను చిరునవ్వుతో 'గౌతమీ! నీ నైపుణ్యము నాకుఁ దెలియనిది కాదు. ఆ పాపు దేవుఁడు నీకుఁ గన్నుల నీయలేదు గాని, ఇచ్చియే యుండిన నిన్నుఁ బట్టుటకుఁ బగ్గము లుండెడివా? ఇచటి మీనాక్షిరత్నమునకు, నీకు సౌఖ్యముగ నున్నదా?' అని యడిగెను.

గౌతమి : బాబాఖాన్! నేను పేదరాలను. ఒకప్పుడు సుఖించు చుండినఁ గదా, ఇప్పుడా సౌఖ్యములు పోయినవని వగచుటకు! ఆదివార మందల మెక్కను లేదు, సోమవారము జోలె కట్టను లేదు.

ఖాను : గౌతమీ! అన్నట్లు ప్రస్తావము వచ్చినది. రేపు నీకొక మణిహారమును, కర్ణాభరణమును దెచ్చి యీయఁ దలఁచి యున్నాను.

గౌతమి : వలదు, వలదు. నీ యాభరణములకును, నీహారములకును, నీకును పది వేల సలాములు. సద్గురుస్వామి చూచిన చో శపించును.

ఖాను : ఆ సొమ్ములను నీసఖి స్వీకరించునా?

గౌతమి : మాసఖికా? సొమ్ములా? ఇది హాస్యప్రసంగమా? లేక అధికప్రసంగమా?

ఖాను : అట్లందువేల?

గౌతమి : హీరాసుందరి సంగతిని తెలిసియు నట్లంటివి కాఁబట్టి.

ఆ మాటలకు ఖానుఁడు చిరజీంచు కొనుచు 'గౌతమీ! ఎచటికి నీ ప్రయాణము?' అని యడిగెను.

'దారి తీయుచోటికి' అని గౌతమి కాలు సాగించెను.

బైరాంఖానుఁడు చక్కఁగా లోనికిఁ బోయెను. అప్పుడే దివాణమునఁ దొమ్మిదిగంటలు గొట్టిరి. కొజ్జా యొకఁడు సింహద్వారమున నిలిచియుండెను. వాఁడు ఖానునిఁ గాంచి సలామొనరించి తొలఁగి నిలిచెను.

బైరాంఖానుని యాగమనమును గమనించిన హీరా సుందరి వాని కెదురు జని 'బాబాఖానునకుఁ గుశలమే కదా?' అని మందస్మితమున స్వాగత మిచ్చెను. ఆ జవ్వనమును, ఆ చక్కఁదనమును, ఆ విలాసమును జూచి ఖానుఁడు విభ్రమాత్ముఁ డయ్యెను, కపటాత్ముఁడు గాన వెలికి నిజస్థితి నగపడనీయక 'హీరా! ఆ ప్రశ్నమునే నిన్నడుగుటకై వచ్చితిని' అని యెట్లో యనఁగలిగెను.

హీరాసుందరి యందులకు సంతసించి 'ఖాన్ బాబా! లోనికి దయచేయుము. భోజన మైనదా? తాంబూల సేచన మొనరింతువా? ఇదిగో యీ పీఠము నలంకరింపుము' అని పలికెను.

తనయెడ హీరాసుందరి చూపిన ప్రసన్నత కాతఁ డుబ్బి తబ్బిబ్బులగుచు 'భోజన మైనది; తాంబూలము వేసికొంటిని.

హుక్కా యున్నదా ?' అని యమునను ప్రక్క నుండు పీఠముపై నాసీనుఁ డయ్యెను.

అందులకు హీరాసుందరి చిఱునవ్వున 'మేము హిందువులము; అందును మా యింటఁ బురుషులు లేరు. అట్టియెడ హుక్కా యెట్లుండఁగలదు? హుక్కా త్రాగినచో వచ్చిన బాగుండెడిది' అనెను.

ఖాను : హీరా! నీమాట నిజము; కాని నీ దర్శనము చేయవలయు ననియు, నీ క్షమాభిక్ష నందవలయు ననియు, నాలు గైదు మాసములుగా నా యంతరాత్మ పీడించుచున్నది. దానం జేసి, భోజనానంతరము తాంబూలచర్వణ మాచరించుచునే యిటకు వచ్చితిని.

హీరా : ఎందులకో ?

ఖాను : హీరా! రాజనీతి యతినిష్ఠుర మైనది. అది బాంధవ్యమును బాటింపదు; మైత్రిని లెక్క సేయదు. శిరీష కుసుమమును సైతము వజ్రకఠోర మగు చంద్రహాసముతో ఛేదింపవలయు నని దాని మతము. చిన్న పామునైనఁ బెద్ద కఱ్ఱతోఁ గొట్టుట దాని యాచారము. ఇది కారణముగఁ బరాజితుఁ డైన మీ జనకుని బంధించుటయు, పరిభవించుటయు, వధించుటయు జరిగినది. ఇందు నాయపరాధము లేదు.

హీరాసుందరి నయనము లశ్రుపూర్ణము లైనవి. బాష్పధార లొక్క క్షణములో జాలువాఱి యా మెలనాగ వక్షోజములపైఁ బడి క్రింది కురలసాగెను. ఖానుఁ డంతతో నిలువక 'హీరా! నీకు వేదనఁ గలిగించుట కిచటికి నేనురాలేదు.

నానేరము నంగీకరించి, నీక్షమాభిక్షను బడయుట కరుదెంచి తిని' అని దీనముగాఁబలికెను.

చేలాంచలమునఁ గన్ను లద్దుకొనుచు హీరాసుందరి 'బాబాజీ! మాకర్మ మట్లున్నది; ఏమనుకొని యిప్పుడేమి లాభము? కన్నులు బోయిన పిదప సూర్యనమస్కారముల ప్రయోజన మేమి? మాయభాగ్యము మి మ్మట్లాడించినది గాక, మధ్య మీ రేమిచేసితిరి? నాకు నీపైఁ గోపముండినఁ గదా, క్షమించుటకు?' అని గద్గదకంఠమునఁ బలికెను.

ఆమాటలతో ఖానుని సందియము తొలఁగెను. ఆతఁడు చేటంత ముఖము చేసికొని 'హీరా! నీకిచటఁ జాలసౌఖ్య ముగా నున్నదని వినుట కెంతయో సంతోషముగా నున్నది. నీ కెట్టి లోపము గాని రాకుండఁ జూచుకొను శాధ్యత నాయం దున్నది. ఈ మాట నమ్ముము. నీ సౌఖ్యమే నాసౌఖ్యముగా నేను జూచుకొందును. నీకుఁ గాలునొచ్చిన నాకుఁ గన్ను నొచ్చినట్లెంతును. నీవు కాలితోఁ జెప్పిన పనిని నేను జేతితోఁ జేయుదును. మఱి నీయభిప్రాయ మేమియో నేను దెలియ నగునా?' అని భావగర్భముగాఁ బ్రశ్నించెను.

హీరాసుందరి యందులకు 'బాబాజీ! ఒక్క నీసౌఖ్యమే కాదు, మానవకోటి సౌఖ్యమే నాసౌఖ్యము; ఇదినాభావము' అనెను.

ఆమాటలకు ఖానుఁ డామోదముఁ బ్రకటించుచు 'మాణి క్యము మసిపాతఁ గట్టువడునా? సంప్రదాయమునకు సరిగా నంటివి. హీరా! నీవు యువతివి; సుందరివి. నీదర్శనమాత్ర

మున వృద్ధులైతము విభ్రమాత్ములగు టాశ్చర్యము కాదు. కాఁబట్టి మగపురుషుఁడైన నీయావాసము కడ మెలఁగకుండ నేను జూచుకొందును. బాజీ, వచ్చెదను' అని నమ్మఁబలికెను.

'బాబాజీ! అంత శ్రద్ధయునవసరము. అభిమానమొక్కటి యుండవలయునేగాని. మనుజులకు మాన సంరక్షణమొకకష్ట కార్యము కాదు' అని హీరా వచించెను.

'హీరా! నీ యోగక్షేమములను విచారించుటకై అప్పుడప్పుడు నేనిచటికి రావలసియుండునుగనుక, నిలిచి యున్నంత కాల మానందడోలికల నూఁగులాడుచుండుటకు నొకహూకానిక్కడ నుంచెదను' అని ఖానుఁడు సూచించెను.

హీరాసుందరి యందులకు 'బాబాజీ! రాజ్యకార్య వ్యగ్రునకు నీకిచటికి వచ్చుటకుఁ దగిన తీఱుబడి దొరకదు. నీకంత శ్రమయు వలదు. నారక్షణార్థము నీవు సేవకులను నియమించియే యుంటివి. నీవు దూరమున వేయికన్నులతో నన్నుఁగాచుచునే యుందువు. కనుడలు దూరమైన అంతఃకరణము దూరమగునా? మనకుఁబైన నక్బరుపాదుషాయుండనే యున్నాఁడు. మనల కందఱకుఁ బైన సర్వేశ్వరుఁడు కలఁడు.' అని పలికెను.

ఆపలుకులు ఖానుని యాలోచనా సముద్రమున దింపినవి. అతఁడు దేనిఁ గూర్చియో దీర్ఘముగా యోజించి నిముసములో నిర్ధారణకు రాఁగలిగెను. వెంటనేయాతఁడు 'హీరా! అసలు వచ్చిన కార్యమును విస్మరించి ఏదియో పుక్కిటిపురాణమునఁ బ్రొద్దుపుచ్చితిని. నేఁడు సోమవారము కదా! శుక్రవారము రాత్రి పదిగంటలకు నా విలాసమందిరమున నా

జన్మదినమహోత్సవమును అత్యంత వైభవముగా జరుపనెంచి యున్నాను. అందులకై నిన్నాహ్వానింప వచ్చితిని. నీవు తప్పక రావలయును. నీ యాగమనము నాకు ముదావహమై యుండును. నావిలాస సౌధమునకు నీకు దారి తెలియదు కనుక నాయఁడు నీకడకు సేవకురాలి నంపుదును.' అని చెప్పెను.

హీరాసుందరి యమందానందమును బ్రకటించుచు 'బాబాజీ! అంతకన్న సంతోషము నాకు మఱేమున్నది. అట్లే వచ్చెదను' అని బదులిడెను. 'తప్పక రావలయును సుమా' అని ఖానుఁడు బయలుదేఱెను. హీరా వానిని సాగనంపెను. వాంఛితార్థ మనతికాలమున హస్తగతమగు నిమిత్తములు పొడగట్టినవని భావించి ఖైరాంఖానుఁడు ప్రమోదసంభరితస్వాంతుఁడై వీథిలోనికి వచ్చెను. అచట మరల గొతమి వాని కెదురయ్యెను. ఆమె యీగీతము నాలాపించుకొను చుండెనది:

లోకబాంధవుఁ డస్తాద్రి లోఁగుతఱిని
ధారుణీస్థలి నిద్రలో మునుఁగునపుడు
నీకు సంచార, మూపైని నీ వశంబె
ఘూకమా! హతభాగ్య పిలోకమంను
జారచోరులు వనమృగచయము నీకు
చెలులు; దోషాకరుని రాజ్యసీమ నున్న
త్వచ్చరిత్రంబు సన్నుతిపాత్ర మగునె?
చూపు సరిచేసికొనినచో, శోభ గలుగు;
దొంగబుద్ధిని మానిన, దోష మెడలు;
అపుడు గాదొక్క! నీవు ధన్యాత్మ వగుట.

భానుని దృష్టి యామెపై బ్రాలినది గాని, ప్రాణనము లగ్నము కానందున అతఁ డామెను హెచ్చరించుకొనకయే వెడలిపోయెను.

గౌతమి ద్వారము లోనికిఁ బోయినదో లేదో 'గౌతమీ' అని పిలుపు వినఁబడెను. ఆమె యాశ్చర్యముగనై 'ఎవరు? కుమార సింహుఁడేనా?' అని యడిగెను.

'ఔను; గౌతమీ! హీరా యేమి చేయుచున్నది?'

'ఏమి చేయుచున్నదో చూతము రమ్ము! మేలుకొనియే యుండు ననుకొందును' అని గౌతమి కుమారసింహుని వెంటఁ బెట్టుకొని లోనికిఁ బోయెను.

అప్పటికి హీరాసుందరి సర్వాలంకార సంశోభితయై ప్రాసాదోపరి భాగమునఁ జేరి విశ్రమించి యుండెను. సాంద్ర చంద్రికా నికరమున మల్లెపూఁ బాన్పుపైఁ బవ్వళించి యుండు నామె దవళ కౌముదీపాన కౌతుకమత్తయై శాఖోపరితలమునకు దిగివచ్చిన దేవకన్యయా యనిపించు చుండెను. గౌతమి మేడ మీఁదికి వచ్చెను; ఆమె వెంటనే కుమారసింహుఁడు నైతి మరలెంచెను.

పండువెన్నెల యగుటం జేసి హీరాసుందరి క్షణములోఁ గుమారసింహుని గుర్తించినది. ఇంతలో గౌతమియు 'హీరా! ఏమి చేయుచున్నావు? కుమారసింహుఁడు వచ్చినాఁడు' అని చెప్పెను. కుమారసింహ సందర్శనమున హీరాసుందరిని సంభ్రమాశ్చర్యములు పైకొనినవి. ఆమె నిలువఁబడి 'ఆసీనులు కండు' అని గొంతుసవరించుకొనుచుఁ బలికెను.

కుమారసింహుఁడా మృదుపర్యంకముపై నొకవైపుఁ గూర్చుండి 'హీరా! కూర్చుండుము' అనెను. హీరాసుందరి వ్రీడాభరమున తెప్పలల్లాడ్చుచుఁ గ్రీగంట నాయువకునిఁ గాంచుచు నాతల్పమున కావలితట్టుగా నాసీనయయ్యెను. ఆయువతీ యువకు లట్లొక నిముసము చిత్రప్రతిమల వలెఁ గూర్చుండి యుండిరి. వారివలపు వర్ధిల్లఁ జాలుచుండెను. వారి మదిఁ బెక్కు మధురభావము లూరుచుండినవి. సడీ సవ్వడి లేకుండుటను గౌతమి గాంచి 'మీరిద్దఱేమిచేయుచున్నారో నాకుఁ దెలియదు. నేనిచట నిలువ వచ్చునా' అని విఱుఁగఁబడి నవ్వసాగెను.

అందులకు హీరాసుందరి 'ఏమి మాటలవి?' అని ముచ్చటగా గద్దించెను.

'అయిన ఉడుము కెందులకు ఊరిలోని పెత్తనము? నిజమాడిన నిష్ఠుర మనుట యిట్టిదయే కాఁబోలు' అని గొణుగుకొనుచు గౌతమి క్రిందికి దిగిపోయెను.

అనంతాకాశ మండలమందును, విశాల ప్రకృతిమీఁదను ప్రసరించుచుండిన కుమారసింహుని దృష్టులిప్పుడు హీరాసుందరి ముఖాంబుజముపై ప్రాలినవి. అవి యచటనుండి మరలలేదు. హీరాసుందరి వెక్కివెక్కి విలపించుచుండుట నా యువకుఁడు గమనించెను. వెంటనే యాతఁడు చకితుఁడై యాచపలాక్షి కడకు జరిగి, ఆమె చీరకొంగుతోఁ గన్నుల నద్దుచు 'హీరా! శోకించు టెందులకు?' అని యనునయించెను.

పురుషస్పర్శచే నాయువతీమణికి గగుర్పాటు గలిగెను. ఆమె యొక్కింత యాతనిఁ దప్పుకొని యావలకు జరిగి 'ఆర్యా! ఏమిచూచుకొని సంతసించుచుంటివి? ఈ ప్రపంచమున నాకు 'నా' యనువాఁడు నా సోదరుఁడు తప్ప మఱియెవ్వ రున్నారు? నా శ్రీధరుఁడు కష్టాంబుధి యందుఁ బడి కూల మును గానక యల్లాడుచున్నాఁడు. వాని యవస్థకు నాహృద యము ప్రేలుచుండును. వాని విషయము నెఱుఁగ నెంచి మిమ్మిట ప్రార్థించి ప్రశ్నించితిని' అని బాష్పావరోధ ముగాఁ బలికెను.

'హీరా! శ్రీధరుఁడు నీ సమక్షమున లేఁడనితప్ప, అతఁడు సద్గురుస్వామి సేవానిరతుఁడై సుఖితుఁడై యున్నాఁడు.'

'ఈ విపదంధకారమున సద్గురుస్వామి కటాక్షమే మిణుం గురు వలె నాకన్నులకుఁ గట్టుచున్నది. దానిం జూచుకొనియే కొంతకుఁ గొంత మనోవేదన యుపశమించుచున్నది.'

'హీరా! సత్సాంగత్యము సర్వార్థప్రదము; సకలా మయహారము. శ్రీధరుఁడు సద్గురుస్వామి సేవయందు సౌభా గ్యము నందఁగలఁడు. వాని నొకమారిటికి రక్షించెదను లెమ్ము! ప్రాక్తన పుణ్యమున వానికి బాల్యమందే వైరా గ్యోదయమైనది. నియతేంద్రియుఁడై శ్రీధరుఁ డాత్మప్రకా శ మొనరించి ధన్యుఁ డగుచున్నాఁడు. వేయేండ్లు తపించి నను ఆ భాగ్యమందఱకు రమ్మనిన వచ్చునా? మఱియు మిక్కిలి అనేక రహస్యమున్నది. శ్రీధరునకు యోగిపుంగ వుఁడు రక్షకుఁడై యుండఁ గలఁడు.'

'అయిన నీట నాకు రక్షకులెవ్వరు?'

'నీ సౌందర్యము; నీ సౌశీల్యము.'

'నా సౌశీల్యము నాకు రక్షాకవచమై యుండిన నుండ వచ్చు నేమోకాని యీపాడు సౌందర్యము నాకుఁ గష్టములఁ గొని తెచ్చు నేమోయని భీతి కలుగుచున్నది.'

'హీరా! కాదు కాదు. అనుపమానమగు నీ యందము మాయట్టి యువకుల నాజ్ఞాపించు చుండును. నీ వదనేందు కౌముదీకాంతులు నాకు హాయిఁ గొల్పుచుండును.'

హీరా: హిమకరుఁ డనిన నాకు గిట్టదు. నాయానస మును వానితోఁ బోల్పకుఁడు.

కుమార: అదేల?

హీరా: అతఁడు కృతఘ్నుఁడు.

కుమార: ఎట్లు?

హీరా: తిన్నయింటి వాసములెన్నుట కాతని కాతఁడే సాటి. శోకశకళల సముపార్జించియు, చంద్రుఁడు జనకుఁడగు సాగరుని సంక్షోభ పెట్టుచుండును.

కుమార: అయిన నీవదనేందీవర సౌరభము నాకుఁ బాళిఁగొల్పుచుండు నందును.

హీరా: సరోజనిసైతము విశ్వాసహీనురాలు. దానికిని నాకు సరిపడదు.

కుమార: కారణము?

హీరా: పుట్టిల్లగు సరసికిఁ దాపనుఁడసి యైననెంచక, పద్మము ప్రభాకరునిఁ బ్రేమించు చుండును.

ఆ చతురవచన రచనకుఁ గుమారసింహుని యుల్లము పల్లవించినది. 'మనోహరీ! హీరా! అయిన నీసౌందర్యము, నీ సౌజన్యము, నీ సౌభాగ్యము, చాతుర్యము, నాకు...' అని యా యువకుఁడు మోహావేశ పరవశుఁడై తల్పముపై నటే జరిగి యా మోహనాంగిని జేరెను. హీరాసుందరి సంభ్రమపూర్ణయై చిత్రప్రతిమవోలె నట్టె యాసీనయై యుండినది. ఆ తరుణి మోము దరస్మిత సుందరమైనది; సిగ్గుపెంపున నా కాముకి యవయవములఁ గుంచుకొనెను. కుమారసింహుఁడా కుసుమకోమలి పాణిగ్రహించి చెక్కులు నొక్కు నంతలో 'ఏమమ్మా! హీరా! నీకు నిదుర రాకున్న, నాకును రాకున్న దనుకొంటివా?' అనుచు గౌతమి యచట సాక్షాత్కరించినది.

అదియే తడవుగా హీరాసుందరి పట్టు విడలించుకొని లేచి నిలువఁబడి ముసిముసి నగవుల నాయువకునిఁ జూచెను. కుమారసింహుఁడును మందహాసాంచిత వదనముతో 'నాకును బ్రొద్దుపోవునది. లోకులు కాకులు. ఇంతరాత్రమున యువతీ యువకుల నొక్కచోటఁ గాంచినచో, వారు కథ లల్లుదురు.' అనెను.

'ఉఁ. ఈశ్రీరంగనీతుల కేమిలెమ్ము' అని గౌతమి పక పక నవ్వెను.

'మఱిసెలవా?' అని హీరాసుందరి యనలేక యనినది.

'కుమారసింహా! మఱువకుము; జ్ఞాపకముంచుము' అని గౌతమి హెచ్చరించెను.

నా లు గ వ ప్ర క ర ణ ము

దో హ ద ము

..............................ఎంతవారికిన్
జిష్ణునై ముఖ్యసౌఖ్యము విశిష్టజనంబుల సఖ్యమందమిన్
—తెనాలి రామకృష్ణకవి

సాధుసంగమమున సమకూరని దెయ్యది కలదు? క్షేత్రావాసమును, తీర్థావగాహనమును కాలాంతరమున మానవుని బావనాత్మునిగఁ జేయుఁగాని సాధుసందర్శనము మాత్రము తత్క్షణమే పునీతుఁ గావించును.

కావున మన మిపుడు మరల సద్గురుస్వామి సేవార్థముఆశ్రమమునకుఁ బోవుదము. సమయమునకే అక్బరుపాదుషాయును విచ్చేసి యున్నాఁడు. నేఁడు విశేష మేమియో తెలియదుగాని ప్రేక్షకులు పెక్కుఁడు స్వామిసమక్షమునఁ గూర్చుండి సార్వభౌముని తోఁ గూడ, తాపసేంద్రుని బోధామృతమును కర్ణపేయముగఁ గ్రోలుచుండిరి. అంతటను నిశ్శబ్దము. దివ్య తేజస్తరంగ మాలికలు సద్గురుస్వామి నలముకొని యున్నవి. ఆ యతీంద్రుని వాక్కులు ప్రస్ఫుటములై, అజ్ఞాన ధ్వాంతభాస్కరములై, సకలమత సమాదర ణీయములై యున్నవి.

'వింటిరి గదా! పూజ్యము లగు ఖురాన్ షెరీఫ్ గాని, శ్రీమద్భగవద్గీత గాని వేఱు వేఱు మతములను బోధింపవు. మహమ్మదీయులకు మహమ్మదుప్రవక్త యెట్లు మానసి

యుండెనో, హిందువులకును శ్రీరామ కృష్ణాద్యవతార పురుషు లంతటి వందనీయులు.'

'కురుక్షేత్రమున శ్రీకృష్ణుడు యోగశక్తిచే దాని మహా మహిమోపేతమును, సత్య సందీపితము నగు భగవద్గీతను పార్థునకు బోధించినాడు. అదే చందమున మహమ్మదుల వారును మహా యోగశక్తితో నాపాదమస్తకము మంచు శిలవలె కల్లాడుచు వల్లికరీతి వణకు చుండెనట.'

'గీత రణరంగమునఁ బ్రబోధింపఁ బడినది. 'లెమ్ము! లేచి పోరాడుము' అని శ్రీకృష్ణపరమాత్మ కిరీటి కుపదేశించెను. అదే పగిది 'నిన్నుఁ బ్రతిఘటించు వానిని నీవు ప్రతిఘటింపుము' అని ఖురాన్ షెరీఫ్ ప్రబోధించు చున్నది.'

'ధర్మ సంస్థాపనార్థము యుద్ధ మొనరింపుము'ని గీత వాకొనుచున్నది. దైవానుగ్రహము నిమిత్తము బవరమున కనుజ్ఞ నిచ్చినట్లు ఖురాన్ షెరీఫ్ ప్రకటించు చున్నది.'

'చూచితిరా? ఈ రెండు గ్రంథములును, మోక్ష మెచ్చటనో యున్నది, దానిని దెచ్చి యిత్తు మని చెప్పుటలేదు. ఆత్మశక్తిని పురస్కరించుకొనియే మానవుండు ముక్తి నందవలయు నని రెండు మతము లనును.'

'హిందూ మహమ్మదీయ మతములు రెండును అద్వితీయుఁడగు సర్వేశ్వరుని స్తోత్రరీతిఁ గీర్తించుచున్నవి. కాని జన్మస్థానమున నిష్కల్మషమయ్యును, మార్గమధ్యమున సంకరమగు నదీప్రవాహముపగిది దివ్యములగు నవతారపురుషుల మహోప

దేశములకు వారి యనుచరులు గల్పించు నపార్థములచే వివిధ మతముల పరస్పర వైరుధ్యములకుఁ గారణము లగుచున్నవి. అంతయు నజ్ఞానమూలకము; భ్రమాత్మకము.'

సద్గురుస్వామి యుపన్యాసము నిలిపినాఁడు. అందఱును లేచి సెలవంది వెడలిపోయిరి.

అంత నక్బరుపాదుషా 'స్వామిజీ! మీసందర్శనమున నాకుఁ గలుగు ప్రయోజన మమూల్యమై యున్నది. కాని ఒక్క విషయము. సర్వాంతర్యామి యనియు, స్వర్గలోక నివాసి యనియు భావించుచు, ఎవ్వనినో కన్నులకుఁ గానని భగవంతునిఁ గొలుచుచుండుట కంటె, బ్రహ్మాండమున కంతటికిని స్వప్రకాశమున జీవదాయకుఁ డగు ప్రభాకరునిఁ బూజించి తరించుట సమంజస మని నా యభిప్రాయము' అనెను.

మృదు మధురములును, నిగూఢభావ బంధురములు నగు పాదుషాపలుకులకు సద్గురుస్వామి పరమానందభరితుఁడై 'వత్సా! అదియు నొకమార్గమే; అది సత్పథము కాదనఁ జాలను. ప్రస్తుత పరిస్థితులు భిన్నాన్నవి. 'ఆపస్తంబులా? ఆశ్వలాయనులా?' అని యడుగ 'ఆపస్తంబులము కాము; ఆశ్వలాయనులము కాము; అప్పారావుగారి మార్కారులము' అనినట్లు, ఎల్లరును స్వమతమునందలిమూలతత్త్వములనువిస్మరించి బాహ్యవేషములకై పెనఁగులాడు చున్నారు' అనివచించెను.

'అందఱను జక్కఁజేసిస్నేహపాత్రులనుగాఁ జేయుకొఱకు నేనీనూతన మతస్థాపనకై ప్రయత్నించు చున్నాను.'

'విజయోస్తు.'

సద్గురుస్వామి యుద్ధభూమిలోని నాల్గవభాగమును చేరెను. మహారహస్యముగ నిర్మించియుంచిన హయరాజమును సర్వలక్షణ సమన్వితమగు దాని నధిరోహించి యాతఁడు నగరాభిముఖుఁడై చనుచు మార్గమున నెదురైన బైరాంఖానుని గాంచి అశ్వమును నిలిపెను. ఖానుఁడును గుఱ్ఱమునాపి 'బేటా! నీ విన్నాళ్లుబలిగా సంచరించుట కేనాఁటి యెన్నియో మాటలు బోధించి యుంటిని. నీ కాక యెచటి కుండెను?' అనియడిగెను.

ఆమాటలకుఁ జూచుచు 'బాబా! సద్గురుస్వామి సన్నిధికిఁ బోయి యుంటిని. మఱి భీరుత్వమునొసఁగగా భయమునకుఁ జాప్రంతును' అని గౌరవపూర్వకముగాఁ బలికెను.

బైరాంఖానుఁడు వాహనము నదలించి 'బేటా! మతమును బోలిన మత్తుమందు మఱియొకటి లేదు. సద్గురుస్వామి నీ హృదయ కేదారమున విషబీజములను నాటునేమో జాగ్రత' అనెను.

'యుక్తాయుక్త పరిజ్ఞానము నాకు లేకుండునా గదా!' అని చక్రవర్తి కళ్ళెము వదలెను.

బైరాంఖానుఁ డట్లుచక్కఁగా సద్గురుస్వామి యాశ్రమమునకుఁ బోయెను. యతీంద్రుఁ డాశ్రమమున లేఁడు. స్నానార్థము యమునకుఁ బోయి యుండెను. ఒకయెడ శిలాతలమున శ్రీధరుఁ డాసీనుఁడై ఏవియో వేదాంతశ్లోకములను వల్లించుచుండెను. ఖానుఁ డచటికిఁ బోయి గుఱ్ఱము దిగి వానిని సమీపించి 'శ్రీధరా!. కుశలమా?' అని యడిగెను.

శ్రీధరుఁడు లేచి నిలిచి ' బాబాజీ! ఉన్నత రాజోద్యోగు లరగు మిమ్ము యీశిలాతలమున విశ్రమింపుఁ డని ప్రార్థించు టకు నోరు రాకున్నది' అని సవినయముగా ననెను.

సైరాంఖానుఁ డందులకు 'శ్రీధరా! నాకు మర్యాద లెందుకు? నేను నీయాత్మీయుఁడను గదా! నీకిచట సుఖముగఁ గాలము గడచుచున్నదా?' అని పలుకుచుఁ గూర్చుండెను.

శ్రీధరుఁడు : బాబాజీ! మూన్నాళ్లముచ్చటయగు బ్రతుకును ఎక్కడగడపిన సాగదు? సద్గురుస్వామి సాన్నిధ్యమున నేను ధన్యుఁడ నగుచున్నాను.

ఖాను : బేటా! గతమునకు వగచుట నిరుపయోగము. పుట్టినప్రాణి గిట్టకపోదు. అయినను బ్రదికినన్నాళ్లు సుఖముగా నుండవలయుఁ గదా?

శ్రీధరుఁడు : సుఖదుఃఖములు హృదయము నందున్నవి గాని వస్తువు నందుండవు. విషమ పరిస్థితులందును నిత్యానందమును జూఱఁగొను నభ్యాసము నాకు శైశవమునుండి యలవడి యున్నది.

ఖాను : కాని నాకుఁ దెలిసినంతవఱకు నీసోదరి స్వభావము అట్టిదిగా నుండలేదు.

శ్రీధరుఁడు : నిజమే. ఆడువారి ప్రకృతి కుసుమకోమలము. వారు కష్టములు పడఁజాలరు.

ఖాను : ఈ రహస్యమును తెలిసికొనియే నేను హీరా సుందరిని బూలఁ బూజించు చున్నాను. కంటిని రెప్పవలె నా

కనకాంగిని గాపాడుచున్నాను. శ్రీధరా ! హీరాసుందరిని నీవు చూచి యెంతకాల మైనది ?

శ్రీధరుఁడు : దాదాపు రెండు మాసము లైనది.

ఖాను : ఇట్టి దీర్ఘవియోగము నెట్లు భరించి యున్నావు?

శ్రీధరుఁడు : నాకంత యభిమానము లేదు.

ఖాను : ఏల ?

శ్రీధరుఁడు : ఏమున్నది? ఎవరి కెవరు ? పైఁగా నాకు నిర్బంధము లెక్కువ.

ఖాను : ఎవరివలన ?

శ్రీధరుఁడు : స్వాములవారి వలన ; నీవలన.

ఖాను : ఆహాహా ? సహోదరిని నీవుజూచుటకు మానుట యెందులకు ?

శ్రీధరుఁడు : ముందు నాకు మనస్సుండినఁ గదా ;

ఖాను : అట్లనుము. నీవు స్వతంత్రజీవితమును సాగించు చుందుము. చేతఁ బైకము లేకున్న నే నిచ్చుచుందును.

శ్రీధరుఁడు : స్వేచ్ఛాజీవితమునకు ధనమే ప్రధానమా? కష్టముల కన్నింటికిఁ గలిమియే కారణము. క్షీరసమృద్ధివలన ధేనువు కట్టు కంబమునకుఁ జిక్కును ; పింఛసౌందర్యమున మయూర మకాలమృత్యు పాలగును; వయోవిలాససంపద కతన వనిత విటపీడనమున వేఁగుచుండును. అది కారణముగ ధనమును వర్జించి దారిద్ర్యమునకు వలచితిని.

ఖాను : ఔను; నాకుఁ దెలియును. నీయౌదార్య ఫలముగను, నీ వైరాగ్య కారణముగను, నీ సోదరి హీరాసుందరి

ధనాఢ్యురాలై యున్నది. కాని, 'ఆమెదాని చేతియర్థమును మగవానిచేతి బిడ్డయు' దక్క వను సూక్తిని నీవు విని యేయుందువనుకొందును. మీఁదుమిక్కిలి, హీరాసుందరి యసమాన రూపలావణ్య. పెద్దకాలము పడతులు పెండ్లియాడకుండుట పాడిగాదు కదా !

శ్రీధరుఁడు : ఆ గొడవయంతయు నా కెందులకు ?

ఖాను : అట్లుకాదు. హీరాసుందరి కాత్మబంధువు నేఁటికి నీవు తప్ప మఱెవ్వరును లేరు. ఆ కాంతామణి యోగక్షేమముల నారయు బాధ్యత, దానంజేసి నీ భుజస్కంధముపై నున్నది. నీ బాధ్యతను నీవు నిర్వహించిన పిదప, నీ వెట్లుండినను ఎవ్వ రడుగరు. వనితలును, వల్లికలును పరావలంబనము లేక శోభిల్లరు ; ఇది జగద్విదితము కదా ?

శ్రీధరుఁడు : బాబాఖాన్ ! నీ పలుకులయందు యథార్థము లేకపోలేదు.

ఖాను : అట్లు దారికి రమ్ము ! ఇట్లు నిర్ధారించుకొనిన పిమ్మట, కార్యారంభమునకుఁ బూర్వము హితాహితములఁ గూర్చి తర్కింపవలసి యున్నది. ఇంతకును హీరాసుందరి సౌఖ్యమే గదా నీకుఁ గామితము !

శ్రీధరుఁడు : అవును.

ఖాను : శ్రీధరా ! అయిన వినుము. ప్రాయమున బాలుఁడ వయ్యు నీవు సూక్ష్మబుద్ధివి. నా యుపదేశము నాలకించి నీ వనుసరించితివా, నీవే కాదు, నీ సోదరి హీరాసుంద

రియు సింహాసనము నందుగలను. తెలియును గదా, నేఁడు దేశాల పరిస్థితులు గందరగోళముగా నున్నవి. మానప్రాణ ధన సంరక్షణార్థమై ప్రజలు పలువెతలఁ బడుచున్నారు. దేశ మంతయు దురాగతధ్వాంతమున మునిఁగియుండ, నాయందును జూచుకొని అన్యాయార్థాపహారులై దుష్కృతముల సల్పుచుని విజృంభించుచున్నారు. శ్రీధరా! కీడెఱుఁగని విషయము కాదు. నేను చేసినటువంటి కార్యము అన్నియుండియు అయు సహనము చేసి అతిప్రచండుఁడనే కదా! వానికి నేను శత్రువునే ధీరుఁడను. నా నిగ్రహానుగ్రహములపై వాని భాగ్యరేఖ యాధారపడి యున్నది. నేను చండశాసనుఁడను; అనాథ రక్షకరుణాత్ముఁడను; అప్రతిహత పరాక్రముఁడను; అసమాన ప్రజ్ఞా ధురంధరుఁడను. నాచేతి చెప్పినఁ బాముపామైన నిలుచును. నన్నుఁ బ్రతిఘటించి నిలుచువాఁ డెవ్వఁడునులేఁడు. కావున శ్రీధరా! నీకు నాకోరిక యిది: హీరాసుందరి నన్నుఁ గాదనరాదు. ఆ కోమలి నన్ను వరింపవలయును. ఆమె కిట్లు నీవు బోధింపవలయును. నా యభీష్టమును దీర్చినచో, నీవు సుఖింతువు; నీబోధను మన్నించినచో హీరాసుందరియు సుఖించును. నేనును సుఖింతును. ఏమందువు?

శ్రీధరుఁడు సాధుస్వభావుఁడు. రసస్ఫూర్తి కనుగుణ్యముగ ఖానుఁడు వహించిన కరాళమూర్తిఁ గాంచి యాతఁడు భీతిల్లెను. జలదగంభీరము లగు నాతని నిష్ఠురోక్తుల నాకర్ణించి శ్రీధరుని గుండెలు దడదడ లాడసాగెను. ఖానుని తోడి వైరము నిప్పుతోడి చెలగాటము వంటిది. కన్ను లెఱ్ఱఁ జేసినఁ జాలును, దన్ను దగ్ధ మొనరించు శక్తి ఖానున కున్నది. తన

జీవితము, తన సహోదరి హీరాసుందరి మాంగ ప్రాణములు కుతంత్రకుశలి యగు ఖానుని హస్తగతములై యున్నవి. ఖానుని వచన మమోఘము. మొగలు రాజ్యమున వాని నెదుర్కొను ధీరుండేడీ ? శ్రీధరుని హృదయనీరధి నిట్టి భావ తరంగములు గలంచు చుండెను.

తన ప్రశ్నమునకుం బ్రత్యుత్తరమును నిరీక్షించుచు ఖానుం డాతని వీక్షించుచుండెను. శ్రీధరుని యక్షులు బాష్పజలమును వర్షించుచుండెను. ఏదియో పలుక వలయునని శ్రీధరుం డధరములు గదల్చుచుండెను. కాని నోటం దసీయాటి మాట రాదయ్యెను. ఖానుం డందుకొని 'శ్రీధరా! భయము లేదు. నీకు సమ్మతమే కదా? ' అని యడిగెను.

శ్రీధరుం డెట్లో కుదుటంబడి 'బాబాజీ! నీమాట వినకుందునా?' అని పలికెను. ఆమాటలు ఖానుని చెవుల కమృతోపమానమయ్యెను. వానికిం గొండ నెక్కినంత సంతోషము కలిగెను.

శ్రీధరు నాతండు జూసి 'శ్రీధరా! నీవు బుద్ధి కుశలుండవు. నగరమునకు రేపు సాయంకాలమే వచ్చి హీరాసుందరికిం బోధింపుము' నాకార్యము సానుకూలమైన నట్లే భావింతును. పోయి వత్తును. తప్పక రావలయునుసుమా!' అని వాని వీపుదట్టి అశ్వారూఢుండై పోయెను.

కాలమును కర్మమును కలసివచ్చుచున్నదో యన,ఖానుండు స్వగృహాభిముఖుండై 'సీఘ్రం జనుచుండ, దూరముగా గౌతమి వచ్చుచుండుటను గాంచి ,గుఱ్ఱమును నిలిపెను. కొంతసేపటికి

గౌతమి దగ్గఱకు వచ్చినది. తోడనే ఖానుఁడు 'గౌతమీ! చాల దూరమునుండి వచ్చుచున్నట్లున్నావు?' అని హెచ్చరించుకొనెను.

మాటమాత్రమున గౌతమి ఖానుని గుర్తించి 'నాకేమి స్వాతంత్ర్యమా? స్వామికార్యమా?' అనెను.

ఖానుఁ డర్థము దిగి 'గౌతమీ! రాజమార్గ మనియో కాని మనవ మొంటరిగా నున్నాననియో భావించి జంకుఁ గొంకు లేని మాటలాడుము. నన్నుదాసి యావారిఁ గావుటకు ప్రత్యేకిని గుండెలు లేవు. గౌతమీ! మాయలమల్లిని నీకుఁ దెలియును గదా! ఆ మాంత్రికురాలు మా యజమానితో మాటలాడునా?' అని యడిగెను.

'మీ యజమాను ఆ మాంత్రికురాలి వంటివారి నక్షించుటకుఁ గారణము?'

'ఏదియో; ఒకరితో నొకరికిఁ బని యుండదా?'

'అట్లయిన మాయలమల్లి నిన్నుఁ గన్నుల కప్పుకొనును. ధనమునఁ గాని కార్యమును గలదా?'

'గౌతమీ! హీరాసుందరి యెట్లున్నది?'

'అల్లారు ముద్దుగా నున్నది.'

'హాస్యమునకుఁ గాదు. ఎట్లున్నది?'

'అయిన, నీ మాట నా కర్థము కాలేదు. ఏడ్చుచున్నదనమందువా యేమి?'

'కాదు, ఎట్లున్నదని యడిగితిని.'

'మొన్న మీరువచ్చి పోయినప్పటినుండి లేడి లాగున నిలిచినచోట నిలువక క్రేళ్లుఱుకుచున్నది. ఇంక నీ ప్రసంగము చాలును. పోయెదను.'

గౌతమి సరసర నడచి పోయినది. ఆమె పలుకుల నాలకించిన ఖైరాంఖానుఁడు సంకల్పాంజలులఁ బ్రణయ సుధను గ్రోలి సుఖింపనెంచి నిజగృహోన్ముఖుఁ డయ్యెను.

అసలు నిజమిది : ఖైరాంఖానుని దక్కఁగొనుటకై చతురమతి యగు గౌతమి యట్లు చెప్పినది గాని, ఆమె కుమారసింహుని యింటినుండి హీరాసుందరి సదనమునకుఁ దిరిగి పోవుచుండెడిది. గౌతమి కుమారసింహుని కడకుఁ బోవునప్పటి కాతఁ డేదియో వ్రాసికొనుచుఁ గూర్చుండి యుండెను. తన రాకకై హీరాసుందరి నిరీక్షించుచున్నదను సందేశమును గౌతమి తనకుఁ గొనివచ్చుటఁ జేసియే, మూన్నాళ్ల క్రితమా యువకుఁ డా యువతీమణిని సందర్శించెను. అదే పగిది నేఁడును గౌతమి మరల వచ్చుటను గాంచి కుమారసింహుఁ డమందానందమున 'గౌతమీ! రమ్ము! కూర్చుండుము. వార్తలేమైనఁ గలవా?' అని యాతురతతోఁ బ్రశ్నించెను.

గౌతమి పరిహాస సూచకముగా నవ్వుచు 'నేను దూతిక ననుకొంటివా యేమి? నాకును దెలియును. ఏనాటికిఁ గాని మూనె నువ్వు లొక్కటి, తెలికవాఁడే వేఱు. కన్నుపోవునంత కాటుక నాకెందుకు? అడుసు త్రొక్కనేల, కాలు కడుగ నేల?' అని పలికెను.

'గౌతమీ! అంత విసుగెందులకు?'

'వార్తా లేమైన నుండినఁ గదా ?'

'ఓహో ! అదియా సమాచారము ! నీ చాతుర్య మునకు మానము.'

'నీకేల ఆశ్చర్యము మాత్రము ?'

'అంతయు నాకు తెలుసు; ఆ సంగతి నీ కెట్లు తెలియును ?'

'మా హీరా చెప్పినది.'

కుమారసింహుఁడా మాటవిని సంభ్రమ సంతోషము లతో గౌతమిని జూసి 'గౌతమీ ! నిజమా ? సత్యముగా హీరా చెప్పినదా ? ఇట్లని హీరా నీతోఁ బలికినదా ?' అని మాటమీఁద మాటగా నడిగెను.

'ఆశ్చర్య పడినాడ వెందులకు? మఱి నీవట్టి చాడీకోరా కాదా చెప్పుము......సరి కాని, హీరాసుందరి నీకంత కెట్లున్నది ? ఆ సంగతి సందేహాస్పద మేనా ?' అని గౌతమి ప్రశ్నించినది.

కుమారసింహుఁడు కామోద్రేకమున 'గౌతమీ ! ఏమని యడుగుచున్నావు ! తదియ చంద్రుఁడైన నాతని వర్ణించిన. సంపూర్ణ కాంతి నందునని నా విశ్వాసము. ఆ కోమలి కరుణించిన యువకుఁడే కృతార్థుఁడు' అనెను.

'ఆయన సందేశ మేమైన నిత్తువా ?'

'గౌతమీ ! ఈ ప్రేమపత్రికను నీ ప్రియసఖి కిత్తువా ?' అని యొక లేఖను మడిచి యామెచేతి కిచ్చెను.

దానిని భద్రపఱచుకొని గౌతమి బయలు దేఱినది.

అయిదవ ప్రకరణము

వికసనము

........సహవాసుల దుఃఖము నెయ్యు రోర్తురే ?

—నందితిమ్మన

కామమును డీకొనుబలము కలియుగమందే కాదు, ఏ యుగమున మాత్ర మెక్కడిది ? ఆహార నిద్రా భయములను సైతము వర్జించి కామవిగ్రహారాధనమున మానవుండహోరాత్రములు గడపుచుండును.

నాఁటిరాత్రి హీరాసుందరికిఁ గూర్కు రాలేదు. కన్నులు మూసిన నేవేవియో ప్రేమస్వప్నము లాపడతిని గలంచుచుండినవి. మధుర భావము లెవ్వియో ఆమెమది నంకురించి యూహాంబరమున విహరింపఁ జేయుచుండెను. భవిష్యత్సుఖ జీవిత మామె కన్నులకుఁ బొడఁగట్టి సౌఖ్యాంభోళి కల నుయ్యాల లూపుచుండినవి. హృదయేశ్వరుని వయోరూప విలాసములు హీరాసుందరిని విభ్రమాత్మఁగా జేసినవి. ప్రియ సందర్శనము లేని క్షణ మొక యుగముగా నా కాముకికిఁ గన్పట్టుచుండినది; ఆ మోహనాంగి విరహవేదన దుర్భరమై యుండెను.

అర్ధరాత్ర మైనది. రోగులకు, యోగులకు, భోగులకు నిద్ర యుండదని ప్రసిద్ధవాక్యము. ఏది యెట్లున్నను హీరాసుందరిని మాత్రము నిద్రాదేవి కరుణించినది కాదు; ప్రణయపురాణమును పారాయణ మొనరించు నా పొలఁతిని నిరోధిం

చుట పాపహేతువను భయముచేఁ గాబోలు నిజానముగ నైన నిద్రాసుందరి హీరాసుందరి పజ్జకు రాలేదు.

హీరా సెజ్జ దిగి మినుకుమినుకు మను దీపము నెగసనఁ జేసినది; తలగడ క్రింది పత్రికను దీసి కన్నుల కద్దుకొనినది: సంతోషోత్పాదిత వదనముతో ముకురముముందు నిలిచి, తన రమణీయాకారమును గాంచి తానే మురిసినది. హస్తము నలంకరించియుండు ప్రేమలేఖను విప్పి వక్షోభాగమునఁ జేర్చుకొని మఱి యొకమారు రత్నముఁ దనరూపమును జూచుకొనినది. ఒక్కమాఱు నవ్వినది. హీరాసుందరీ! ఎంత పిచ్చిపిల్లవమ్మా నీవు !!

ఆ ముద్దులాఁడి లేఖతో దీపముకడకుఁ బోయినది. ఆమూలాగ్ర మొక్కమారా కమ్మను గాంచినది. తనివిదీఱ మఱి మఱి దానిని కమ్మగా ముద్దుఁగొనినది; కన్నుల కద్దుకొనినది.

‘ఎంత హాయిగా నున్నది! ఎంత మనోహరముగానున్నది! నిద్రామహాదేవీ! ఈ రేయి నాకు నీవొనరించిన యుపకారమునకు వందనములు. ఏదీ, నా ప్రియుని యక్షరపంక్తి; ముత్తెముల కోకవలె ముచ్చటఁ గొల్పుచున్నది. అక్షరములే సుందరముగా నుండ, ఆకారము సుందరతరమై యుండక పోవునా? ఆకారము సుందరతరమై యుండ అట్టివాని గుణములును సుందరతమములై యుండక పోవునా ?’

‘ఏమి నాభాగ్యము ! భాగ్యమనిన నాయదియే భాగ్యమందును. నాభాగ్యమనుపమానము, అలేఖ్యము. అవును; అసమాన తేజోవిభవుఁడు కుమారసింహుఁడు నావాఁడైన

వృథు నాతో సము లేవ గుంపురు ? అను క్రూలదాంపత్యము నీచందమునఁ గల్పించిన బ్రహ్మదేవుఁడు వందనీయుఁడు గదా?

'ఏదీ! మఱియొకమాఱు చదువుకొందును.' హీరాసుందరి ప్రణయపత్రిక నిట్లు పఠింప సాగినది.

దినకరుండు విమల సరోజినిని వోలె,
శీతకిరణుఁడు నునుగల్వ చెలిని వోలె,
విమలమైన ప్రణయమొప్ప నెంబడింతు;
నిన్ను విడువ, నా కిహంబున నెలవు లేదు;
వెన్నెలను వీడి చంద్రుండు వెలుఁగ లేఁడు;
ప్రణయరస భావవీచికా వనధిలోన
మునిఁగి తేలుచు నుంటి నీ మూర్తిఁ గాంచ;
నైక్యభావంబు నీతోడ నలవరింప;
నీవె యర్ధాంగివై ప్రేమనిలయమైన
భావరాజ్యంబు పాలింపఁ బ్రార్థనంబు.

దాని రసవిస్ఫూర్తికి ముదమందినది; అర్థగాంభీర్యమునకు సంతసించినది. ఆ లేఖయందలి లోకోత్తర మగు భావదీప్తి యెయ్యదియో ఆ కాముకి కన్నులకుఁ గన్పట్టుచుండినది. అని మిష నయనములతో నామె యస్లే యాప్రణయపత్రికను జూచుచుండినది. ఇటులా రాత్రి సాగిపోవుచుండెను.

ఇంతలోఁ గుక్కుటములును గూయ మొదలిడినవి. ప్రత్యూషపవన కిశోరములు హృదయాహ్లాదకరముగా సంచరింప సాగినవి. కృషీవలులు పశువులఁ దోలుకొని వ్యవసాయమునకై కేదారములకుఁ బోవుచుండిరి. వత్సము లంబారవము

లోసంచరించుచు గోమాతల నెనుగమించుచు నుండెను. కేకుంత సంతానములు కలాయపుల మీఁద అరుణ దేవునకు స్వాగతగీతములఁ బాడుట కంఠశోషగయ మొదలిడెను. గౌతమియు నేఁపవనే లేచి నిమయమును విరాఁడసేభూపాలగౌళాది రాగములతో మేలుకొలుపులఁ బాడుకొనుచుండెను. ఇట్లు నిద్రాసక్తయైయున్న హీరా భాగోత్థానము జాగ్రదవస్థకుఁ గ్రమక్రమముగా వచ్చుచుండెను. సూర్యభగవానుఁ డుదయాద్రి నధిరోహించి లోకమునంతటిని తేజోమయము చేసెను; తానుతాను ప్రొద్దెక్కుచున్నది.

హీరాసుందరి గౌతమిని గాంచి 'అక్కా! గౌతమీ! ఒక్కమారు లేచి వత్తువా?' అని పిలిచెను.

గౌతమి ఎంతేని సమీపించుచు 'ఏమమ్మా! హీరా! ఎలుఁగు రావడి ఎక్కడనో వినఁబడుచున్నది? రాత్రియంతయు నిద్రపట్టలేదా?' అని యడిగెను.

అందులకు హీరా మందస్మితమున 'అక్కా! నీవు జాణవు. నీటిలో జాడలు దీయు నేర్పు నిన్నుఁ జెప్ప నేరకుండిఁ జెప్పవలయును. ఇంకను సుమారెసింపుఁ గేమనెనో చెప్పవా?' అని యడిగెను.

అందులకు గౌతమి 'హీరా! నీకు మఱి పని లేకున్న నాకు లేదనుకొంటివా యేమి? ఏ కార్యమునకుఁగాని వేళ యని వర్జ్య మని యున్నది.' అని యుక్త్యోక్తితోఁ బలికెను.

హీరా: అక్కా! ఎందు కంతకోపము? నేను నీచెల్లెలిని గదా!

గౌతమి : కాదని నేనంటినా? కనుకనే నేనింత చనవుతో మాట్లాడుచున్నాను. ఏమి కావలయునో అడుగుము. అక్షరము పొల్లుపోక చెప్పెదను.

హీరా : కుమారసింహుఁడు మఱేమైనఁ జెప్పినాఁడా?

గౌతమి : ఏమున్నది? చెప్పవలసినదంతయు పత్రికయందే వ్రాసినాఁడు. ఏమోనమ్మ! నకుమ నా కెందుకు? ఏమి చెప్పిన నేమి వచ్చునో యని, మీరిద్దఱొక్కటిగా నొక్క పలుకైన నాతోఁ బలుకలేదు.

హీరా : ఎందుకమ్మా అంత కోపము! అంతయుఁ బత్రికలో నున్నదని నీవే యంటివే?

గౌతమి : గ్రుడ్డిదానను; దానిని నేను చదువఁ గలనా?

హీరా : అన్నట్లు నిజమే. చదివెదను వినుము.

గౌతమి : అది రహస్యము గాఁబోలు.

హీరా : నీకడను రహస్యమా! చల్లకు వచ్చి ముంత దాఁచుటయా?

కలకంఠకంఠముతో రాగయుక్తముగా హీరాసుందరి యా ప్రణయగీతమును పఠించెను. గౌతమి దానిని మిగుల శ్రద్ధతో నాలకించుచుండెను. హీరా యామెను గాంచి 'అక్కా! ఎట్లున్నది?' అని యడిగెను.

గౌతమి : ఆ విషయమును నీవు కదా చెప్పవలయును!

హీరా : ఎంత ధూర్తురాలవమ్మా నీవు! తెలిసియు నా నోట వినవలయు నని అడుగుచున్నావు.

గౌతమి : అవ్వ ననియే యందువు?

హీరా : అక్కా! నీ కడ దాపఱిక మేల? నాకు సంఘాన మొనరించిన విధించి కలిగిన సమస్థానము లక్షించితివి.

గౌతమి హీరాను ప్రత్యక్షముగ జూచెను. హీరాసుందరి ఆనంద ముప్పొంగ నామె చేయి పట్టుకొని 'హీరా! ఇంక నా కార్యభారము తప్పినది. నా యభీష్టమునకు నీ వేకీభవించితివి... అవ్వను! కుమారసింహుడు కుమారోపాయముడు; ప్రతాపసింహుడు; సుందరోదారచరితుడు; సౌందర్యసుభగుడు; సుప్రతుడు; సుకృతాత్ముడు. సద్గుణములన్నియు నా యుపవరునియందు మూర్తీభవించి యున్నవి. నీకు నా యభినందనములు' అని ప్రస్తుతించెను.

హీరా : అక్కా! గౌతమీ! నా మానంద మిప్పుడు నీను మసించినది. నీ యాశీర్వాదబలమున నా యభిలాష తీరగల దనియే నా విశ్వాసము. అక్కా! ఈ ప్రణయలేఖకు ప్రత్యుత్తరమును బంపవలదా? ఈ వ్యాపారమునందలి సంప్రదాయము నా కంతగా దెలియదు.

గౌతమి : మంచి సమర్థురాలవే! గుడిని, గుడిలోని లింగమును, మ్రింగుదానవే! ఈ సంధానప్రక్రియ నాకు మాత్ర మెట్లు తెలిసియుండు ననుకొంటివి?

హీరా : అక్కా! మాటవరుస కడిగితిని. ప్రత్యుత్తరమును వ్రాసియిత్తును. తీసికొని పోయెదవా?

గౌతమి : మఱి తప్పునా?

హీరా : అయిన, వ్రాసి పిలిచెద నుండుము.

పుఫ్యాహ్నమైనది. ప్రొద్దు కొంత పశ్చిమరకు వ్రాలినది. పత్రమును ముందుంచుకొని, కలమును పెదవిపై నిడుకొని ఎంతేసెపో కాలముగా హీరా యాలోచించుచుండినది. నిమిషములపై నిమిషములు, ఘడియలపై ఘడియలు దొర్లుచున్నను పత్రముగాత్ర మక్షరసంయోగ మందినది కాదు. ఏమి వ్రాయవలయునో, ఎట్లు ప్రారంభింపవలయునో ఆమెకు స్ఫురింపలేదు. కడకు పత్రికపైఁ గలము పెట్టినది. ప్రేమభావోద్రేకముచేఁ జేయి గడగడ వణఁకినది. అడ్డదిడ్డముగ నేవియో రెండు రేఖలు పడి పత్రము పాడైనది. ఆమె మఱియొక దానిని దీసికొని యుంచుక దిటవ్వానిపై 'మధ్య' భాగమున 'శ్రీరామ' అని వ్రాసినది. ప్రణయలేఖయందు 'పరమేశ్వర స్మరణమా? పాపము నేనింతకాక' అని ఆమె వెంటనే దాని నావలఁబెట్టి మఱియొక పత్రమును గైకొనినది. ఈ మాటెట్లు ప్రారంభింపవలయును? అధోముఖియై ఆ కాముకి చుబుకమునఁ జేయిఁ జేర్చి కొంతసేపు నిశితముగా శూన్యవీక్షణములను ధాత్రిపైఁ బఱపినది; కడకుఁ గావలసిన పదము ప్రాప్తించినది. తోడనే యూతన్వి మధురాధరముల మందహాసముచిందులాడ 'శ్రీరస్తు' అని లిఖించినది. కడకు లేఖను మొదలిడినది. ప్రతి పదమునకుఁ గలము వెనుకంజ వేయుచుండినదియే కాని, ముందుకు నాగక మోడి వేయసాగినది. దృఢసంకల్పము చేతను, ఉత్సాహబలము వలనను, మోహప్రాబల్యము కతనను, ఎట్టులో యొకట్టుల నామె యా పత్రికను సమాప్తము చేయఁ గలిగినది. కోళ్ళు కాళ్ళతోఁ గీచినట్లు అక్షరము లుండుటం జేసియు, కజ్జల మచ్చటచ్చట ముద్దలుగా పడుటం జేసియు

కాని నిష్కృష్టముగా వేఱొక శుద్ధప్రతిని వ్రాసినది. కన్నుల కద్దుకొనినది; పలుమాఱు పఠించుకొనినది; పదునారు నొక్కనూఱు ముద్దుకొనినది.

మాపును గదా. అప్పటికే భానుఁ డస్తంగతుఁడయ్యెను. పనికత్తె వచ్చి దీపములు వెలిగించి పోయినది. హీరాసుందరి గౌతమిని పిలిచి 'అక్కా! ఇదిగో నా సందేశము. దీనిఁ గొనిపోయి నీ నైపుణ్యము మెఱయఁ గుమారసింహున కందఁజేయుము. మఱల నీ విక్కడే తిరిగి రావలయును సుమా! రేపున్న నేనింట నుండను' అని యా ప్రణయపత్రిక నామె కొసంగెను.

గౌతమి దాని గ్రహించి చీరకొంగునఁ బదిలపఱచు కొనుచు 'నీ వెచటికిఁ బోవుదువు?' అని యడిగెను.

'నీకుఁ జెప్ప మఱచితిని. నేఁడు బాబాఖాన్ జన్మదిన మహోత్సవము గదా! మొన్న అతఁ డిచటికి వచ్చియుండి స్వయముగా నన్నాహ్వానించినాఁడు. కాఁబట్టి వాని గృహమునకుఁబోయి వేయి నిష్కములను గానుకగా నిచ్చి యభినందించి వచ్చెదను' అని హీరాసుందరి పలికినదో లేదో వెనువెంటనే గౌతమి గుండెలు బాదుకొనుచు 'ఇది యేమి యోచన! ఇది యేమి యోచన! ఖానుఁ డెక్కడ? నీవెక్కడ? హీరా! హరిణశాబక మెక్కడ? హర్యక్ష మెక్కడ? నీబుద్ధి పూర్తిఁ గఱచినదా? నీ వివేక మంతరించినకదా? అమ్మాయీ! హీరా! ఖానుఁడు రాక్షసుఁడు; నీవు రమణీమణివి. తప్పక

నీకుఁ గీడు కలుగును. నీవు ముంగి ... మున్ముం దాలవు.' అని తద్గ్రజమునకుఁ బలికెను.

అంతటకు హీరాసుందరి నిర్లక్ష్యముగా నవ్వుచు 'గౌతమీ! ఏమి పలికితివి? నేను గమనించినంత వఱకు ఖానునియందు మశ్చింత గాన్పింపలేదు. ఖానునకు వారతూల దెక్కడిది! ఖానునకు నిజముగ నాయెడ దురభిప్రాయమే యుండిన, తదట నా యింటివారు మాత్రము వాని నేవ రక్షించగలరు? అక్కా! నీకీ సంశయము నిరాధారము; భ్రమాత్మకము' అనెను.

గౌతమి మొండిపట్టుఁ బట్టి 'నాకు సంశయమును వలదు; నీవు పోవను వలదు. వానియింటికి నీ వేగుట నాకేమాత్రము గాని సమ్మతము కాదు' అని ఖండితముగాఁ బలికెను.

హీరా యామెమాటలకు మిట్టిమీ నై పడి 'గౌతమీ! నీకు ఏంమ్లా వచ్చినవని దప్పు, ఇంగితజ్ఞానము లేదు. నిరంకుశుఁడగు బాబాఖాన్ మన్నుచిత్తముతోడనే యుండిన ఆతఁడింతకాలము వేచియుండువాఁడు కాఁడు. ఆతని వైఖరిని నేను జక్కగా గ్రహించితిని; పరిశీలించితిని. వానికి నాపై వాత్సల్యమే కాని వీసమంతయేని వ్యామోహము లేదు' అని నచ్చఁ బలికెను.

గౌతమి : హీరా! నీకు మాయమర్మములు తెలియవు. వల్లనివన్నియు నీరనియుఁ దెల్లనివన్నియుఁ బాలనియుఁ దలంతువు. తొండముతోఁ దాకుచునే దంతావళము లాగుకొనును; పాము పడగతోఁ మూర్కొనుచునే కాటు వేయును. మునిముసినగవ్వుల తోడనే మాయావి ముంచివేయును. హీరా! నామాట వినుము. నీవు స్వయముగఁ బోయి

ఉపటంగా వించు ఘనకార్య మేమి గలదు? ఆ బహుమతు లను ఆ యుక్తిసందనములను, ఇచటనుండియే పంపవచ్చును.

గౌతమి హితభాషణములు హీరాసుందరిని యోచనాబ్ధి యందు ముంచివైచినవి. ఆం దామె యెన్నియో మునుకలు వైచి నది. ఎన్నియో భావతరంగములు మఱెన్నియో భావమౌక్తిక ములు, ఇంకెన్నియో భావరత్నములును ఆమెకందు లభించి నవి. కాని, బుద్ధి కర్మానుసారిణి గదా! ఆ యువతి కొక్క భావము క్షిప్రమే వచ్చినది. కానినాఁడు కఱ్ఱయే పామై కఱచు ననుట సత్యము. తీవ్రాలోచనమున హీరా బుద్ధి భ్రమించినది. ఆమె గౌతమిని చుఱచుఱఁ జూచుచు 'గౌతమీ! నీవు సంశ యాత్మవు. సంశయాత్ముఁ డిహపరముల రెంటి భ్రష్టుఁడగును' అనియెను.

'హీరా! చెట్టు చెడుకాలమునకుఁ గుక్కమూతిపిందెలు బుట్టును. అట్లే నీ కేదియో కీడు మూఁడనుండుటం జేసియే యిట్టి దుర్బుద్ధి పుట్టినది. వీథిఁ బోవు పెద్దమ్మకు బొట్టుఁ బెట్టి పేరంటమునకుఁ బిలిచి పీటవేయుచున్నావు. వినుము; నా మాట వినుము' అని గౌతమి యెంతయో బ్రతిమాలినది.

కాని యామెమాట లన్నియు హీరాసుందరి యెడ బూదిఁ బోసిన పన్నీ రయ్యెను; అంతయు బధిరశంఖారావ మైనది. 'అక్కా! గౌతమీ! ఖానుని జన్మదినమహోత్సవ మతివైభ వముగా జరుగ నున్నదట! నే నిచటికి వచ్చినప్పటి నుండియు బాబాఖాన్ నన్నతిగౌరవమునఁ గాంచుచున్నాఁడు. మహో త్సవమునకుఁ దప్పక వత్తునని వాగ్దాన మొనరించితిని. కాఁబట్టి

నేను పోక తప్పదు; నా కష్టమెప్పుడైన నీకు నాయనా' అని హీరాసుందరి ఖండితముగాఁ బలికెను.

గౌతమి నయనగోళము లశ్రుపూర్ణము లయ్యెను. చీర చెఱఁగుతో నామె కన్నులు తుడుచుకొనుచు 'హీరా! నేను దుర్భాగ్యురాలను. నా గ్రహచార మట్లున్నది. ఏమ్యాము నకు నేను వణఁకుచున్నాను' అని గద్గదికతో ననెను.

హీరా యామెను జేరి 'గౌతమీ! నీ కింత భ్రాంతి యెందుకు? ఇంత సందియ మెందుకు? పోయినట్లే పోయి నాలుగు గంటలలోఁ దిరిగి వత్తును. దిగులుపడకు; అడ్డు నిలువకు. నీవు మాత్రము కుమారసింహునకీ ప్రణయపత్రికను జేర్పుము. ఇప్పటికే పాలస్యమైనది. అతఁడు పత్రికకై యెదురుచూచుచుండును: నీవు ఒక్క క్షణములోఁ దిరిగి రమ్ము. సమయమునకు వచ్చి నీవా కన్ను వెంబడింపవచ్చును' అని చెప్పెను.

'సరిలే. ఇదియును గొంతకుఁగొంత మంచిదే. హీరా! ఒక్కమాట. నీ వెక్కడ నుండిన నేమి? నీడపగిది నిన్నంటి యుందును' అని గౌతమి కుమారసింహుని సదనమునకు బయలు దేఱెను.

ఆ కంఠోది కుమారసింహుని కడకు ఱెక్కలపై నెగిరిపోయి నట్లు పోయినది. సంపూర్ణముగా దృష్టిదోష ముండియు, నా సుదతీలలామ యా యంధకారమున నెట్లు మార్గముఁ బట్టి పోఁగలిగెనో ఆ పరమాత్మునకే యెఱుక! 'ఇంతలో హీరా సుందరి పోవునేమో! ఒక్క నిముసములో తిరిగిపోవలయును' అనుకొనుచు నామె కుమారసింహుని గృహమును జేరెను.'

కుమారసింహుఁడును సమయమున కింటియందే యుండెను. అతఁడు గౌతమిని గాంచి యుత్సాహించుచు 'గౌతమీ! హీరా నేమనినది?' అని ప్రశ్నించెను.

"ఏమనినది? ఈ పత్రిక నిచ్చి రమ్మనినది!"

"ఏమీ! ఏమి వ్రాసినది? నన్నుఁ గరుణించినదా?"

"ఏమో! నా కేమి తెలియును? ముందీకంకణముఁ గొనుము. కొనుకొని యెందులకు! ఇదిగో" అనుచు గౌతమి కొంగుననుండి కమ్మ నాతని కొసంగెను.

కుమారసింహుఁ డద్దానిని దబదబఁ దీసికొని విప్పి దీప కాంతులయం దిట్లు పఠించుకొనసాగెను.

చంద్రసూర్యుల సేవించు సరణిఁ గాక
కుముదినీ పద్మినుల కొండు కొలువు గలదె?
త్రికరణంబుల నీసేవఁ బ్రీతిఁ జేయ
వేచియున్నది, నీ దాసి, ప్రేమమూర్తి.

చదువఁజదువ నా యువకుని వదనారవిందము హర్షోత్ఫుల్లముగా నారంభించినది. మోహపారవశ్యమున నాతం డద్దానిని మఱిమఱి పఠించుకొనుచుండెను.

వాని కెఱుకపఱచకయే గౌతమి అంతలో నాచోటువాసి చనినది. ఒక్క క్షణమైన నామె యచట నిలిచినదికాదు. తిన్నఁగా నామె హీరాసుందరి నిలయముఁ జేరుకొనినది. 'హీరా! హీరా' అని పిలిచినదిగాని ప్రత్యుత్తరము రాలేదు. అంతకుముందే హీరాసుందరి పయనమైపోయినదని సేవకురా లవలన నామె తెలిసికొనినది.

ఆమెకు కంఠె గాఢాలింగనమిచ్చెను. కుడుగంభీరమగు భూధర శిఖరము శిరముపైఁ బడినంత బాధ యామెకుఁ గలిగినది. నేల కొరిగి పలుకక లోనె వెక్కిళ్లకు మూలుకులయ్యెను. 'అయ్యో! కొంపమునిగినది. పుంఖాలముగ కీర మూ కిరాతుల యుండలఁ దగులొన్నారక నగ్గరు. వాండు నరహంతకుఁడు; క్రూర కర్ముఁడు; కలియుగ రావణుఁడు. హీరా పట్టి అమాయక బాల! ఆమెను నేను రక్షింపవలెను. రక్షింపకున్న నాజన్మము నిరర్థకము. లోకము నన్ను దూషించును; సద్గురుస్వామి శాపో దకముల విడుచును. హీరాసుందరి నా సహోదరి. ఆమెకు మానభంగము కానున్నది; ప్రాణహాని కలుగనున్నది..... నేను చేయునది? కర్తవ్యము తోచదు.....ఇదుగో నే నిదె కుమారసింహుని కడకుఁ బయనగెత్తెదను. వ్యవధి లేదు' అని గౌతమి నెమకకొని చెంత హుటాహుటిఁ గుమారసింహుని సౌధమునకుఁ బోయినది.

'కుమారసింహా! కుమారసింహా! ఆవల సంతయుఁ జెప్పెదను: ముందు లేచిరమ్ము; ముందు లేచిరమ్ము. పలుకవేమి? ఇవాఁ డెక్కడకుఁ బోయితివి?' అని గౌతమి వాపోవసాగినది. ఎట్టి సడియు లేదు; కుమారసింహుఁ డింటనున్నట్లు లేదు. తలుపు తట్టినది; తలుపు చూచినది; తాళము వేసియున్నది. ఆమె హతాశయయ్యెను. పిడుగడచినట్లా సాధుశీల కూలఁబడినది. తల తిరుగుచున్నది. దేహమంతయు ముచ్చెమటలు పోసినవి.

'హాతవిధీ! ఎంత చేసితివి? నేనిప్పు డేమిచేయుదును? ఎక్కడనని కుమారసింహుని వెదకుదును? సద్గురుస్వామి కడకుఁ బయనగెత్తెదను. వేఱు మార్గములేదు' అని యామె

దిట్టగాని లేచి వడివడిగ సన్నదుసస్వామి చేరాఁ[ప్రేమాభిముఖుఁడై నడువ మొదలిడెను.

ఎట్లో నగరపరిసరములఁ జేరుకొనిరి. ఇఁక నక్షత్రస్వామి కుఁ గొంత దూరము మాత్రము లేదు. ప్రథమున నెదుర్కొనుచుండిన శ్రీధరుఁ డాతని కడ కరిగినవాఁడై 'తాతగారూ! కొంత వేగముగా ఇంటికిఁ బోవుదమా స్వామీ?' అని యడిగెను.

గౌతమి శ్రీధరునిఁ గాంచి చిన్నతనమునుండి పెంచిన పెద్దనాన్న సంతోషసంభరితస్వాంతుఁడై 'శ్రీధరా! సమయమునకుఁ గాపాడితివి. రమ్ము. నాకిఁక ముసలితనము. నిలుచుటకుఁ గూడ త్రాణము చాలదు. ఇంటికిఁ జేర్చెదను రమ్ము' అని యాతని వారల నగరమున జొచ్చెను.

ఆ భయంకరోదంతమును, తన యుద్యమమును గౌతమి శ్రీధరునకుఁ బూసఁగ్రుచ్చినట్లు మార్గమధ్యమున వినిపించి, ఆతనిఁ గర్తవ్యమున కుద్బోధించినది. సహజపిరికివాఁడును, సాధుశీలుఁడును నగు శ్రీధరుఁ డింక కర్తవ్యతా విమూఢుఁడై గజగజ వణఁక మొదలిడెను. తన సహోదరికిఁ గలుగనుండు మహోపద్రవమును శంకించి యాతఁడు మరింత దుఃఖ చేతస్కుఁ డయ్యెను. వాని యవస్థను గమనించిన గౌతమి 'శ్రీధరా! హీరా లేని జీవితము నీకు దుర్భరము; నీవు లేని హీరా బ్రతుకు దుస్సహము. నీ ప్రాణములను తృణప్రాయములుగా నెంచుము; హీరాను సంరక్షించుభారము నీపై నున్నది' అని వానిఁ బ్రబోధించుచుఁ జనుచుండినది.

ఇంతలో నెచ్చటనుండియో వచ్చుచుండిన కర్పూరసింహుండు వారిని జూచి 'నాతమీ! గ్రొత్తపోయి యెచ్చటనుండి వచ్చుచున్నారు?' అని హెచ్చరించుకొనెను. త్రోడనే నాతమికి బోవు ప్రాణములు తేచివచ్చి నట్లయ్యెను. హాలాగ్రముగ హతికినకు గవనిషులు లభించిన హర్షము కలిగెను. ఇంకేమి కావలయును? దైవ మనుకూలించినాఁడు, ఆకాం కర్పూరసింహుని కడకొకగంతు వైచి చేయుపట్టుకొని 'రమ్ము. ఇక్లై రమ్ము. సీతాసుందరి ప్రాణము పోవునట్లున్నది. ప్రాణము పోయిన ప్రాణమెందులకు? అంతయును చెప్పెదను రమ్ము' అని లాగుకొని పోవసాగినది.

కర్పూరసింహున కేమియు నర్థముకాలేదు. అతఁడామె ననుసరించెను.

ఆఱవ ప్రకరణము

ప్రసాదము

.....................కామాంధచిత్తుఁ
డెవ్వరి పొందుఁ గోరఁడు సేయఁడేమి గాఁడు?

—శ్రీనాథుని శివరాత్రిమాహాత్మ్యము.

హీరాకుమారి తెల్లనిపట్టు పుట్టమును ధరించినది. నుదుటఁ గస్తూరితిలకముఁ దిద్దుకొనినది. కనుదోయిఁ గంజనము ఘటించినది. చక్కని వగల చన్దోయిపై మేలికను జక్కఁబఱచినది. జాఱుజడలోఁ బూవులు ముడిచినది. పళ్ళెమునిండుగ ఫలపుష్పాదికములను పదిలపఱచుకొనినది. కాళ్ళ నందెలు ఘల్లుమనుచుండ నామె ఖానుని నికేతనమును జేరుకొనినది.

ఖానుఁడా జలజాక్షి రాక కెదురుచూచుచు ద్వారసీమందే నిరీక్షించుచుండెను. హీరాసుందరి యాగమనమున వాని హృదయ మానందకలికలు పొంగి పొఱలినవి. వాని వదనము వికసించినది. కాఱుమబ్బుల నిరసించు గడ్డము వలన గాంచకశోభ నొందు ఖానునిముఖము మందహాసాంచితకాంతులఁ దేజరిల్లెను. 'హీరా! స్వాగతము. సుస్వాగతము.' అని సాదరుఁ డామోహనాంగి నాహ్వానించెను.

'శాబాస్! నారాక యాలస్యమైనది కాఁబోలు' అని హీరాసుందరి సస్మితాననమునఁ బలికెను.

'అయిన నేమి? అతిథులెందఱో వచ్చిరి; అభినందించి పోయిరి. కాని నీవొసఁగునంతటి సంతోషము వారీయఁజాల

నై క. లోనికేగవమ్మా.' అని భానుడు దారిచూపెను. హీరా వాని ననుసరించెను.

వారు కన్యాంతఃపురములను గడచి చనుచుండిరి. అంగణము లను దాటిపోవుచుండిరి. వసారములను దాటి నడచుచుండిరి. ఆసౌధ మతిరమణీయమైనది; అది విలాసహార్మ్యము. నిలువుటద్ద ముల దిగదిగలతోడను, దీపకాంతుల తళతళలతోడను, నక్షత్ర పుంజాలము నేత్రోత్సవ మొనరించు చుండినది. హేమ కార్యాంచితములును, నవరత్న ఖచితములు నగు స్తంభములు తళుకుతళుకు దీపకాంతులను విరజిమ్ముచు కనులకు మిఱు మిట్లు గొలుపుచుండినవి. మనోహర ప్రకృతి ఫలకములును, ప్రముఖ చిత్రపటములును, కుడ్యములనలంకరించి యుండినవి. చిత్రాంబరాన్వితములైనట్టి రత్నకంబళము భూమినాచ్ఛా దించియుండెను. హంసతూలికాతల్పములు, చాందినీ పర్యంక ములు, చిత్రాసనములు, విచిత్రపీఠములు, వింతను సంఘటిం చుచు నందముగ నమరియుండినవి. ఒకయెడ మాణిక్యతల్పముపై వజ్రాల పళ్ళెరములలో రసాలదాడిమీ కదళీ ఫలాదులుండెను. దాని ప్రక్క నేకాంతపీఠముపై మధురపానీయములు పాత్రల నింపబడి యుండినవి. దాని వెంబడి మేజామీఁద మల్లె మొల్ల జాజి సంపెంగి పూదండలుండినవి.

ఆలలితకళావైభవమునకు, ఆసౌభాగ్య విలాస రామణీ యకతకు, హీరాసుందరి తన్నుదాను మఱచిపోయినది; తన కన్నులను తాను నమ్మజాలక పోయెను. ఆమె యాశ్చర్య రసావిష్టయయ్యెను; విభ్రమాత్మయైనది. ఇది స్వర్గరాజ్యమా? లేక వైకుంఠ ధామమా? బైరాంఖానుఁ డెంతటి భాగ్యవం

పోయెను! భానుఁడు వైభవోపేంద్రుఁడుగా నున్నాఁడు.' అని హీరాసుందరి యబ్బుర పడుచుండినది.

భానుఁడు సుందరాంగిఁ గాంచి 'హీరా! మనస్సునకు మాత్రము నా దైశ్వర్యమును నీకిపుడు చూపుచున్నాను. నాభాగ్య సంపదలు; నా ధనరాసు లగణ్యములు' అని మందస్మితముఖుఁడై పలికెను.

'బాబాజీ! అఖండమగు నీభాగ్యమును గూర్చి నేనింతకు ముందే విని యుంటిని, కాని నీ సిరి యింతయనంతమని నేనుకల నైన నెంచలేను' అని హీరాసుందరి వానిఁ బ్రస్తుతించినది.

'అసమానమగు నాభాగ్య మంతటితో సమానమగు మకుటమును జేయించి నాభాగధేయమగు నిన్నలంకరింపవల యునని నాయభిమతము.' అని భానుఁడు నవ్వెను.

హీరాసుందరి వానిపలుకుల నాలకించి 'వలదు; వలదు. ఆభారము నాతలను వ్రయ్యలొనరించును; నన్నుఁ గ్రుంగఁ జేయును' అని పకాలున నవ్వినది.

భానుఁడు : హీరా! కూర్చుండుము. ఈపట్టు పఱుపు పైఁ గూర్చుండెదవా? లేక యీ హంసతూలికాతల్పముపైఁ నాసీన వౌదువా? లేక యీ నవరత్న ఖచితాసనము నలంకరింతువా?

'ఎక్కడనైన నేమి? అని పలుకుచు నా పెక్కులాడి ప్రక్కనుండు పీఠముపైఁ గూర్చుండి వెంటఁ గొనివచ్చిన పళ్ళెమును ఎదుట నుండు మణితల్పమున నుంచి 'బాబాజీ!

నేఁడు సుదినము. ఇది నీ జన్మదినము కదా! ఇదిగో! ఈ బహుమానమును స్వీకరించి నాకు ముదముఁ గూర్పుము. సర్వేశ్వరుఁ డిట్టి జన్మదినమహోత్సవములను శతాధికముగా బాజీ కనుగ్రహించు చుండుఁగాక' అని యాశీర్వదించెను.

భానుఁ డాపారితోషికమును గ్రహించుచు 'హీరా! చాల సంతోషమైనది. ఇందఱు సుందరు లున్నారు గాని, వారి లొక్కరికైన నీకుండు వినయవిధేయతలు, ఆదరాభిమానములు, ఎక్కడివి? అంతియే కాదు; నీ యందచందములు, నీ తళుకుబెళుకులు, నీ తెలివితేటలు మఱెవరి కున్నవి?' అని ప్రశస్తివాక్యము లాడెను.

హీరాసుందరి ప్రీతావతియై 'బాజీ! నీకు నాయెడఁగల యనురాగమును, వాత్సల్యమును నిన్నట్లు పలికించుచున్నవి. కాని వేఱు గాదు' అనెను.

భానుఁ డా తలోదరి యెదుటఁ బీఠముపై నాసీనుఁడగుచు 'హీరా! అట్లుగాదు, నామాట నిజము. ఒక్కనిముసము నీ మోమును జూచినఁ జంద్రుఁ డేటికి కనిపించును? ఒక్కక్షణము నీ కనులఁ గాంచిన కమలము లేటికని తోఁచును. ఒక్కపరి నీ నునుఁజెక్కులఁ గనిన నద్దము లేటికని తప్పును. ఇంత యేల? నీవు లేని జన్మమే వ్యర్థమని తోఁచును' అని బాజీరాజుఁ బలికెను.

హీరాసుందరికిఁ గొంతకుఁ గొంత భానుని పలుకు లర్థమైనవి. కాని యామె తన చెవులనే నమ్మఁజాలక 'బాజీ! అప్పను. తఱచు తండ్రులు తనయులతో నీవిధముగనే పలుకు చుందురు' అనెను.

భానుఁడు : హీరా! ఏ కలము చేఁతు నా కలము చేఁతు. స్త్రీవారి మన స్సెల్ల నెఱుఁగను! నా మాటలు పిచ్చిమాటలుగా కన్న నది నా మనస్సులో మాయను. హీరాసుందరీ! నిన్నుఁ దలఁచు కొనిన నాకుఁ గొంపగూఁడఁ గష్టమునకాంక్ష లూఁడును. నిన్ను భావించిన నా మేను నిలువెల్లఁ బులకరించును. నీ మాట వినిన సంతోషించెదను.

భానుని మత్తించెడి హీరాసుందరి కిప్పుడు బాగుగాఁ దెలిసి నది. ఆమె కేమియుఁ దోఁచక నిల్చెను. మాటలాడ్డని తెలియక కొంతసేపు ఊరకుండెను. భానుఁ డది తెలియక తాను భానుని యెడఁ జేసిన వంచనల నామె ప్రత్యక్షముగాఁ జూచినది. నాలికఁ దడఁబడఁగ నా తప్పొనర్చితి నని వణఁకఁదొడఁగినది. 'బాబా! నాయట్టి రమణీమణులు నీ కెందఱో కలరు. మదనావేశ శిరోరత్నము లగు వారి ప్రాభవ్యావస్థ్యములకు నివాళియెత్తుటకైన నా రూపము చాలదు' అని హీరా పలికి నిలువఁబడెను.

ఆ మాటల నాలకించి భానుఁడు కామోద్రేకపారవశ్యమునఁ నిలిచి మేజామీఁదనుండి హీరాసుందరికరగ్రహణమునకుఁ బ్రయత్నించుచు 'హీరా! పొరఁబడుచున్నావు; ఆ మాట ననకుము. నీ సౌందర్య మప్రతిమానము. నీ లావణ్య మలౌకికము. ఎందఱు మదవతులు నా కుండియు నేమి ప్రయోజనము! కమల కల్హార కుముదాకరములై యుండియు, ఒక్క పరమహంస సంచరింపకుండినఁ గాసారమునకు శోభ యెక్కడిది? ముండ్లచెట్లెన్ని యున్న నేమి! ఒక్క మందారమహీజముతో సాటి యగునా? తళుకుబెళుకు రాళ్ళు తట్టెడుండిన నేమి? ఒక్క జీవరత్నమున కెనయగునా?' అని చాతుర్యముగాఁ బలికెను.

హీరా : శాబాజీ! ఇంతటి పరాభవము నా కిచటఁ గలుగు నని ముందే తెలిసియుండిన, నే నిచటికి వచ్చియుండెడి దాననే కాను. నాదియే బుద్ధి లోపము.

ఖానుఁడు : హీరా! అట్లనకుము. నా భాగ్య మనన్య సామాన్యం జేసినదే. మదన సామ్రాజ్యలక్ష్మివి నీవు నా యింట నేఁడు సాక్షాత్కరించితివి. కమలాక్షీ! ఏనాటికైన మన యాత్మ లొక్కటి కాకపో వని నమ్మియుంటిని. ఎప్పటికైన నన్ను నీవు గణింపకమాన వని విశ్వసించి యుంటిని. కాఁగా నా కోరిక లన్నియు రిత్త కావలసిన దేనా?

హీరా : శాబాజీ! పాలు బోసి పెంచి పీఁక నులుముదువా? నాటి, నీరుపోసి, నఱుకుదువా? పెంచి, పోషించి, పడఁగొట్టుదువా? శాబాజీ! నేను తండ్రి లేని బిడ్డ నైన నాఁటనుండి నీవే నాకుఁ బోషకుఁడవై, రక్షకుఁడవై యున్నాఁడవు. అట్టి నీ వొక్క పెట్టున కుమార్గమునకుఁ దిరిగి నన్నుఁ గుత్సితవృత్తులకు దింపుట ధర్మమా?

ఖానుఁడు : హీరా! నీబోధల నాలకించుటకుఁగాని, నీ సంశయములను దీర్చుటకుఁ గాని నిన్నిచటికి రప్పింపలేదు. తెలియుము : నాకు నీపైఁ గల యభిమానము ఘన మగుటం జేసియే నీ కింత తెలుప వలసివచ్చినది. పట్టిన పట్టు వదలని దిట్టరి నౌటఁబట్టియే నీ కింతగా బోధింప నమకట్టితిని. వృద్ధ నాయకునిచేతి పూబంతి వౌటవలననే నిన్నింతగాఁ బ్రార్థింప నెంచితిని. ఇప్పటికిని నీవు నన్ను నిరాకరించితివా, మఱి నన్నేమి చేయుమందువు. బలాత్కారమే నాకు శరణ్యము.

హీరా : శాబాష్! నీవు మొగలుసామ్రాజ్యాధినాథునకు తగినకొడుకవు. నీబుద్ధిబల విశేషమున నక్బరుసార్వభౌముఁడు నిర్విచారమనస్కుఁడై నిరుపద్రవముగాఁ బాలింపఁ గలుగు చున్నాఁడు. నీవంటి కొడుకే కారణముగా నా చక్రవర్తి విశాల సామ్రాజ్య మందుఁ గామినీబాలవృద్ధు లానందము మోదవారాశిఁ దేలుచున్నారు. మఱి నీకేమని విన్నవింతును. కంచెయే చేను మేసిన కాపేమి సేయఁగలఁడు? ఈ దురభిప్రాయమును మాను మనియే నా మనవి.

ఆ మాటలకు ఖానుఁడు కాలరుద్రాకారమును వహించి యుగ్రుఁడై పునచ్చి 'హీరా! నీకుఁ గాలము దాఁపురించినది. ఖానుఁడనిన నెవఁడో ఖానుని ప్రతాపపౌరుషాదులనిన నెట్టివో నీకుఁ దెలియును. నెయ్యమునకు వచ్చిన ఖానుఁడు గొంతు కోసి యిచ్చును; కయ్యమునకు వచ్చిన ఆఖానుఁడే కుత్తుకను ఖండించును. ఈ సంగతిని తెలియుము. హీరా! ఈఖానుఁడు నిరంకుశ వర్తనుఁడు. వానిఁ బ్రశ్నించు శక్తి యీ ప్రపంచమున నెవ్వరికిని లేదు. నామాట వింటివా, బ్రతుకుదువు. వినవా వినాశవాహినిఁ బడుదువు.' అని గర్జించెను.

వానిమాటల కావరాగ్రహ మంత్రనిరుద్ధభుజంగము లీల నిశ్వసించుచు 'ద్రోహీ! దుష్టాత్మా! కలుషకర్ముఁడా! అక్బరుపాదుషా ధర్మమూర్తి; న్యాయదక్షుఁడు. నీదురాగతములు వాని చెవిఁ బడిన, నీమదమూఱును. నిట్టనిలువున నీవు నీఱౌదువు. నీవు మండూకస్వర ఫణివని యిప్పుడు బయటఁ బడినది. నీవు తడిగుడ్డల గొంతులు గోయు క్రూరాత్ముఁడ వనుట యిప్పుడు తెల్లమైనది. మానవతుల దీనదుఃఖాలాపము

లను వాయుతరంగములు మోసికొనిపోయి ఆర్తత్రాణపరాయణుల కర్ణరంధ్రములఁ జేర్పకమానవు. మానినీ మానాపహారకులు మహానరకముఁ గూలకమానరు. ఊపిరితో నుండఁ దలంతువా, నలుగురిలోఁ దలయెత్తుకొని తిరుగ నెంతువా, యీచెడుబుద్ధికిఁ దిలోదకములనిమ్ము' అని కఠినముగా మందలించెను.

ఆదారుణోక్తులు కామునిపట్లఁ దప్తతైలమున శీతలాంబుకణములు చిలుకరించి నట్లయ్యెను. అతఁడు కాలకరాళరూపమును దాల్చి 'నన్నుబెదరింతువా? నన్ను భయపెట్టుదువా? అక్కఱుపామువాఁడు కదా, అఖిలలోకాధీశుఁ డా పరాత్పరుఁడే దిగివచ్చినను నన్నుఁ బ్రతిఘటించి నాయుద్యమమున కడ్డుతగులుటకు గుండెలుండవు. సాదుకేఁగిన తల పాలమునఁగాని నిలువదు. హీరా! అజన్మ మీబైరాంఖానుఁ డపజయమెట్టిదో యెఱుఁగఁడు. నాకుఁ బ్రత్యర్థి యింతవఱకు లేఁడు; ఇఁక నుండఁబోఁడు. నాయభిమతమున కన్యథా జరుగదు... ఏదీ! ఒక్కసారి చెప్పుము. కాదనవు గదా?' అని హీరాసుందరిని డాసి యామెపాణిని బరిగ్రహింప నుద్యమించెను.

అసహాయురాలగు నామె కేమియుఁ దోఁచినది కాదు. ఏదియో ప్రబలాఘాత మామె శిరస్సుపైఁ దగిలి నట్లయ్యెను. ఆమెమనస్సు మొద్దువాఱినది. ప్రవాతకదళిక కరణి యామె వడఁక సాఁగినది. కాఁడ గిల్లిన కుసుమమువలె నా కోమలి క్రిందఁ బడినది. కురులయందలి విరులు చెల్లాచెదరైనవి. గాజువాతి కూలియున్న కలువలచెలికాని వలె నుండు నా చెలిఁ

చేరి ఖానుఁడు మోకరించి మైత్ర్యుపహారము సమర్పించుచు 'హీరా! నిజముగా నీయెడ నే నపరాధి నయితిని. నిన్ను నేను బాలబ్రమించితిని. నిన్ను రత్నాభరణముల దిగవైచు దును. నీ పాదాక్రాంతుఁడ నైతి ననుకొనుము. నన్నుంచుమా' అని బ్రతిమాలుచుండెను.

హీరాకుమారికి కించుక ప్రజ్ఞ కలిగినది. మనోవేదన నోర్వఁ జాలక 'అమ్మా' అని యొకసారి తిరిగిల్లినది. ముచ్చెమట లతో నా మనుజ పిశాచునిచేతఁ బడియున్న ముంగు రులఁ బొలయించుచున్నదై ఖానుఁ డామె వదనసుధారసపాన మత్తుఁడై యుండ 'దుర్మార్గుఁడా! ఉమ్మ! నీకుఁ గాలము మూఁడినది' అని ఘనఘనారావమునఁ గర్జించుచుఁ గుమార సింహుఁ డచటఁ బ్రత్యక్షమై నిలిచెను.

కుమారసింహుఁడు క్రోధతామ్రాక్షుఁడై యుండెను. ప్రచండ మగు చంద్రహాస మాతని దక్షిణహస్తమున దసిక మెఱయుచుండినది. ఆతనివెంట శ్రీధరుఁడుకూడ నుండెను. వారిఁ గాంచి ఖానుఁడు నిర్విణ్ణుఁడయ్యెను. కాని యంతలో నాత్మఁ జిక్కఁబట్టి నిలిచి 'నా యింటఁ జోరుల రీతి జొరఁబడి నన్ను నిరోధించుటకు మీ కధికార మున్నదిగా? ప్రాణములపై నాశ యున్నదా, వచ్చిన దారిఁ దిరిగి పొండు' అని బెదరించెను.

ఆ మాటలకుఁ గుమారసింహుఁడు మహోగ్రుఁడై ముం దుకు వచ్చి 'ఒక్కక్షణములో నీగౌరవము గంగపాలైనది. ఒక్కనిముసములో నీ ప్రతిష్ఠ మన్నఁ గలిసినది. మానవతులఁ గాఱింప సమకట్టిన నిన్నేమిచేసిన దోషముండును?' అని

తూలనాడెను. శ్రీధరుఁడును యూరకుండు తెంపుకని చెగఁబడి 'వీఁడు మాయమాటలతో నాకు మత్తుమందుఁ బెట్టినాఁడు; నాకన్నుల దుమ్ముకొట్టినాఁడు. నేను వీని మాట వినకున్న నాకు మఱి గతి లేదని భయపెట్టినాఁడు! నా సోదరి హీరా సుందరి తన్నుఁ దప్పక వరించునట్లుఁ జేయుమని నన్ను శాధించినాడు. కుమారసింహా! ఈ రాక్షసుని గూలఁద్రోయుము. నీకుఁ బుణ్యముండును' అని కోపకలుషితస్వరమునఁ బలికెను.

వారి మాటలకు బైరాంఖానుఁడు కాలాంతకుని భంగి ఘోషిల్లసాగెను. క్రోధాగ్ని విస్ఫులింగములు వాని నయన గోళముల నుండి వెలువడి వారిని భస్మమొనరింప గమకించుచుండెను. 'ఏమీ! ముందు వచ్చిన చెవులకన్న వెనుక వచ్చిన కొమ్ములువాఁడి యైనటున్నవి! ఇఁక నొక్క పలుకైనఁ బలికితిరా, మిమ్ములఁ జీల్చి చెండాడెదను. పొండు. నోరు మూసికొని వచ్చిన వారు వచ్చినట్లు నెత్తిన గుడ్డ వేసికొని పొండు' అని ఖానుఁడు గద్దించెను.

కుమారసింహుఁడు వాని భీకర భాషణములను లెక్కకుఁ గొనక 'ఓరీ! క్షుద్రాధమా! ఏమి ప్రేలుచున్నావు? నీ వొక భద్రమానవుఁడ వనియు, నీ వొక న్యాయదక్షుఁడ వనియు, నింతకాలముగా నెంచుచుంటిని. నీవు నీచుఁడవు, కుటిలుఁడవు అని యిప్పుడు తెల్లమైనది. విశేషాదరమున నొంటరిగ నీ యింటికివచ్చిన మానవతిని—నిన్నుఁ దండ్రికిమాఱుఁ దండ్రిగా నెంచి దీవింప వచ్చిన దివ్యాంగనను జెఱఁబట్టు నంతటి ధీమసము నీకున్నదిగా! నీవు వంచకుఁడవు; 'దుర్మార్గుఁడవు.

ఎంతటి ఘోరకృత్యమునకైన నీవు వెనుదీయవు. మానమును జూఱగొనను నుండు నీ వీ తరుణిప్రాణములఁ దీయుటకుఁగూడ వెఱతువా ?' అని దూషించెను.

భీషణము లగు వాని భాషణములు ఖానునకు హృదయ విదారకము లయ్యెను. కనుమూసి తెఱచునంతలో నాతఁడు చరాలున నొఱనుండు కరవాలము నూడఁబెఱికి కరికిలంఘించు కంఠీరవముపగిది కుమారసింహుని మార్కొనెను. ఆ యువక వీరుఁడును వెనుకంజ వేయక ముందుకుఱికి ఖానునిఁ దలపడెను.

ఇప్పుడు వారిరువురుఁ బోర సమకట్టిరి. కుమారసింహుని కుత్తుక నుత్తరించినచో, హీరాసుందరి తప్పిబయటఁ బడద నియు, ఆసంఘటన యొక రహస్యముగా నిలిచిపోవు ననియు ఖానుఁడు తీవ్రాతితీవ్రములగు ప్రహారములచేఁ గుమారసింహునిఁ గొట్టుచుండెను. క్రూరకర్ముండగు ఖానుఁ డసువులఁ బాసినఁగాని హీరాసుందరికి బంధవిమోచనము కలుగదను తెంపునఁ గుమారసింహుఁ డప్రతిహతములగు ప్రహారములతో ఖానునిఁ దాఁకుచుండెను. పరస్పర జయాభిలాషులై హోరాహోరిగఁ బోరాడుచుండిరి. వారి పాద సంఘట్టనముల ధాత్రీతలము గ్రక్కదలుచుండినది; వారి హుంకారములు ప్రతిధ్వను లీనుచుండినవి.

శ్రీధరుఁ డంతలో హీరానుజేరి యామెకు శీతలోపచారములొనరింప మొదలిడెను. 'హీరా ! అక్కా! హీరా! నేను శ్రీధరుఁడను. దిగులు పడకుము. కుమారసింహుఁడు ఖానునిఁ జంపుచున్నాఁడు పోవుదము లెమ్ము' అని యాతఁడు ధైర్యముఁ

చెప్పుచుండెను. ప్రాభాత వాతపోతముల కించుక వికసించు కమలములవలె, శ్రీధరుని యనునయాలాపములకు హీరా కుమారి యరమోడ్పులుగాఁ గన్నులు దెఱచి 'శ్రీధరా! నీవా! భానుఁడు వచ్చినాఁడా ? ఎంత సంతోషము! ' అని తేఱు కొనుచుఁ బలికినది.

హీరాసుందరికిఁ గొంత ప్రజ్ఞ కలుగుచున్నందులకు శ్రీధరుఁ డానందభరితుఁ డగుచు 'సోదరీ! హీరా! అదిగో నాటకము! కుమారసింహుఁడు భాను నెట్లఁ గవయు చున్నాఁడో, అటుఁ జూడుము! చూచుచున్నావా ?' అని పలి కెను. అన్యమనస్కయగు నావార్త హీరాసుందరికి బల వర్ధక మాయెను. శ్రీధరుని హస్తావలంబనమున నామెకూర్చుండి నాట్యక్రమమును గాంచి 'హా' యని యొకల సొమ్మసిల్లెను. శ్రీధరుఁడును ఆపోరాటమునుఁ గాంచి 'అయ్యో' అని నిలిచిన వాఁడు నిలిచినట్లే యూఁగిసలఁబడెను.

ఆ ద్వంద్వయుద్ధ మెట్లున్నది? ఆకటా! మా కలమూఁద కున్నది. మాకు వణఁకు పుట్టుచున్నది. కుమారసింహుఁడు క్రిందఁ బడినాఁడు. వానివక్షోభాగముపై భానుఁడు కాలూని నిలిచి కంఠమును నఱకుటకై కరవాలమును పైకెత్తి హుంకార మొనరించుచున్నాఁడు. అబ్బ! ఆనవమోహనా కారుఁడు, చిరపరిచితుఁడు, కుమారసింహుని గతిని గాంచి మా కన్నులు పచ్చఁగాఁ బోయినవి. మేమిఁక వ్రాయఁ జాలము? అయ్యో! మనకాత డాప్తమిత్రుఁడుకదా! ఆతఁడ స్తమింప వలసిన వాఁడేనా!

ఏడవ ప్రకరణము

శరణాగతి

.............................వా
రణాగ్రంబు మృత్యుసంచారణ పర్యంతంబు......

—నాచన సోమన.

ఆగ్రానగరమునఁ బ్రసిద్ధము లగు క్షత్రియకుటుంబము లెన్నియో కలవు. అందు హరిదాసు సంసారము వైష్ణవ సంప్రదాయసంపన్న మైనది. అతని జనకుఁడు దామోదరసింగు బాబరు చక్రవర్తి కొలువునఁ గొత్వాలు పదవియం దుండి న్యాయపాలనమునకుఁ ఖ్యాతిఁ గని పేరుగా నుండినాఁడు. అతఁడు వార్ధక్యమున నుద్యోగమును నిర్వహింపఁ జాలమిం జేసి, హుమాయూనుపాదుషా హరిదాసు నందులకు నియమించెను. ఇంతలోఁ గాలవిపర్యయమున హుమాయూను రాజ్యమును గోల్పోయి దేశభ్రష్టుఁ డయ్యెను. రాజభక్తిసమోపేతుఁ డగు హరిదాసును సంసారమును వెంటబెట్టుకొని సార్వభౌము నితో నజ్ఞాతవాసమును గడపెను.

అప్పుడు హుమాయూనునకు ఉమరుకోటలోఁ దలఁదాచు కొన వలసివచ్చినది. రాణాప్రసా దను రాజపుత్రుఁ డచట రాజ్యము చేయుచుండెను. అతనితో హరిదాసున కంతకుఁ బూర్వము నుండియే పరిచయ ముండినది. 'సకలైశ్వర్యసంపన్నుఁడగు హుమాయూనుసార్వభౌముఁడు రాజ్యచ్యుతుఁడై నీపంచఁ జేరియున్నాఁడు. అతిథి సత్కారము భారతీయుల

ధర్మము. నీవు వాని కభయమిమ్ము' అని హరిదాసు వానితోఁ బ్రస్తావించెను.

సహజౌదార్య సంపన్నుఁడయ్యును రాణాప్రసాదించుక సంశయించెను. 'కన్నుపోవునంత కాటుక నాకెందుకు? ప్రబల శత్రుపరివృతుఁడగు హుమాయూనునకు నేనాశ్రయ మిచ్చినఁ గొఱివితోఁదలఁగోకికొనిన యట్లగును,' అని యాతఁ డనెను. హరిదా సంతటితో విడువక 'మనము రసపుత్రులము కామా! మనకుఁ బిఱికితనం డెక్కడిది? బ్రహ్మాండమంతయు నొక్కపెట్టునఁ దలపైఁ బడనున్న నేమాయె! క్షత్రియుఁడగు వాఁడు శరణాగతరక్షణభారము నతిసులభముగా వహించును. స్వధర్మనిర్వాహణము నెట్టియిక్కట్టులఁ గాని నాతఁడు లెక్కింపఁడు ప్రసాద్! నేను పెద్దవాఁడను; అనుభవజ్ఞుఁడను, నామాట వినుము. హుమాయూను చక్రవర్తి ధర్మపత్ని హమీదా రాణికి నవమాసమును నిండియున్నవి. ఆమెకుఁ గన ప్రొద్దులు సమీపించినవి. ఇట్టి కష్టకాలమున నీవు కాదనిన మఱి వారికి శరణ్యా మెక్కడిది?' అని ప్రబోధించెను.

హరిదాసుని రాజభక్తి రాణాప్రసాదునకు విభ్రమాశ్చర్యములఁ గొల్పెను. వెంటనే యాతఁ డందులకు సమ్మతించెను. నాటినుండి హుమాయూనునకు ఒక్క రాజ్యము లేదనితప్ప, సకల సౌఖ్యములు సమకూరి యుండినవి. హమీదారాణియు శుభముహూర్తమున భాగ్యశాలియగు కుమారుని ప్రసవించినది. పుత్ర జన్మోత్సవముఁ గావించుటకు హుమాయూను నిర్ధనుఁడైయుండెను. దానధర్మములకు వినియోగించుటకుఁ

గాని, సుహృన్మిత్రులఁ జన్పుటకుఁ గాని, వానికడఁ జిల్లిగవ్వ యైన లేకుండినది. 'నాకుమారుఁడు లోకోత్తరుఁ డని నా యంతరాత్మ పలుకుచున్నది. పండుగఁ జేసికొనుటకుఁ జేతి కాసైన లేకున్న దేమిసేయుదును?' అని చింతించు హుమా యూనును జూచి హరిదాసు 'నాస్వామీ! కలిమిలేములు కావడికుండలు. నిన్నటి స్వామి నేఁడు సేవకుఁడగును; నేఁటి సేవకుఁడు రేపు స్వామి యగును. ధనము మనకు దాసురాలు గాని, మనము ధనమునకు దాసులము కాము. ఈ రహస్య మును దెలిసికొంటిమా, సౌఖ్యము మనయింటి దాసియై పిలిచినఁ బలుకుచుండును' అని యనునయించెను.

హరిదాసు మిత్రవాత్సల్యమునకు హుమాయూను హర్షో త్ఫుల్ల నేత్రుఁడై యానందబాష్పము లురల 'హరిదాసా! నీమాట సత్యము. కాని నేఁడు నాజీవితమునందుఁ బర్వదినము. నాకడఁ గొంత కస్తూరి కలదు దీనిని సహచర బృందమునకుఁ బంచిపెట్టెదను. ఈ మృగమదామోదము పగిది నాతనయుని యశఃకీర్తులు దశదిశలఁ బ్రసరించుఁ గాక!' అని పలికెను.

హుమాయూనుని యభిమత మీడేఱినది. ఆ పసిపాపకు 'అక్బరు' అని నామకరణ మొనరించిరి. ఆతఁడే మన కథా నాయకుఁడు.

హుమాయూనునకు రాజ్యభ్రంశ మొనరించి ఢిల్లీరాజ్యా ధినాధులై యుండిన సూర్ వంశజులు షీర్ షాహాయును, వానికుమారుఁడు సలీంషాహాయును శత్రుశేషము నంతమొం దించు తలంపున హుమాయూనుని గాలించుచుండిరి. కాని

సాహసపాత్రము మహాపాత్రము వాసియునికి సూరీవంశజులకుఁ దెలియుచుండినది. హుమాయూను ప్రభువై యుండినప్పు డాతని ప్రభుత్వమునందుండిన సర్దారులెందఱో యిప్పుడు సూరీవంశజుల కొలువు సేయుచుండిరి. కాని ప్రభుసేవాపరాయణుండై యున్న హరిదాసు నెత్తుటకు మనస్కరింపని హరిదాసువలెనే యుండువారెందరు? మీర్‌షాహా, సలీంషాహాల మనస్సుల కెక్కుడైన స్వార్థపరులు పెక్కురు హుమాయూనుని బంధించుకొని వచ్చుభారమును వహించిరి.

ఇందులకై వారెన్నియో పన్నాగములఁ బన్నిరి; ఎన్నియో ప్రయత్నములు గావించిరి. ఎన్నియో యెత్తు లెత్తిరి. కాని హుమాయూను పుత్రుని జన్మవేళావిశేషమున వారు విఫలారంభు లగుచుండిరి. ఉమర్‌కోట ప్రాంతముల నొకనాఁడు హరిదాసు అక్బరును జంకఁ బెట్టుకొని యాడించుచుండెను. అప్పు డెచటనుండియో యిరువురు మహమ్మదీయ వీరులదుమించి యాబిడ్డ నిమ్మని యాతని గద్దించిరి. వారి యాగడమున కేమియు హరిదాసునకుఁ దెలిసినది. వారి యాజ్ఞావచనములు వాని హృదయమును జించి పాతాళములోనికి దించినవి. స్వామిభక్తిసమన్వితుఁడును, శౌర్యవంతుండును నగు హరిదాసు నిరుపమ విహార మొనరించి యా మహమ్మదీయుల నిద్దఱను మృత్యునెచ్చెలిఁ గలిపెను. కాని, సాహసపదమున హరిదాసునిదక్షిణ హస్తము బాహుమూలమునఁ దెగి క్రిందఁ బడినది. కాని, దానిని వీరోత్తముఁడు, ఆ ప్రభుభక్తిపరాయణుఁ డింతమాత్రమైన గణించిన వాఁడు కాఁడు. ఇంక నాతఁ డచట నిలువక నెత్తుటఁ దొప్ప దోఁగుచు, రుధిరసిక్తాంగుఁడగు బాలకుని భుజముల నెక్కించుచు

కొని హుమాయూను సన్నిధిఁ జేరెను. కరసంతయు నాలకిం చిన హుమాయూను సర్వోత్సుకతకు వందనము లర్పించి హరిదాసుని స్వామిభక్తికి వాని నభినందించి 'హరిదాసా! నేనిప్పుడు దరిద్రుఁడను. నా అక్కఱ మొగలుపాదుషా కావ లయునే గాని నీ ఋణమును తీర్చుకొనఁగలను' అని కృత జ్ఞతా సూచకముగ వాని నుపచరించెను.

ఉమర్కోటయందుండు హుమాయూను పెద్దకాలము నిలిచి యుండియు, నష్టసింహాసన లక్ష్మికై యాలోచించు ప్రయ త్నమొకింతయైన ఫలోదయము గాంచలేదు. దానం జేసి యాతఁడు హరిదాసుతో 'మిత్రవరా! ఇఁక నేనిచట నుం డుట కిచ్చగించను. ఇచట నాకుఁ గార్యసిద్ధి యగునట్లు లేదు. నీవు నన్ను వెంబడింపకుము. రాణాప్రసాద్ రాజ్యము సుభిక్ష ముగానున్నది; రాజును నీకు మిత్రుఁడు. నీకిచట హాయిగా నుండును. భగవదనుగ్రహమున నెప్పుడైన నాకు రాజ్యము లభించినచో నీకు వార్త నంపి నిన్నుఁ బిలిపించుకొందును.' అని చెప్పిపోయెను. హరిదాసుఁడు వికలాంగుఁడు కనుకఁ జేయునది లేక ఉమర్కోటయందే నిలువక తప్పినది కాదు.

కాలచక్రమును గడువేగముగాఁ బరిభ్రమించినది. పూర్వ పుణ్యాతిశయము పురుషప్రయత్నముతో మేళవించినది. హుమాయూను మరల ఢిల్లీసింహాసనము నలంకరించినాఁడు. కాని కలిమి వచ్చినను వానికిఁ గన్నులు మసగలేదు. కొంచె మేని కాలవిలంబన మొనరింపక సార్వభౌముఁడు హరిదాసును రావించుకొనెను. హరిదాసు సకుటుంబముగా సార్వభౌముని సందర్శనమునకు వచ్చినాఁడు. వినయవిశేషపూర్వకముగను,

భక్తిప్రపత్తితోడను. అతనికిఁ బ్రణామము లాచరించినాఁడు; ఆనందబాష్పముల వాని పాదములఁ బ్రక్షాళించినాఁడు. అప్పటికిని వారు ముసాల నాత్మ ప్రాయమున నుండు రా మదాసుని సార్వభౌము చెంతకుఁ జేర్చుకొని యంకతలమునఁ గూర్చుండ బెట్టుకొని కాకపక్షములు నిమిరి చుబుకమును ముద్దిడినాఁడు; 'సమస్తసన్మంగళాని భవంతు' అని హృదయ పూర్వకముగ నాశీర్వదించినాఁడు.

మహారాయసార్వభౌముఁడు సంతోష సంభరితస్వాంతుఁడై ప్రసన్నవదనమున హరిదాసుఁ గాంచి 'హరిదాసా! నీవలనఁ గొలువు జేయించుకొనుట మా కిష్టము లేదు. నీ స్వామిభక్తి అసదృశమాహాత్మ్యము; నీ ప్రభుభక్తి యద్వితీయము; నీ కర్తవ్యబుద్ధి యప్రతిమానము. ఏమి యిచ్చినను నీ ఋణము తీరదు. ఉదారస్వభావుఁడవు నీవు నా తనయునకుఁ బ్రాణదాన మొనరించినపుడే వానిని భవిష్యత్సింహాసనపీఠిఁ బ్రతిష్ఠించితివి. నీవు పురుషోత్తముఁడవు. మహత్తరమగు నీ చారిత్రమున కభిజ్ఞానముగా నీకొక జాగీరును బ్రసాదించితిమి' అని యనుగ్రహించెను.

నాఁటినుండి హరిదాసు ఆగ్రాపట్టణమందు జీవయాత్రను నడపుచుండెను. అతని కిప్పుడొక పుత్రుఁడును, ఒక పుత్రికయుఁ గలరు. పుత్రుఁడు కూఁతురును వాని పత్ని వృద్ధుఁడగు నాతని సేవించుచుండును. సార్వభౌముఁ డిచ్చిన జాగీరంత పెద్దది కాకున్నను, అందలి యాదాయము వారి సౌఖ్యజీవితమున కుపకరించు చుండినది. కాని యింత యుండియు వానికిఁ గష్టములు తప్పినవి కావు. వార్ధక్యమున వానికన్నుల

నవరోగములు గలిగెను ; దేహపటుత్వమును జాలవఱకుఁ దగ్గి
నది. రోగావస్థయందలి వాని స్థూలకాయ మిప్పుడు శల్యా
వశిష్టమైయున్నది; కతఁడు కేవలము మంచము పట్టియుండెను.

ఆతని పుత్రికకు నాలుగేండ్లక్రిందటఁ బక్షవాతము తగిలి
నది. కాగా వాని జీవితము సంశయగ్రస్తమై యుండెను.
వాని కొక్కకుమారుఁడు మాత్రమున్నాఁడు. ఆ బాలికకు మూఁడేం
డ్లుండెను. వాని కత్త ర్యాముల సాధుశీల. అత్తమామలను
గొలుచుట యందును, భర్తను సేవించుట యందును ఆమె
ప్రొద్దుపుచ్చుచుండెను. సంసారమున చిక్కులు పుట్టినవి
మొదలు వ్యయ మాయమును మించిపోసాగినది. తల్లిదం
డ్రుల కుపచరించుటకై హరిదాసుపుత్రిక మాధవి సైతము
భర్తను, కుమారుని వెంటఁబెట్టుకొని పుట్టిల్లు జేరుకొనినది.
ఆమె మొగుఁడు ఛాందసుఁడు. మామిడిక్రింది సోమరి. వేళకిన్ని
మెతుకులు విస్తరిలోనికి సదావృత్తివలె వచ్చినఁ జాలును.
ఏది యెట్లు పోయినను పట్టించుకొను వాఁడు కాఁడు. ఆమె
కుమారునకు నాలుగేండ్లుండెను.

మంది యెక్కువ కాఁగా మజ్జిగయుఁ బల్చనైనది. ఆయింటఁ
దినువారే కాని తెచ్చువారు లేరైరి. ఋణము తెచ్చినఁగాని
పూట గడువని పరిస్థితు లెన్నియో మాఱులు తటస్థించినవి.
ఒకటిరెండు పర్యాయములు హరిదాసు అక్బరుసాహెబుని
సందర్శించి తన యగచాట్లను నివేదించుకొనెను. కరుణాళుఁ
డగుపాదుషాయును కృతజ్ఞతమెఱయ వానికిఁదోడ్పడినాఁడు.
కాని సంసారము బహుళము ; యాయవారమున నెంతకాల
మని నెగ్గఁగలదు ?

లేమిచే నెక్కువగుటకుఁ బోయెను. మాధవి వచ్చిన నాఁటి నుండి శ్యామలకు నానిచే యెక్కువైనది. కుటుంబమునందలి కష్టములన్నిటికిఁ గారణము కోడలి దౌర్భాగ్యమనియు, కోడలు నడుమ్రైన కులమంతయు నలు పనియు, అనుపనుచు మాధవి వలని యసూయకు అధికము గాఁ వచ్చినవి. శ్యామల నిరంతర్యాసము. ఆమె పల్లెత్తి ఒక్కపలుకైనఁ బలికెడిది కాదు. మొత్తినివారిఁజూచిన మొత్త బుద్ధిపుట్టునట్లు, మాధవి మజీ యొకరెట్టు రెట్టినది. ఇంటిపెత్తన మంతయుఁ దన చేతులయం దుంచినచో, సంసారపరిస్థితులు కాలక్రమమునఁ [illegible]. బూణదాతలకుఁ జిక్కక జాగీరు దక్కు నవియు నామె యోచించినది.

ఒకనాఁడు మాధవి హరిదాసున కుపచారము లొనరించు చుండెను. శ్యామలయు సమీపమునే యుండినది. అదియే యదను మాధవి తండ్రితో 'బాబూ! ఈ సంసారమును జూచిన నాకేమో దిగులగుచున్నది. ఎంతకాలమని యీ కష్టవార్ధిలో నీఁదుచుండ వలయునో తెలియకున్నది?' అని కంట నీరిడు కొనెను.

అందులకు హరిదాసు 'అమ్మా! ఈచేతితో వేలు వేలుగా నార్జించితిని; ఈచేతితోనే వ్యయ మొనరించితిని, కాని, తల్లీ! కష్టములు శాశ్వతము సేయవు. ఏమో! నా కెందుకు? ఎట్లుగో మొక్కుల నాకాలము గడచిపోయినది. ఊరు రండు మనుచున్నది; కాడు రమ్మనుచున్నది. నీవున్నావు; నీమఱదలు శ్యామల యున్నది' అని వణఁకుగొంతుకతో బలికెను.

శ్యామల మాటలు నాలకించి గ్రక్కున శ్రీనివాసరావు 'మాధవా! కేదారేశ్వరులతో చెడుపలుకులఁ బలుకుచున్నావు. మాధవ ... నేనింతవఱకు మాట లేదు; మాటఁ గాను. నేను పసివాఁడను, నాకేమి తెలియును?' అనెను.

అనుమానగర్వము వెక్కివెక్కి యేడ్చుచు శ్యామలతల నిముడుచు 'తల్లీ! శ్యామలా! నాకుం గోడలివైనను, కూతురవైనను నీవే! నీకు నాగపతిసుతుండు నా పుత్రుండు మనల నెన్నఁడు ... ముందున్నాఁడో తెలియదు. ఏమి పాతకము! ఏమి పాపము! అయ్యో! తండ్రి తనయుని కంత్యక్రియ సలుపునా? ఆ మాటఁ దలచుకొనిన నేను ఱ్ఱిల్లి పోవుచున్నాను' అని వాపోవసాగెను. పాపము! శ్యామల యధోముఖియై కంటికిఁ గడవెడుగా నేడ్చుచుండినది.

కాని మాధవి కొంత ధైర్యముతో 'బాబూ! అట్లిన్నటికిని జరుగవు లెమ్ము. ఆవిధమున బెంగపెట్టుకొని కృశించిపోకుము' అని యాప్తవచనములాడి 'బాబూ! సమయమునకు శ్యామల కూడ నున్నది కనుక నేనొకమాటఁ జెప్పఁ దలఁచితిని. ఇది మాయమ్మకుఁ గూడ సమ్మతమే యని నా నమ్మకము. నాకు మాత్ర మింక నెవరు గలరు? ఉండు వారంద ఱిచటనే యున్నారు. కాన నా యుక్తవారింప నా గృహాదికములను విక్రయించి జాగీరు విడిచి ఋణమును దీర్చి నామేనగోడలిని మా యిల్లువాని కిచ్చి పెండ్లిఁ జేసికోవలయునని యున్నాను' అను భావమును దెలియఁజెప్పినది.

వెంటనే హరిదాసు 'అమ్మా! మీయమ్మకూడ నిన్న యిట్లే చెప్పినది. ఏమో! వృద్ధులము. కాటికిఁ గాళ్లుచాఁచుకొని యున్నాము. ఎప్పుడో ఏవేళనో యెవరి కెఱుక? బొమ్మల పెండ్లిండ్లవలె ముకుముప్పటగానుమును మనుమరాలి పెండ్లిఁ జూడవలయునని మా కభిలాషగా నున్నది. శుభ కార్యము శీఘ్రముగా జరుగుట శ్రేయము' అనెను.

మాధవి యందుల కించుకంతయేని యోచింపక 'బాబూ! అలాగే పుట్టినాక! ఈ కల్యాణమును వారమురోజులలోనే కావించెదను. రేఁపే మా యత్తగారి యూరికిఁబోయి వచ్చెదను. మేనత్తకును పోవుట నాకును సమ్మతము లేదు. జరుగవలసిన సన్నాహములకై యవకాశము యున్నది. కనుక, మీ మనుమరాలికి త్వరలోనే వివాహమైనదని కన్నులార మీరునుఁ గాంచఁ గలరు' అని సంతసముసఁ బలికెను.

శ్యామల పంచియుండికెరామము నెత్తి 'మామయ్యా! అశుభము శుభ మెఱుఁగని అఁముబిడ్డ: నిండుగా మూఁడేండ్లైయున నిండ లేదు. పిల్లవాఁడా, తల్లిపాలనుగూడఁ జాలించలేదు. ఇదేమి పెండ్లి? ముక్కుపచ్చ లారని ముద్దుబిడ్డలకుఁ బెండ్లియా? తలుగుడువిడిన నవ్వరా? నూఱుకాలముల పైరు; ఒకటికి నూఱుపూఱులు యోచించదగిన విషయము. కూలికి విషము త్రాగువా రుందురా?' అని తన యభిప్రాయమును దెలువరించెను.

మాధవి యా మాటలకుఁ గన్నులెఱ్ఱఁ జేసి 'ఇదెక్కడిదమ్మా యీ దుర్బుద్ధి? మంచి శకునములే పలుకుచున్నావు!

[illegible] ఆడుబిడ్డను గదటవే. అట్లయితే ఒకరి హస్తములు చుంచుకొంచిరని మరచితివా? ఎంత [illegible]?' అని కర్కశముగా కంఠస్వరము లాగినది.

శ్యామల యుడుగక 'అదికాదు, వదినె! అందుల కిప్పు డింత కోపమెందుకు వచ్చినది?' అని యడిగెను.

'నిన్ను [illegible] చదివినావా? నీకు తెలియునే తెలియదా? బాబు గారికి దేహ మస్వస్థతగా నున్నది. అన్నయ్య జీవచ్ఛవమై [illegible] నున్నాడు. కాల మెట్లున్నదో మనది గనే [illegible]? పోనీ! చెప్పుము. మాకంటె మంచి సంబంధమును నీవు తెచ్చికొనఁగలవా?' అని తీవ్రముగా మాధవి ప్రశ్నించెను.

హరిదాసు వారి మాటలాట కడ్డు తగిలి 'మాధవీ! మా శ్యామల కీ కాలపు పరిస్థితులు తెలియవు. నీవు మాత్రము [illegible] మీ గ్రామమునకుఁ [illegible]. [illegible] ముహూర్తములు మించిపోవునేమో' అని హెచ్చరించెను.

శ్యామల చివాలున లేచి కఠినస్వరమున 'మామయ్యా! ఈ బ్రాహ్మల పెండ్లి నా కంగీకారము గాదు. అట్లని నన్ను ద్వేషముగా భావింపకుము' అని ఖండితముగాఁ జెప్పెను.

అది విని మాధవి 'ఎంత పెమస మమ్మా నీకు! నీ షేమ చేయుఁగల[illegible] మాత్రము! ఎట్లు జరుగనో చూతము' అని [illegible].

ఇంతలో తల్లి వచ్చి 'మాధవీ! నీవు రమ్ము! శ్యామలకు నేను నచ్చఁజెప్పెదను' అని బ్రతిమాలుకొనెను.

మాధవి విసరుకొనుచు చరచరఁ బోయినది. ఆమెకు మేనగోడలు తమరి పెద్దపిల్లను నెత్తుకొనుచు 'అ త్తయ్యా! నాన్న కొట్టినాఁడు!' అనినది. మాధవి కోపావిష్టయై కోపించుకొని దబదబ నాలుగు గుద్దులు బాది బుగ్గలు చీల్చినది. ఆ చంటి పిల్ల బిగ్గఱగా ఏడువసాగెను. శ్యామల కూఁతు నెత్తుకొని కన్నులు తుడుచుచు "ఏడువకమ్మా! నీకుఁ బెండ్లిచేయుదురఁట! [illegible] చేయకమ్మా!" అని బుజ్జగించుచు లోనికిఁ బోయినది.

శ్యామలతోటి పెండ్లి గలిగిన చింతకంటెను [illegible]. కడకు మాధవి పంతమే నెగ్గినది. వివాహముహూర్తము నిశ్చితమైనది. బంధుమిత్రాదుల కాహ్వానపత్రికలు పోయినవి. కాని పట్టణమంతయు నట్టుడికినట్లుడుకుచున్నది. ముక్కుపచ్చలారని మూఁడేండ్లబిడ్డల కెక్కడి పెండ్లి? ఇది పెండ్లియా, పసువధయా? మూఁడుకాళ్ల ముసలి ముద్దుముఱిపెమునకు మూఁడేండ్ల బాలికను బలియిచ్చుటయా? వివాహమనిన నేమియో వధూవరులకుఁ దెలియవలదా? మూఁడుముడులు వేయుటకైన నా ముద్దుబిడ్డకుఁ దెలియునా? ఈ వింత యెంతైనఁ గలదా? సంఘ నిందలకు సమ్మతించునా? వితంతువుల సంఖ్య వృద్ధియగుట కిట్టి వివాహములే కదా కారణము! ఎంత ఘోరము? సంఘసంస్కర్తలు ఈవిధముగఁ బ్రచారమొనరింప సాగిరి.

కాని కాని; యుక్తప్రాయము వచ్చువఱకు వివాహము లేకయుండిన అవల యనర్థములు వచ్చును; వర్ణసాంకర్య మేర్పడును. వివాహనైజవమును బాల్యవివాహమునందే గాంచవలయును గాని ప్రౌఢకల్యాణములవలని ప్రయోజన మెక్కడిది? ఇట్లు పూర్వాచార పరాయణులు ప్రకటించుచుండిరి.

ముహూర్తసమయము సమీపించు కొలఁది శ్యామలకు గుండె చెదరుచుండినది. దిగు లెక్కువ యగుచుండినది; దిక్కు తోఁచుటలేదు; ఆమె ప్రాతికూల్యము రంగమున కెక్కుట లేదు; ఆమె నెవ్వరితోడను బలుకుట లేదు. ఏవిధమున [illegible]ించుట లేదు. లోకమే నాశనమైనట్లు. ఆకాశమే కూలినట్లు శ్యామల భావించుచుండినది.

పెండ్లియింటి మంగళవాద్యములు మ్రోగుచున్నవి. పురోహితులు మంత్రములఁ బఠించుచున్నారు. అందఱును వివాహ ప్రయత్నములయందు నిమగ్నులై యున్నారు. పెండ్లి పెద్ద లందఱు విచ్చేసిరి. పేరటాండ్రు వచ్చిరి. కాని శ్యామల నోదార్చువా రెవ్వరున్నట్లు కాన్పింపదు. కన్యాదాత పీటలమీఁదఁ గూర్చుండి సంకల్పము చేయవలయునని పురోహితులు తొందర పెట్టసాగిరి. ముహూర్తము మించిపోవు ననుచుండిరి. కన్యాదాన మొనరించుటకై శ్యామల [illegible]సేసికొని కదలి పోవలయును. ఇది తప్పుదా? జరిగియే తీరవలయునా? అంతరాత్మ సమ్మతించుటలేదు. అయిన, మార్గము? శ్యామల తటాలున నొకనిర్ధారణకు వచ్చినది. లేచినది; కాళ్లు తడఁ

బడినవి; సముద్రమునైపునా [illegible] జేరినది. కాని అనుగాను దప్పైన కాలుమునుండునకు నాగరేను. అందునను మనోనిశ్చయ మూనెను ముందునకు నెట్టినది; ఆమె యుక్తి నడకను వదిలేసినది. అప్లు పరుగు మొదలిడినది. ఒక్క నిముసములో అక్కడపాదుషా హజార ప్రాంగణద్వారమును జేరినది.

అప్పుడు రాత్రి పదిగంటలు దాటినది. శ్యామల ద్వారమునుజేరి [illegible] క్రిందికి వ్రేలాడు న్యాయఘంటా [illegible] బట్టిగ్రహించి లాగుటకై పోవునది. కాని యప్పటికి [illegible]. ఎవరో యువకుడొక్క న్యాయఘంటా [illegible] నిర్విరామముగ లాగెను. నినాదముతో [illegible] 'న్యాయము—! న్యాయము—! కొంప మునుగుచున్నది; కొంప మునుగుచున్నది.' అని కేకలు వేయుచుండెను. [illegible] కాలేను. శ్యామలయు నామెతో [illegible] న్యాయఘంటా సూత్రముతో లాగుచు నల్లె యుండినది.

కాని అక్కడ పాదుషా వచ్చినంగదా!

ఎనిమిదవ ప్రకరణము

సంరక్షణము

పురుషుల [illegible]

[illegible]

[illegible]లకు.................

—[illegible]

‘‘[illegible] పండిత మహాశయా! [illegible] సంకీర్ణమైన దనియు, నీతి విస్మరణ మైనదనియు వింటిని. [illegible] ఆముష్మిక సౌఖ్యప్రదము లగు శాస్త్ర[illegible] నతి మనోహరము లగు రామాయణ, మహాభారతములు ప్రక[illegible] చెప్పుదురు. ఆ గ్రంథరాజములు [illegible] యుంచుచున్నవి. కాఁబట్టి వానిఁ బాఠకులకు [illegible] చేయుదురా?’’ అని ఆశ్చర్యపడుచు [illegible] ప్రశ్న [illegible]ంచెను.

ఆనాఁడు [illegible] కాలమునుండియు [illegible] విద్యాగోష్ఠియం దుండెను. సర్వమత క్షీరసముద్రముల [illegible] వాదోపవాద మందర పరిభ్రమణములచే మథించి, సిద్ధాంత సుధాసారములనుఁ దేల్చుచున్నాఁడు. పట్టపగలు [illegible] విద్యామందిరమున దీపములు వెలుఁగుచున్నవి. ఆ మందిర మున మధ్యభాగమునఁ జక్రవర్తియనర్ఘ మహిమము పీఠయం దుపవిష్టుఁడై యున్నాఁడు. ఆతని కిరువైపులఁ బదునెండు నూరు విద్వాంసులు సముచితాసనములయం దాసీనులై యుండిరి. అట్లు సర్వమతసారమును బరిగ్రహించి సమత్వ

బుద్ధితో సకల ప్రజానీకమునకు సమముగాఁ బంచిపెట్టవలయు నని చక్రవర్తి యభిలాషము. అది కారణముగ నాతఁడు రాజ్యమందలి వివిధ మతవేత్తలను రావించి మతవిషయము లను గూర్చి చర్చించుచుండును.

పాదుషా చెంతనే కూర్చుండియుండిన బదావునీ పండితుఁ డాతని సూచన నాలకించి 'పాదుషాయాజ్ఞను శిరసావహించు చున్నాను' అని వినయముతోఁ బలికెను.

'ఏమతము నవలంబించిన నేమి? ఏజాతికిఁ జెందిన నేమి? హృదయ పూర్వకముగను, అనన్య మానసమునను, స్వార్థ రహితముగను, పరమాత్ముని ధ్యానించినచో మానవుఁడు ముక్తిని పొందుట తథ్యము. అంతఃకరణశుద్ధి ప్రధానముగాని బాహ్యాడంబరములు కావు.'

'మతప్రచారమును ధర్మమార్గమున జరుపవలయును. మతాంతరులు కావలయునని ప్రజలను హింసించి ప్రయోజనము లేదు. వివిధమతస్థు లగు జనులు పరస్పరము స్వమత సిద్ధాంతములను గ్రహించుచుండిరేని, కాలక్రమమున వారికిఁ బరమతసహిష్ణుత పట్టుఁబడును.'

'హిందూస్థానమునం దనేక మతము లున్నవి. హిందువు లనిన మహమ్మదీయులకు ద్వేషము; మహమ్మదీయు లనిన హిందువులకు విరోధము. దీనఁ బ్రయోజన మెక్కడిది? సర్వేశ్వరుఁడు సర్వప్రాణి సంరక్షకుఁడు. ఆతనిఁ గొలుచుట కందఱ కధికార మున్నది. భాషలు పెక్కులైనను భావ మొక్కటియే; దారు లొక్కటి కాకున్నను ధరాధర శిఖర

మొక్కుటకేగెను. అస్త్రీ పతితములు వేయిత్తెను. అన్నియు
సవ్యయుండగు నొక్క జగదీశునే ప్రకాశించును' అని సార్వ
భౌముడు సమన్వయించుచుండ, వానికర్థములకు వ్యాసమహా
రావము వినవచ్చెను.

అంతలో సాయంకాల శాలలకై పతిదేవత మొసరించు పసిగంధ
కడకు భారతవాత్యదేవి పరుగెత్తువచ్చిన వ్యాసమహారావ నినా
దమును వినుటచే తడవుగా నిక్కపొడుచుచు ఒక్కపెట్టున
పీఠమునుండి లేచి 'ఆర్త లెవ్వరో కుయ్యిడు చున్నారు.
ముందు నేనచటికిం బోయి విచారింపవలయును. ఈ నాటి
కీక సభం జాలించెదను. దీనత్రాణ పరాయణత్వము ధరణీ
శులకు ముఖ్యకర్తవ్యము' అని సార్వభౌముడు నడువ
మొదలిడెను.

అంతలో సార్వభౌముడు సౌధాగ్రమునంజేరి న్యాయఘంటం జేరకుం
డెను. చెవులు చిల్లులుపడునట్లు ఘంట యింకను అవిరళ
ముగ మ్రోగుచునే యున్నది. ఆ శబ్దమున గలసి 'సార్వ
భౌమా! సార్వభౌమా! కొంప మునిగినది. దిక్కులేని పక్షు
లము' అను నార్తస్వనములు శ్రుతిగోచరము లగుచుండెను.
సంభ్రమాక్రాంతుండగు సార్వభౌముండు ఘంటవెంట కేగి, హస్త
ములు దాని నాపి ప్రాసాదోపరి భాగమునుండి క్రిందికిం
జూచుచు 'ఎవరు వారు? ఏమి సంగతి?' అని యడిగెను.

అప్పుడు రాత్రిపదిగంటలు. ప్రకృతికాంత చంద్రికాసుందర
మగు ధవళాంబరమును ధరించి యుల్లాసమునం గులుకుచుండినది.
ఉన్నత ప్రదేశమగు సౌధాగ్రమున నిలిచియుండు సార్వభౌముం

[illegible]వ్యక్తులు ఘాటామార్గమునఁ గాన సాగుచుండిరి. ఘంటానినాదమున కత్యంతరము కలిగిన వెంటనే, క్రింది వారు తలత్రిప్పి వినువారికుండెలు ప్రేలునట్లు 'సార్వభౌమా! సార్వభౌమా! దిక్కులేని సమూహము కొంప మునుఁగుచున్నది' అని మొఱఁబెట్టిరి.

'మీ దుఃఖమునకు హేతువేమి?' అని పాదుషా అచటి వారిని ప్రశ్నించెను.

'అందులకు సార్వభౌమా! రైతాంభానుఁడు హీరాసుందరి వివాహము చేయుచున్నాఁడు. మీ భృత్యుఁడగు కుమారసింహుని ప్రాణములు బాణములకు నొసఁగుచున్నాఁడు, సద్గురుస్వామి [illegible] యమలోకమునకుఁ బంపుచున్నాఁడు. సార్వభౌమా! సార్వభౌమా! నిలువకుము. రమ్ము. మాటల కిది సమయము గాదు' అని రాతమి తీవ్రపఱచెను.

అక్కసమునా పాదుషాకుఁ గర్ణరంధ్రములఁ గొఱ్ఱులుదూర్చినట్టు లయ్యెను. కన్నులు క్రోధారుణితములైనవి; బొమలు ముడివడినవి. సింహాసనమున ప్రేలాడు చంద్రహాసముపైఁ జేయి ప్రాలినది. 'ద్రోహీ! దుర్మార్గుఁడా! దొంగ! వానిపనిఁ జెప్పెదను' అని యాతఁడు [illegible]చ్చరించుచుఁ గ్రిందికిఁ జూచి [illegible] వానిని 'నీ వెవరప్పా?' అని యడిగెను.

'మహాప్రభూ! నాకొక యాఁడుబిడ్డ. సింహగా [illegible] స్తను వెంటనే లేదు. మాయింట సందడేకన్నై యావా కిష్టమే నాలు [illegible] దెబ్బతోఁ బెండ్లి చేయుచున్నాఁడు. అది నాకిష్టము

లేను. మీదు విచ్చేసినగాని పెండ్లి కాగదు' అని మాధవి మొఱపెట్టెను.

చక్రవర్తి శాంతముగ వారి మొఱ్ఱ నాలకించి 'ఊరకుండుము. ఇదిగో వచ్చెదను.' అని [illegible] నవలోకించి సమ్ముఖ స్థానమున [illegible] విగ్రహముతో [illegible] నిశ్చలముగా నిలిచియుండు భవానితో 'సఖీ! ఈ విగ్రహము నకు [illegible] ము పరికట్టి రమ్ము. సత్వరము పొమ్ము' అని మునులవంక 'గాలవా! నీకు కన్నులు లేవుగదా! వైశంపాయనుని యింటికి దారి తెలియు దువా?' అని యడిగెను.

గాలవుండు బ్రహ్మానందస్వాంతుడై '[illegible]! నాకు కన్నులు లేవనియేగాని దారి తెలియును. నా వెంట వచ్చినచో విచ్చేయుము.' అనెను. '[illegible] పద' అని వాసుదేవుడు అనుగమించుచు 'గాలవా! [illegible] భార్య విగ్రహము కేలపోయినది' అని యడిగెను.

గాలవు డందులకు 'సార్వభౌమా! [illegible] వలయుండుటకు కారణమేమైయుండును? మునుపు [illegible]. అసల సంతయు విచారింపవచ్చును' అని గమన వేగమును హెచ్చించెను.

వారొక్క క్షణములో వైశంపాయనుని నిలయమును చేరిరి. గాలవు బయటనే నిలిచినది. [illegible] లోపలికి పోయెను. వివాహాలంకార [illegible] భాగ్యమంతయు [illegible] మనిపించు చుండినది.

అచట ని[illegible]యముగా నుం[illegible]ను, [illegible]ను. దాంటి దూరం
[illegible] యంగణముఁ బ్రవేశించెను. [illegible] సంతో[illegible]
నా ప్రవేశము [illegible] సంభా[illegible]కముగ నుండెను. అచటను
[illegible] వినవచ్చుచున్నది. హాహా యంతలో నిలువక
[illegible] మందిరములఁ దాటి వెనుకవైపు లోనికిఁ
జనెను.

ఇంతలో [illegible]తని వినులఁబడినది. తోడనే
[illegible] ఒక్క గంతున లోనికిఁ జొరఁ
బడెను. అచట నేమున్నది? కుమారసింహుఁడు వెలికిలఁ
[illegible] యున్నాడు. శైతాంఖానుఁడు వాని యురమునఁ
[illegible] ఖడ్గముతోఁ [illegible] హస్తమెత్తి యున్నాఁడు.
హాహా [illegible] చేసినాఁడవు. వెంటనే
[illegible] 'ఖాఖాఖాన్! ఏమిపని యిది?'
అని [illegible] నెను.

శైతాంఖానుఁడు [illegible] గాంచినాఁడు.
[illegible] వాని [illegible] జల్లుమనినది; వానికిఁ
[illegible]యినది. [illegible] వెడలు గుండె
యను [illegible]నెను. వాని కన్నులు [illegible]ములైనవి.
'బేటా! ఇందు [illegible] ప్రవేశించవద్దు. ప్రవేశించి యధిక ప్రసం
గమునకుఁ బూనరాదు.' అని పరుషముగ మందలించెను.

చక్రవర్తి వానిమాటలు [illegible] 'ఖాఖాఖాన్' ఈ
దురాగతము నీకుఁ జెల్లదు. ఇట్టి ఘోరకృత్యములు నారాజ్య
మున జరుగరాదు. ఇది నాయాజ్ఞ! ముందు వానిపైనుండి

లేచి సాష్టాంగమును' అని గోపాలుఁడేత వదనమున ముద్రిం చెను.

ప్రపంచశాసకుఁ డగు సాహసా [illegible] పదముగా భానుఁడు నిర్విణ్ణుఁడై యొంగిపోయెను. తోచిన [illegible] పాదము [illegible] క్రిందికి [illegible]. అదిరేపే [illegible] లేచి సార్వభౌముగను [illegible] 'మా [illegible]' అని విస్మయించెను.

భైరాంభానుఁడు [illegible] నుండెను. వాని హృదయకుంభమునఁ గ్రోధాగ్ని కుములుచుండెను. ఎంతటికైనా వానికి సాహసము కలిగినది. తెగించిన వానికి తెడ్డే లింగము గదా! సార్వభౌము శిరచ్ఛేదనము; ఆ వెనుకఁ గుమారసింహ హననము; అపైన శ్రీధర సంహారము, అందు మీఁద హీరా పాణిగ్రహణము. తనమార్గమునందలి యడ్డంకు లన్నియు నిర్విఘ్నముగాఁ దొలఁగి పోఁగలవు. భానుని మానసాకాశమును భావమేఘములు దట్టముగాఁ గ్రమ్ముకొనినవి. అంతయుఁ జీకటి. చిమ్మఁజీకటి. కన్నుఁ బొడుచుకొనినను గానవచ్చుట లేదు. ఇంతలో 'బాబాభాన్! నిజమేనా?' అను సామహాగద్దింపు చెప్పఁబడినది. ఆ దారుణభాషణము భానున శరనిపాతమైనది. వాని యూహా ప్రపంచమందలి భావసౌధ మొక్కపెట్టున నేలమట్టమైనది. వానికిఁ దెలివి తప్పినది.

'బేటా! నన్నుఁ బ్రశ్నించు నధికారము నీకు లేదు, నే నేమి గావించినను నీ క్షేమార్థమని మాత్రము విశ్వసింపుము' అని ఖానుఁ డనెను.

సాహెబ్ ఖానుఁ డందులకు విస్మిత స్వాంతమున 'నా క్షేమార్థమా? నా క్షేమార్థము మానినీ మానాపహరణమా?' అని విస్మయముగఁ బ్రశ్నించెను.

ఖానుఁడా మాటలకు 'కాదు, మానినీ మానాపహరణము కాదు; మొగలు సామ్రాజ్య సంరక్షణము. ఒకానొక కార్యసిద్ధికై నేనిట్టి పన్నాగముఁ బన్నితిని. కాని యమోఘ [illegible] నా సంకల్పమున కెంతయో విఘ్నము కలిగినది. [illegible] నరసింహుని సాయమున [illegible] గలిగినది. ఇందుల కాధారములు లభించినవి. ఒక్క బాణమున రెండు పక్షులఁ [illegible] యీ [illegible] చేసితిని. బేటా! ఈ సామ్రాజ్యముఁ [illegible] [illegible] జీవము [illegible] మనదని నాకుఁ జెప్పుదువా? ఈ సంరక్షణము నా కర్తవ్యము కదా! నీకు లోక జ్ఞానము చాలదు. [illegible] విశ్వసింపకుము' అని సమయసముచితముగాఁ బల్కెను.

పాదుషా కొంత శాంతించి 'బాబాఖాన్! ఇఁకఁ జాలును. చెప్పిన మాటలు, చేసిన మోసములు, కావించిన ఘోరములు, ఇఁకఁ జాలును. రాజనీతి నిరంకశమయ్యెను, నిన్నుఁ దగు విధమున శిక్షించుటకుఁ గృతజ్ఞతాబుద్ధి యడ్డుతగులుచున్నది.

మరికొంక మాఱ్ఱి యుక్త్యుత్యమునకుఁ గడంగితివా, నీప్రకేశ శిక్షాపాత్రుఁడవు కాకమానవు' అని బెడిదముగ బెదరించెను.

ఇంతలో హీరాసుందరి [illegible] నిలిచి వా[illegible] [illegible] గంపించుచు '[illegible]!' అని మాత్ర మనఁ గలిగినది. [illegible] గాంచి 'ఈ కాంత నింట వదలి నీ గృహమునకుఁ బొమ్ము' అని యాదేశించెను. కుమారసింహుఁడు 'భాగ్యము! సార్వభౌమేంద్రుఁడును [illegible] సత్కరించుకొందును' అని ప్రస్తావించెను.

'అట్లను; నా కిచట మఱి పనిలేదు.' అని పాదుషా వెడలి 'ఈ భానుఁడు సాదియై వచ్చి [illegible] దినము [illegible] పగలంతయు దోచుచున్నాఁడు. వీని భరింత మింకఁ [illegible]' అని తలంచుచు బయలుదేఱెను. శ్రీధరహీరాసుందరులను వెంటఁబెట్టుకొని కుమారసింహుఁడు వీథిలోనికి వచ్చెను.

అచట గౌతమి కంటికిఁ గడవెడఁగా నేడ్చుచు నిలిచి యుండినది. 'అక్కా! గౌతమీ!' అని హీరాసుందరి హెచ్చరించుకొని చూచెను గౌతమిఁ గ్రుచ్చికొనినది.

'ఔను. గౌతమి నీ మానమును నా ప్రాణమును గాపాడినది' అని కుమారసింహుఁడు ప్రశంసించెను.

తొమ్మిదవ ప్రకరణము

కుతంత్రము

పాపాత్ముడు [illegible] భక్షణసేయుట నీతియే ధరన్.

—గట్టు ప్రభువు.

పరాభవ మొకప్రక్కను, ప్రతీకారేచ్ఛ మఱియొకవంకను [illegible] బైరాంఖానుఁ డర్ధరాత్రమున సైతము సౌధా[illegible] చుండెను. వాని కన్నులు ప్రత్తి[illegible] కెంపెక్కి యున్నవి. వాని శ్మశ్రుజాలము [illegible] దీఱి [illegible] ముడివడి [illegible] బుసలఁ [illegible] గలరా? [illegible] రుచిం[illegible] అప్పుడు [illegible] యంపులకు [illegible]ము?...... [illegible] యుల్లంత లేదు. పాదుషా పన్నెమి చేయఁగలఁడు?...... కాదు కాదు; ఎంత [illegible] పాదుషా పరిపాలకుఁడు; ప్రజానురంజ[illegible]. కుమారసింహ సంహారకాండ సార్వభౌముని మనో[illegible] మానదు. కాఁబట్టి యిది కార్యసాధకము కాదు...... అయిన మఱి మార్గమే లేదా?...... లేకపో లేదు. మాయలమల్లి యున్నది. ఆ మాంత్రికురాలిని కెల్ల దేవరతో సఖ్యమొనరించుకొని కుమారసింహునకు విషప్రయోగ మొనరింతును...... ఆ శ్రీధరుఁడు సైతము కై

బోటుగాఁడు. హీరాసుందరి నా యింట నున్నదని అక్కసు నకు వాఁడే చెప్పియుండును. హీరాసుందరి నావాఁడై గ్రహించుకొన్నట్లు తోఁచుచున్నదని నేను వానికిఁ జెప్పితిని. నా ప్రతాపమునకును, నా పలుకుబడికిని వాఁడు భయగ్రస్తుఁడై నా దగ్గఱకు రానొల్లక వైరిగాఁ బోయిన వాఁ డీ యుద్ధాలోచనము నంత టిని నిర్వహించినాఁడు. ఆ ప్రోత్సాహకారి జంపఁబడియెను. ఆవల చిక్కులందిసిన పక్షిప్రాయ హీరాసుందరి నా హృదయ పంజరమునఁ దనంతై తానే చిక్కుకొనును' అని ఖాసుంను గాలిమేడలఁ గట్టుచు, ఎప్పుడెప్పుడు సూర్యోదయ మగునా, ఎప్పుడెప్పుడు మాయలమల్లి నివాసకుటీరమునకుఁ బోవుదునా ' యని తొందరపడుచుండెను.

ప్రొద్దు బారెక్కినదో లేదో, ఖాసుం వెంటనే మాయలమల్లి నివాసముఁ జేరుకొనెను.

ఆ ప్రాంతముల మాయలమల్లిని యెఱుఁగని మానవుఁడు మచ్చునకైన లేఁడు. మాయలమల్లి మాయ మంత్రములును, మాయలమల్లి మాయమాటలును, మాయలమల్లి మాయలు మంత్రములును, ప్రసిద్ధములు. ఆబాలగోపాలము మాయలమల్లి యనిన భయ ప్రకంపితాంగు లగుచుండిరి. ఆవికృతాకృతిని గాంచిన నెట్టి పాషాణహృదయునకైన గుండె జల్లుమనును. మిడిగ్రుడ్లతో నాభీలాకారమున మిట్టపండ్లు నయ్యారులాడుచుండును. చెక్క తెంచిన మొగముతోఁ జింపిరితల సరసము లాడుచుండును. సన్యాసిస్త్రములగు హస్తములతో బక్కచిక్కిన మేను బయటఁ గొట్టుచుండును. ఆమాట పెడబొబ్బలకు వచ్చి

గద్దె భగ్నన నగాడిపోవును. ఆ పవనస్వరము గార్దభగానము నుద్ది చేసుకొని యుండును. ఎంతయో కాలముగా మాయల మల్లి పర్వతకుహర మావాసముగాఁ గాలముఁ గడుపు చున్నది. జంబుక వృకాదులే యామెకుఁ స్నేహితులు; పన్నగాది పక్షిసృపములే యామెకు ముఖ్యమిత్రులు. గృధ్ర ఘూకములే యామె సఖీమణులు. మాయలమల్లి ఎంతటి మాయమల్లియైనను తెల్లదేవరకు మాత్రము దాసురాలై యుండినది. స్వశక్తి సామర్థ్యములచే మాయలమల్లి యెంత యో అర్థి నార్జించినది: ధన ధనేతర వస్తు వితతి వెక్కస ముగా యామె గుహాంతరమున మూలుఁగుచుండు నందుకు. ప్రత్యక్షమైయుండఁ బూచి వికసించి తావుల వెదజల్లు చుండియుఁ దలఁదాల్చుటకు నోచుకొనని కుసుమనికరమునకు వలె, మాయలమల్లి సన్నాహమున మూల్గుచుండు ధన రాసులకుఁ బరులకుపకరించు యోగ్యత కలుగదయ్యెను.

పూర్వజన్మ సంబంధ మెట్టిదియో కాని, మాయలమల్లికిని గౌతమికిని స్నేహము కలిగినది. ఎట్లు కలిగినదో ఎప్పుడు కలిగి నదో మాకుఁ దెలియదు. ఇట్టి మైత్రికిఁ గారణముల నిమ్మనిన పాత్రమిత్రము. అడవియుసిరికకును, అబ్ధిలవణమునకు నేమి సంబంధము ? కువలయాహ్లాదకరముగఁ జలువల వెదఁజల్లు చందమామకును, కీరశారికాదివిహంగ సందోహమునకు మారకగ్రహ మగు ఘూకమునకు నెక్కడి స్నేహము? వారాని కొక్కమారైన గౌతమినిగాంచక మాయలమల్లి యుండఁజాలదు. గౌతమి తనగుహానిలయమునకు వచ్చినప్పు డంతయు నామెను మాయలమల్లికడ శోకమానసము పాపైన

[illegible] వస్త్రాభరణాది [illegible] సొగసొంపు చుండును.

అల్లు బైరాంఖానుఁడు గర్భద్వారమును జేరునప్పటి కొక నక్కయు వచ్చి [illegible]. వానిఁగాంచి యది లేచి తోఁకనూఁచి [illegible]. మూలఁ బరుండి యుండిన వృకము నిలిచి యాశీర్వదించినది. [illegible]ముల నెన్నుకొను గాంచి [illegible] చకితుండై వెనుక కడుగిడి నిలిచెను. ద్వారమున కెదురుగా మాయలమల్లి కూర్చుండి యున్నది. ఆమె కట్టెదుట గుండమునిండుగ నగ్ని [illegible] మండెను. [illegible] లగు మంత్రముల నుచ్చ[illegible] [illegible] రుధిరధారలను వ్రేల్చు [illegible]. గుహా [illegible] ధూమాక్రాంతమై దుర్వాసన [illegible] పొందినది.

[illegible] ఖానుఁ గాంచి మాయలమల్లి 'ఏమ రక్కుడ? [illegible] రావచ్చును. వృకజంబుకములారా! [illegible] స్వాగత మొసంగుఁడు' అనెను. వెంటనే నక్కయును, తోడేలును వాలము లాడించుచుఁ ఖానుని పాదముల నాకొనినవి. ఖానుఁ డట్లో ప్రాణములు పెగఁబట్టుకొని లోనికిఁ బోయెను.

మాయలమల్లి లేచి వాని కెదురువచ్చి శల్యనిర్మిత మగు పీఠముపై నుంచి వానిఁ దానిపైఁ గూర్చుండఁ బెట్టెను. ఖానుఁ [illegible]గా నాసీనుఁడై 'నా రాకకు నిష్ఠాపూర్తి కష్టత[illegible]లినది కాఁబోలు' అనెను.

మాయలమల్లి కొంకించినట్లు మాటాడక, ఉన్నట్లుండి 'లేదు' అను పలుకును బెట్టుగా విసరికొట్టి 'నీవు పాదుషా సేవకుఁడవగు బైరాంఖానుఁడ వేనా?' అని యడిగినది.

ఖానుఁడు విస్మయపరీత చేతస్కుఁడయ్యెను. మాయలమల్లి తన్నెఱింగినది? 'అవును; ఆ మాంత్రికురాలు త్రికాలవేది కదా!' అని యాతఁడు సమాధానపడినవాఁడై "నేనే బైరాంఖానుఁడను. మొగలుసామ్రాజ్య సర్వస్వము నా యాగ్రహానుగ్రహములపై నాధారపడి యున్నది' అని తెలిపెను.

ఈ మాటలకు మాయలమల్లి కుహరము ప్రతిధ్వనించునట్లు పకపకముగా నవ్వినది. ఖానుఁడు కొయ్యబాఱి 'అంతనవ్వెందులకు' అని యడిగెను.

మాయలమల్లి నవ్వు నిలిపి అక్షీ ఖానునిపై నిశితవీక్షణములఁ బఱపుచు 'నేను నవ్వితినా?' యనెను.

ఖానుఁడు : ఇప్పుడు నవ్వితివే!

మాయలమల్లి : అబద్ధము లాడకు.

ఇఁకఁ బలుకుట ప్రమాదమని ఖానుఁడు పెదవి కదుపక శిలావిగ్రహము వలెఁ గూర్చుండెను. మాయలమల్లి మరల నాతని హెచ్చరించుకొని 'నా నవ్వునకుఁ గారణము నీకుఁ దెలియునా?' అని యడిగెను.

ఖానుఁడు : తెలియదు.

మాయలమల్లి : ఐశ్వర్య మెన్నాళ్లు? అనుభవ మెన్నాళ్లు? 'పోలీ! పోలీ! నీభోగ మెంత?' అనఁగా 'మా అత్త మూల వాడకుఁ బోయివచ్చినంత వఱకు' అనినదఁట.

ఖానుడు : అదేమి? అట్లనుచున్నావు?

మాయలమల్లి : ఉంపుమాట వినగానేకు ఉలు కెక్కవలె నున్నదా? నా మాట తప్పదు.

ఖానుడు : అనఁగా?

మాయల : అనఁగా జరిగితీరు నా పలుకులు.

ఖానుడు : నాకుఁ గష్టములు గలుగ నున్నవా?

మాయల : అవును.

ఖానుడు : నా ప్రాణము సాగవా?

మాయల : సాగకేమి?

ఖానుడు : ఇవి స్వవచన వ్యాఘాతము కాదా?

మాయల : అవును. నా స్వభావమే అట్టిది.

ఖానుడు : కొంచెము విస్పష్టీకరింతువా?

మాయల : నేనుండఁగా నీ కేమి భయము. శనిగ్రహమును స్తంభనము సరిచేయుశక్తి నాకున్నది. పంచవంటి సంసారములను పాడుచేయు ప్రతిభ నాకుఁగలదు. అసూర్యంపశ్యలను అరణ్యభూములఁ ద్రిప్పు ప్రాభవమును దృణప్రాయముగా నే నార్జించితిని. అఖండైశ్వర్య సంపన్నులను 'అన్నమో రామచంద్రా' అని యుల్లాపించు యశము నాకు దక్కినది. సాహస విక్రమాదిత్యులను, సంగ్రామ ధనంజయులను, సాగఁ దీసి చెంపపైఁ గొట్టు సామర్థ్యము నాకు వెన్నతోఁ బెట్టిన విద్య.

ఖానుడు : ఏ యశోవిభవము నాకర్పించితివో ని న్నొకటి యర్థింప నే నిచటికి వచ్చితిని.

మాయల : నీ వే నేఁటఁ గలసిన నాకేమి? ఏ గంగలోఁ దూఁకిన నా కేమటకు? నా చరిత్రమును ముగింపనిమ్ము! కాని ఎంతయుండియు నేమాయె? ముక్కఱ యున్నదికాని, ముక్కు లేదు. అంగట నన్నియున్నవిగాని, అల్లునినోట శని యున్నది. ఈ ప్రపంచముపై నా కభిమానము లేదు; సౌఖ్యముపై మమకారము లేదు; ప్రాణికోటిపైఁ బ్రీతి లేదు. కాని నా కొక్క ధనముమీఁద నెక్కుడలేని మక్కువ యున్నది. [illegible] ధనమును జేర్చవలయునని నా యభిలాష.

ఖానుఁడు : ఇదేమి. [illegible]?

మాయల : ఇందు వింత లేదు. మీ పట్టణావాసములందును, మీ గ్రామసీమలయందును, నుండు భాగ్యవంతుల నైజము [illegible]? నేను ప్రత్యక్షముగాఁ గావించువానిని వారు పరోక్షముగాఁ జేయుచున్నారు.

ఖానుఁడు : ఏమో! ఆ తర్కము నా కేమిటకు? నేను వచ్చిన దందులకుఁ గాదు.

మాయల : నీవు వచ్చిన దందులకుఁ గాకున్న, నే నున్న దందులకు. నా గుహకు వచ్చి నాతో మనసిచ్చి మాట్లాడక తప్పదు, తెలియునా?

ధీరుఁడయ్యును ఖానుని గుండె జల్లుమనినది. 'ఇంక లాభముగాదు. ప్రాణము దక్కినది. పురమునకుఁ దిరిగి పోనెంచి [illegible]' అని యూరకుండ వచించెను.

మాయుల : వారు దానధర్మములు చేయుచుందురు
కాఁబోలు. తీర్థయాత్రలు చేయుచుందురు; క్షేత్రావాస
మొనరించుచుందురు. అందులకు [illegible] సేనం
దును. మిాథరికులు నూఱుకొల్లఁగొట్టి ఒక్కయిల్లు నిలుపు
దురు, కాకులనుగొట్టి గ్రద్దలకు వేయుదురు. [illegible] జంపి
చెప్పులను దానముచేయుదురు. నా సంగతియా, అది వేఱు.
నేను రాక్షసిని. నావృత్తి నాకు వచ్చినది. నా విషయము
గౌతమికి బాగుగాఁ దెలియును.

ఖానుఁడు: ఆడఁబోయిన తీర్థ మెదురైనట్లు, నీవే గౌతమి
పేరెత్తితివి.

మాయుల : ఒక్క గౌతమియే నాకాప్తురాలు. ఆమెను
[illegible]; అది [illegible] లొత్తును.
నా [illegible] ఎంత యున్నదో నాకే తెలియదు.
దానికంతటికిని గౌతమియే వారసురాలు.

ఖానుఁడు : నీకు వేయి నిష్కములను సమర్పింప వలయు
నని నా యభిమతము. వానిఁ దెచ్చితిని; పుచ్చుకొందువా?
మాయుల : మఱి యింతకాల మెందులకు వేచియుంటివి?

ఖానుఁడు వెంటఁదెచ్చిన ధనరాశిని మాయులమ్మ ముంగల
నుంచెను. మాయులమ్మ మందహాసముతో 'నావలన నీకేమి
కావలయును?' అని ఖానునిఁ బ్రశ్నించెను.

ఖానుఁడు : కుమారసింహుఁడను క్రూరకర్ముఁ [illegible]
డున్నాఁడు. వానికిని నాకును వైరము. వానిఁ [illegible]

కలనాను. అది హాస్యామూలమున నగు కార్యమునాను. విష ప్రయోగమున వాని నంత మొందించుటయే శ్రేయమని భావించితిని.

మాయల : అవును. ఆసంగతి నాకుఁ దెలియును. కుమార సింహుఁడు నీకుఁ బ్రత్యర్థి. హేమసుందరి కాతఁడు ప్రియుఁడు. తెలియును గదా! నయమున విషమునైన గ్రహింప నగును గాని, భయమునఁ బాలను గ్రాగించుట కష్టము. మఱి విషప్రయోగమునకు నీకు మార్గము?

భానుఁడు : నీవు సంకల్పింప వలయునేగాని, లేక పోవునా? నా లేఖ నీ హస్తగతాలంకారి. మనపన్నాగము పాఱుట కామె యుపకరించును.

మాయల : కుమారసింహునిపై నాకుఁ బగ లేదు. వానికి దారుణపాషాణము నీయను.

భానుఁడు : నీప్రజ్ఞను ఆలకించే నేనిచటికివచ్చితిని. ఎట్టులో యొకట్టుల నేనా కంటకమును బెకలింప వలయును. మఱివేయి నిష్కములిచ్చుటకును నేను వెనుఁదీయను.

మాయల : నీధనము నాకువలదు.

భానుఁడు : ధనమనిన నీకుఁ గాంక్ష యుండుటివిగదా?

మాయల : ఇష్టము పోయినది.

భానుఁడు : ఏల?

మాయల : అది నాయిష్టము. కుమారసింహునకు మతిభ్రమణము కలుగునట్లుమాత్రము మందులుమందు నిత్తును.

భానుఁడు : కాదుకాదు; వాఁ డున్మత్తుఁ డగునట్లిమ్ము.

మాయాదుల : నీకు మతిపోయినదా? మనస్సు భ్రమించిననే పిచ్చిపట్టును.

భానుఁడు : అంతమాత్రమైనఁ జాలును; చాల సంతసింతును.

మాయాదుల : సరి; నేనింక బోవచ్చును. గౌతమికి కబురు చేసెదను.

భానుఁడు : నేను సర్వదా నీకుఁ గృతజ్ఞుఁడనై యుందును. నేను నిన్నిట్లు ప్రార్థించితినని గౌతమికిఁ జెప్పకుము.

మాయాదుల : అధిక ప్రసంగమునకు దిగక ముందు వచ్చిన దారిఁ బట్టుము.

చావుతప్పి కన్ను లొట్టపోయిన చందమున భానుఁడు గహ్వరమును వీడి యావలఁబడెను. ఎంత యోచించినను మాయాదులమల్లి స్వభావమాతనికిఁ దెలియలేదు. 'మాయాదుల మల్లి అన్నంతపనిఁ జేసితీరును. కుమారసింహునకుఁ బిచ్చి యెత్తును. ఉన్మత్తుఁడై పరిభ్రమించును. వెఱ్ఱివాని నెప్పుడైనను జంపవచ్చును. అదియొక ఘనకార్యముకాదు' అని యనుకొనుచు భానుఁడు నగరాభిముఖుఁడై పోయెను.

పదియవ ప్రకరణము



స్నేహపాశము

ఘాతమది యెత్తి కొల్లు దీఁదాఁక నన్నె!

—శ్రీనాథుఁడు

గౌతమి యానాఁడే సాయంకాలముకోపల మాయల మర్రి [illegible]. గళము నలంకరించిన కుసుమ [illegible] గ్రహించి నేల ద్రాచినవిధముగా భానుఁడు పెట్టిన కష్టములఁ దలంచుకొని హీరాసుందరి [illegible]. శ్రీధరుఁ డెంతయో ఆమె [illegible]. 'అక్కా! నే నింక [illegible] ప్రతి [illegible] నిన్ను విడచి నే నుండను' అనెను.

హీరాసుందరి కన్నులఁ జొత్తి 'శ్రీధరా! నీ విచటనే నిలువుము. నాకుమాత్ర మెవరున్నారు? ఈ రాత్రికి స్వామి సన్నిధికిఁ బోయి వారి సెలవంది రమ్ము' అనెను.

ఇంతలో గౌతమి యచటకు వచ్చి 'ఏమమ్మా? హీరా! నీవు పునర్జన్మ మెత్తితివి గదా' అని హెచ్చరించుకొనెను.

'అక్కా! గౌతమీ! నీ హితోక్తులు నాకు విషప్రాయముగా నుండినవి. భానుఁ డంతటి మాయావి యనియు, అంత ఘోరకర్ముఁ డనియు నాకుఁ దెలియదు. పాదుషాయే సమయమున కచట సాక్షాత్కరింపకున్న నా మానసము పోవుట

యున్నంత, ముందు నా కుమారసింహుండు కూలియుండెడి వాఁడు కదా!' అని కంట నీరిడెను.

గౌతమి యామెఁ జేరి 'హీరా! నీకంట నీరు గాఱుచున్న దని నీ మాటలు తెల్పుచున్నవి. గతమునకు వగచి ప్రయోజనము లేదు. కాని ఒక్క సందేహము. నీకై నీవు ఖానుని యింటికి ఒంటరిగ రాత్రివేళఁ బోయితివని కుమారసింహు నకుఁ దెలిసినచో ఆతఁడు [illegible] భావించునో కదా' అని పలికెను.

హీరా : అక్కా! నా హృదయ మాతనికిఁ దెలియదా? నిజము నాతఁ డెఱుంగఁడా?

గౌతమి : అనుమానకుఁ గాదు. అతనిఁ గలుసుకొని వాని యభిప్రాయమును గనుగొందును.

గౌతమి చక్కఁగాఁ గుమారసింహుని కడకుఁ బోయి నది. ఆతఁడు గదియం దాసీనుఁడై యున్నాఁడు. వాని వదన ము గాంభీర్యసదనమై నిగూఢభావ ముద్రితమై యుండెను. 'కుమారసింహా!' అని గౌతమి హెచ్చరించుకొనెను. 'లేఁడు' అని కుమారసింహుఁ డనెను.

గౌతమిగుండె గభీలు మనినది : ఒక్కమాటలో నామె కంతయు నర్థమైనది. 'లే డనినది కుమారసింహుఁడే కదా' అని గౌతమి తేనినచ్చుఁ దెచ్చుకొని యడిగినది. అంతట నాతఁడు పరుషస్వరమున 'అవును; కాని పూర్వపు కుమార సింహుఁడు ఇప్పు డిక్కడ లేఁడు' అనెను.

గౌతమి : హీరాసుందరి పంపఁగా వచ్చితిని.

కుమార : మీ హీరాసుందరి యెవరు ? నే నెవరు?

గౌతమి : కాదు, కుమారసింహా ! నీవు కుపితుండవై యున్నావని నాకుఁ దెలియును. మాయలమాటలతో హీరాసుందరిని బై[illegible] చేఁబట్టవచ్చినాఁడు. ఆ కాంతామణి వట్టిఅమాయికురాలు. ఆమెను నీవు కాపాడితివి. ఆమె నిన్ను సదా కలవరించుచున్నది.

కుమార : ఏమో ! నమ్ము[illegible] నైనఁ [illegible] గాని స్త్రీల హృదయము లిట్టివని గ్రహింపరాదు.

గౌతమి : నేనుఁ జెప్పుచున్నాను గదా ! హీరాసుందరి నీకై పరితపించుచున్నది. తాను నీ వెక్కడ తప్పు తలఁచి యుంటివో యని తల్లడిల్లుచున్నది. ఆ మోహనాంగిని నీ వనుగ్రహించినఁ గాని బ్రతుకదు.

కుమార : ఆలోచింతును.

గౌతమి వెనుఁ దిరిగినది. అసంబద్ధములగు నాలోచనములతో నామె తలయుఁ దిరిగి పోవుచుండెను. 'హీరా కుమారుల ప్రణయనౌకకు భంగము కలుగునా? కుమారసింహుని సంశయాఘాతము దానిని ముంచి వేయునా! అట్లైన హీరాసుందరి ప్రాణత్యాగమొనరించుకొనును; అనారత బ్రహ్మచర్యవ్రతము నవలంబించును; వల్లికకుఁ బుట్టి, వల్లికను వికసించిన లతాంత మనాఘ్రాతముగ రాలిపోవలసినదేనా? ......కూడదు. హీరాసుందరిని కుమారసింహుఁడే వరింప వలయును. ఇది జరుగును. జరిగి తీరును ...... నిజమే. తిక్తౌషధమునిచ్చియు వైద్యుఁడు వ్యాధిని కుదుర్చుటలేదా ?

సువర్ణము సన్నిపాత్రేనియు అగసాలి యాభరణములను జేయుటలేదా? భావము ప్రధానముగాని, బాహ్యకర్మ కాదు.'

ఇట్లు భావించుచు గౌతమి త్వరగా మాయలమల్లి కడకుఁ బోయినది. అప్పటికి భానుఁ డస్తంగతుఁడు కానుండెను. బాహ్యజగత్తి నంధకారము వ్యాపించుచున్నది. కాని గుహాంతర్భాగమునందు మాత్రము కుండమునందలి కాంతులు ప్రజ్వలించుచు వెలుఁగు నిచ్చుచుండినవి. మాయలమల్లి గౌతమినిఁ గాంచి 'సంకల్ప మనిన నిట్లుండవలయును. నీకు శతాయువు. అనుకొనుచునే యుంటిని; నీవును వచ్చితివి' అని అనెను.

గౌతమి : నా హృదయము వ్యాకులముగా నున్నది. నా యీప్సితార్థము చేతిలోనిదై చిక్కి చెడిపోవుచున్నది. ఏమి చేయుదును ?

మాయల : నేనున్నానుగా ?

గౌతమి : అందులకే వచ్చితిని.

మాయల : ఏమి కావలసినను దీసికొనుము.

గౌతమి : నే నిచటఁ బెద్దకాలము నిలువను. వశ్యౌషధము నాకు రవంత కావలయును.

మాయల : ఎవరి కిచ్చుటకు ?

గౌతమి : కుమారసింహుఁ డను వానికి. హీరాకుమారి ప్రణయ సుధాపూరమును జైరాంభానుఁడు కలంచినాఁడు. దానిని శాంతింపఁ జేయవలయును.

మాయల : అతఁ డిచటికి వచ్చియుండినాఁడు.

గౌతమి : జైరాంభానుఁడా ? ఎందుకు ?

మాయల : ప్రాణహారణౌషధమును నీచేతఁ గుమారసింహున కిప్పించఁ జేయుటకే

గౌతమి : క్రూరాత్ముఁడు. నేమంటివి ?

మాయల : మొగనాఁడే నిర్మించితిని. కాని దానిని నీ కీయను. మఱియొకనైన నిచ్చియేయుందును.

గౌతమి : అది నాకుఁ దెలియదా?

దైవానుకూలమైన భాగ్యమును మాయలఫక్కి మెచ్చుకొనినది. వాని యదృష్టమే గౌతమిని తన గుహకు దెచ్చుకొనివచ్చి యుండు నని యామె భావించుచు గుహాంతర్భాగమునకుఁ బోయి కొంతసేపటికిఁ దిరిగివచ్చి 'ఇదిగో ఈ చూర్ణము, సూదిమొనయంతయైన నుండదు. దీనిని మధుర పదార్థమునఁ గలిపి తినిపించుము, కొంతకాలము పాటు వికటించిన ట్లగపడునుగాని ఆవలఁ బ్రభావమును బ్రకటించును.' అని యొక పొట్లమును గౌతమిచేతఁ బెట్టెను.

గౌతమి ఘనతరామోదమున దానిఁ దీసికొని 'అమ్మా! మఱి యొకమాఱువత్తును' అని బయలు దేఱెను. అంధురాలయ్యును ఆమె ప్రతిభ యెట్టిదియో గాని క్షణములోపల నామె పురమును జేరుకొనినది.

గౌతమి త్వరగా మిఠాయిదుకాణమునకుఁ బోయి మధుర పదార్థములను విలచుకొనినది; పక్కీరము నడిగితీసికొని వాని నందుంచి మరలుమందు నందొక భాగముపై జల్లినది. అంత నా పాత్రతోఁ గుమారసింహుని కడకుఁ బోవ సమకట్టినది. కాళ్ళు తడఁబడినవి కాని నిశ్చితార్థము త్రాణ నిచ్చినది.

అప్పటికి రాత్రి రమారమి తొమ్మిదిగంటలై యుండెను. హీరాసుందరి సమ్మోహనాకారమును దలంచుచునే కుమారసింహుఁడు భోజనముచేసినాఁడు. త్రిలోకసుందరమగు హీరాసుందరి సౌందర్యమును భావించుచునే కుమారసింహుఁడు తాంబూలచర్వణ మొనరించుచున్నాఁడు. 'శ్రీకరణంబులని సేవఁ బ్రీతిఁ జేయుము, వేచియున్నది. నీదాసి ప్రేమమూర్తి' అను సందేశమును బంపిన హీరాసుందరి ప్రేమాతిశయమున మునిఁగి వ్యాకులమనస్కుఁడై యుండెను. అంతలో గౌతమియు వచ్చినది.

ఆమెనుగాంచి 'నాకేమి యేమో తెచ్చుచున్నట్లున్నది?' అని కుమారసింహుఁడు సస్మితాననమున ప్రశ్నించుకొనెను.

'ఇవి మధురాహారములు; నీ కిష్టమైనవి హీరాసుందరి పంపెనని' అని గౌతమి కంఠస్వరమునఁ బలుకుచుఁ బళ్లెరమును ఆతనిముందు పెట్టెను.

'అనురాగమధురములగు నా ధన్యవాదములను హీరాసుందరి కర్పింపుము' అని కుమారసింహుఁడు గౌతమితోఁ బలికెను.

అచట నొక క్షణమైన నిలుచుటకు గౌతమికి సాహసించలేదు. 'హా' యను నాద మామె కంఠమున వెలువడనుండినది గాని, ఆమె దాని నట్లే యణఁచుకొని 'ప్రొద్దుపోయినది' అని బయలు వెడలినది. కిటుకుబడి పరుగెత్తిపోయినది.

కుమారసింహుఁ డానందమును సహించినాఁడు; సమ్మోహన శిఖరమును జేరినాఁడు. సంకల్పసిద్ధి కలదని కేకబెట్టినాఁడు; స్నేహసుధను గ్రోలినాఁడు. కడుంగడు విస్తారమగు సామ్రాజ్యమే లభించినట్లాతఁడు భావింపసాగినాఁడు. స్వర్గరాజ్యమే

హస్తగతమైన ట్లాతఁడు తలంప మొదలిడినాఁడు. 'హీరా విలాసము మధురము. హీరావాక్కులును మధురములే. హీరా[ప్రసాద]ము లీ మధురాహారములు సైతము మధురాతి మధురములు.' అనుకొనుచుఁ గుమారసింహుఁడు సేవింప నారంభించెను.

ఒకఁటి రెండు పదార్థములను దినెను. మూడవ వస్తువును బెదవిఁ జేర్చినాఁడు. దుంపు తలకెక్కినది. కన్నులు పచ్చనైనవి. చిత్తము చలించినది. ఉన్మత్తుఁడనొక్క మాఱుగా లేచినాఁడు. గ్రుడ్లుమిటకరించినాఁడు; చిందులు వేయ సాఁగినాఁడు. ఒక్కపెట్టున వీథిలోనికి దుమికినాఁడు. నోటికి వచ్చిన ట్లాతఁ డేమేమియో వదరుచుండెను. "మధురపదార్థము లెన్నాళ్ళు? మనుష్యు లెన్నాళ్ళు? ఐశ్వర్య మెన్నాళ్లు? అనువు లెన్నాళ్ళు? అదిఁగో పసుపు! ఇదిఁగో మునుఁగు! పెండ్లి యైనఁగాని పిచ్చి కుదరదు, పిచ్చికుదిరినఁగాని పెండ్లి కాదు... 'చంద్రప్రసూనాద్యుల సేవించు సరవిగాక కుముదినీ పద్మినుల కొండు కొలువు గలదె' ...... కోఁతి జల్తారు కుళ్ళాయిఁ బెట్టుకొన్నది; పూలదండ వేసికొన్నది; అద్దము చూచుకొన్నది; కోతిపుండు బ్రహ్మరాక్షసి ... ...జాతి తండకు యినుపతెడ్డు. రోషములేని బంటుకు మోసములేదు. సాగిన పడవలె; జారిన పడవలె. నమ్మితి రామన్నా అంటే నాయంతవానినిఁ జేయుదు ననినాఁడట ...... నమ్మి నానఁబోసిన పుచ్చి బుఱ్ఱలైనవి; పాపిసొమ్ము పసులపాలు, ద్రోహి సొమ్ము దొంగలపాలు." అన్నియు వెఱ్ఱి మాటలు. ఎంతయని వ్రాయుదుము! ఆకటా! కుమారసింహునకుఁ బిచ్చిపట్టినది.

[illegible] ప్రకరణము



ఒక్క బాణమున రెండు పక్షులు

[illegible] గలదే ధర్మచింత !

—ధరణీ దేవుల రామయమంత్రి

ఏనాడో మహాత్మ్యవ[illegible]రము. [illegible] యుక్తి ప్రయోగము చేయుంగవలసి యున్నది. అందుచే [illegible] పిలువనంపెను. ఆ వార్తను విని మహాత్ముడు [illegible] సాత్వికాముని [illegible] ఖానుని యింటికిం బోయెను. [illegible] అప్పటికి సంజ [illegible] యగుటచే [illegible] తిరిగివచ్చునని మహాత్ముడు వేచియుండెను. రాత్రి పదిగంటలైనది; కాని ఖానుడింకను రాలేదు. [illegible] కదలక తప్పదు. కాపలా వానిని వెదకుచు మహాత్ముడు బయలు దేరెను. [illegible] ఖానుని సేవకుడొకడు [illegible] 'వారు సర్దారు సద్గురుస్వామి యాత్రకు వెళ్లినారు. ఇప్పటికీ తిరిగి వచ్చుచునే యుందురు' అని చెప్పెను. మహాత్ముడు ఖానుని కలియకయే పోయెను.

[illegible]ఖాను ప్రకృతి నాగుపాము వంటిది; పగబట్టిన విడుచు స్వభావము వానిది [illegible]. సద్గురుస్వామి యాత్రమమున క్రీడలు జరుగును, వానిని చూడవలయునని ఖానుడచటికి పోయెను. కాని క్రీడలు ముగిసిన పిదప నాతడు తిరిగి వచ్చుచుండెను.

ఆ మార్గమునకు ఇరుప్రైపుల(బాదపశ్రేణి కలదు. అంతయు ఫలవృక్ష బంధురముగా నుండెను. అది పుర బాహ్యప్రదేశ మగుటం జేసియు, అందును రాత్రికాల మగుటవలనను జన సంచారము లేకున్నది. చెట్లపైని కీచురాయిపిట్టలు రొద సేయుచుండెను. ఖానుని పదతాడనములకు పృథివి యదరు చుండినది. 'ఖానునితోం గయ్యమునకుం గడంగిన నిముసమే, వాడు స్వతంత్రవదన గహ్వరమునం జొచ్చినాడు. మఱి వాడు గతాయుష్కుడే కదా! ఎంతకాలమునకు వాడు తప్పి తిరుగం గలడు? నేడుకాకున్న రేపైనను వానిపని పట్టక పోనను. కాలభుజంగ మస్తకమునం గాలూనియుం బ్రాణ ములతో నుండుటయా?' అని యనుకొనుచు ఖానుం డపథ మున నగరాభిముఖుండై వచ్చుచుండ, దూరమునం దనకభి ముఖముగ నొకమానవుడు వచ్చుచుండుటను గమనించెను. తోడనే ఖానుడు పల్లవితాంతరంగుడయ్యెను. 'వాడే వీడై యుండును. చేతజిక్కిన పక్షిని విడిచిపుచ్చ రాదు' అని నిర్ధారించుకొని ఖడ్గమును దూసి దారికడ్డముగానిలిచెను.

జాగ్రత్తగ్రుడగు నావ్యక్తియు వానినంతలో సమీపించెను. అతడు ఖానుని గుర్తుపట్టెను. చూపుతోడ వాని గుండెలు పగిలినవి. పైప్రాణములు పైననే లేచిపోయి నట్లయినవి. బైరాంఖానుని ప్రళయ రుద్రాకారమును చీకటి యైన నేమి యావ్యక్తి కాంచగల్గెను. 'బాబాజీ! నీ భృత్యామాత్యభృత్యుడు శ్రీధరుడు నిన్నుం బ్రాణభిక్ష నర్థించు చున్నాడు' అని యాతడు కేలుదోయి ఫాలమునం జేర్చి వినయపూర్వకముగాం బలికెను.

వాని [illegible] ఖానుఁడు దిక్కులు [illegible] వికటాట్టహాస మొనరించుచు 'ఓరీ! [illegible]! నిలిచి ముందుగ నా మాటకుఁ బ్రత్యుత్తర మిమ్ము. [illegible]? మర్లెత్తి పోంకితివా, నిన్నొక్క చీల్చి కుక్కలకు వేయుదును' అని కాలితోఁ దన్నెను.

శ్రీధరుఁడు [illegible] కోదన మొనరించుచు 'బాబాజీ! నేను నిర్దోషను. నన్ను రక్షింపుము! నాకే మియుఁ [illegible] కొక్క ముఖ్యమైన దాచక చెప్పెదను' అని [illegible] బలికెను.

పైఠాంఖానుఁడు [illegible] శ్రీధరుని [illegible] 'ఓరీ! [illegible]! [illegible]. నాకుఁ [illegible] సమాధానము చేయవా. [illegible] చీల్చి కుక్కలకు [illegible]ముదును. నిన్ను [illegible]గాఁ గోయుదును. చెప్పుము. నీ సోదరిని హీరా[illegible] [illegible] నాకుఁ దాచ్చెద నని చెప్పితివా, లేదా?' అని గద్దించెను.

'అవును' అని శ్రీధరుఁడు వడవడ వణఁకుచు ననెను.

ఖానుఁడు : అయిన నట్లెందుకుఁ జేయలేదు?

శ్రీధరుఁడు : అంతలోనే నాఁడు నా సోదరి హీరా కడకుఁ బోయితిని.

ఖానుఁడు : పోయి, పిదప మాటమాటను జెప్పితివి?

శ్రీధరుఁడు : బాబాజీ! నే నట్టి వంచకుఁడను గాను. అప్పటికే హీరా మీ సాక్షమునకు వచ్చియుండినది.

ఖానుఁడు : వాఁ డొక వీరోత్తముఁ డని కుమారసింహుని నెంటఁ బెట్టుకొని వచ్చితివి కాఁబోలు!

శ్రీధరుఁడు : నే నంతటి ద్రోహిని గాను. బాబాజీ! కుమారసింహునకు గౌతమి చెప్పినది.

ఖానుఁడు : పాదుసాకు ?

శ్రీధరుఁడు : అవును.

ఇంతలోఁ జెట్టు క్రింది పొదలో నేదియో యలికిడి యైనది. ఖానుఁ డా చాయలఁ జూచి యేదియో జంతువై యుండునని భావించి శ్రీధరునివైపు 'ఓరీ! బైరాగిఖానుఁడు నీ పాలిటికి కాలుఁడు. నేటితో నీవు సరి. నీ ద్రోహాచరణమునకు బహుమాన మిది' అని బాకుతో నాతని పొమ్మున గ్రుచ్చెను. ఆ ప్రహారమునకు 'అయ్యో' అనుచు శ్రీధరుఁడు నేల కొఱిగెను. 'కుటిలాత్మా! చావుము' అని ఖానుఁడు గర్జిల్లుచు ఖడ్గము [illegible] శ్రీధరుని కంఠమున మరలఁ బొడిచెను. శ్రీధరుని ప్రాణపతంగ మప్పుడే దేహపంజరమునుండి యెగిరిపోయినది. రక్తప్లావిత మైన కరవాలము నాతఁడు ముద్దుగొని '[illegible] రాజమా! నీధర్మ మింకను నెఱవేఱ లేదు. నా పథమునందలి ప్రతిబంధకము నొక్కదానిని మాత్రము నిర్మూలించితివి. కావలసిన కార్యము ఇంకను ముందున్నది.' అని సంతుష్టాంతరంగుఁడై బయలు దేఱనుండ, ఆశ్రమమునుండి వచ్చుచుండు మనుజుల మాటలు దూరమునుండి వానికి వినవచ్చెను. తన దుష్కృత్య మెక్కడ బయలగునో యని ఖానుఁడు భయాక్రాంతమానసుఁడై యా చోటుఁ బాసి చన సమకట్టెనుగాని, పట్టి

[illegible]మునుండి యా[illegible] దన్ను [illegible] శోక మానసుండై గాంచెను. ఖానుని కపుసు ముందు [illegible] వారాయి, వెనుక [illegible] గోయిగా నుండెను. [illegible] త్రము [illegible] నేరము [illegible] నని ఖానుండు గమ నించి [illegible]మును వొలంగి ప్రక్క నుండు [illegible] దాగు కొనం దలంచెను. కాని యంతలో వాని [illegible] [illegible]కుమారసింహుండని [illegible] వెత్తి యెత్తినదని యాతం డెఱింగియుండెను. ఊరక యా[illegible] చుండు [illegible] వినియుండెను. "[illegible] యెంతచెప్పు ? ఎంత భాగ్యము ! నా యదృష్టము కుమార సింహు నిచటికి [illegible]. వానిని [illegible] [illegible]..... [illegible] తోసులేక [illegible]. [illegible] [illegible] వచ్చుచున్నట్లున్నది. ఎట్లు సాధ్యము ?" ఖానుం [illegible] భావించుచుండు నంతలోఁ గుమారసింహుని యసంబద్ధ ప్రలా పములును, స్పష్టముగా వినవచ్చెను. "నిన్ను విడువ నా కిహంబున నెలవు లేదు, వెన్నెలను విడి చంద్రుండు వెలుఁగ లేడు.....[illegible] పక్కబొమ్మ [illegible] [illegible]. ముప్పదేండ్లు నాముం జేసి మూల నుండు ముసలమ్మను [illegible]. [illegible] [illegible] వదలి [illegible]? గట్టి విడిచి [illegible] [illegible]! [illegible] [illegible]. [illegible] [illegible]! వన్నెచీర [illegible] [illegible] [illegible] [illegible], [illegible] [illegible]. [illegible] [illegible] తిరగవలయును," అని [illegible] [illegible] కుమారసింహుండు ఖానుని సమీ

పించెను. మతిభ్రంశము వలన నాతఁడు మద్యపానమత్తుని క్రియఁ దూలి పడుచుండెను. ఖానుని మనోవిషయం బసంఖ్యాకము లగు భావము లొక్కమాఱుగా బొడఁగట్టినవి. కుమారసింహు నొక్కపెట్టునఁ జంపుటకు ఖానుని ఖడ్గము సిద్ధపడినది కాని, అంతలో దగ్గఱకు వచ్చిన మనుజు లెక్కడ కనుగొందురో యని ఖానుఁడు కొంచెము జడిసెను. కాని కోపించిన కాలసర్పము మానునటయా? మెఱుపు మెఱసి నట్లు ఖానుని కరవాలము లేచినది. అది చూచినంతగా నాతఁడు రుధిరసిక్తమైయుండిన తన ఖడ్గమును బడవైచి దాని చేతియందుంచి దాని బట్టుకొని 'రండు! రండు! హత్య! హత్య! ఘోరహత్య! హంతకుఁడు చిక్కినాఁడు. హంతకుఁడు చిక్కినాఁడు.' అని బిగ్గఱగా నఱచెను. వెంటనే బాటసారు లిద్దఱును ఒక్కపరుగున నచటికిఁ జేరుకొనిరి. వారిఁ గాంచి ఖానుఁడు 'వీఁడీతనిఁ జంపినాఁడు. అదిగో సమయమునకు నేనును వచ్చుచుంటిని. చూడుఁడు. ఈహతభాగుని యుసురులఁ గొనిన కరవాల మింకను వీనికరములయం దేయున్నది' అని బైరాంఖానుఁడు నాయాగంతుకులకు నచ్చఁ జెప్పెను.

మొదటివాఁడు : ఔను. అగపడుచున్నది. ఈహంతకుఁ డెవరు?

రెండవవాఁడు : కుమారసింహునివలె గన్పడుచున్నాఁడు.

మొదటి : ఈచచ్చినవాఁడు?

ఖానుఁడు : నగ్నకస్వామి శిష్యుఁడు శ్రీధరునివలె నున్నాఁడు.

రెండవ : అయ్యో! పాపము! చాల [illegible] అన్న విద్యా పరాయణుడు.

మొదటి : వీని కేమి పోగాలము వచ్చినది? ఈ వైద్యము నకుం బిండెములకు [illegible].

[illegible] : ధర్మపత్ని [illegible] పాపపు [illegible] డనినైన గమనింపక [illegible]మును [illegible] వీని [illegible] పోవుచున్నారు. వీనిని [illegible].

రెండవ : నీ వెవరు?

[illegible] : [illegible] నిమా తను [illegible] నన్నుం [illegible]!

ఇంతలో నెచటినుండి వచ్చినాడో [illegible], [illegible] డచటి కరుదెంచి 'పాపాత్ములను [illegible] [illegible]. అవతల కార్యమేమిటి; [illegible] నలయుచున్నావు' అని [illegible]. ఖానుం డాశ్చర్యమున [illegible] [illegible] 'నీవిచటికి వచ్చి యెంతకాలమైనది? ఇంతకాలము నెచట నుంటివి?' అని యడిగెను.

'వ్యవధి లేదని విన్నవము. పాపమా [illegible] [illegible] పను' అని మహాత్ముడు మాయమైపోయెను.

'మహాత్మా! ఇప్పుడు సమయమునకు వచ్చితివి. ఈ హంతకుని బంధించి వెంటం గొనిపొమ్ము' అని ఖానుం డాలెని

తాజ్ఞఁజేసెను. 'ఇతఁడు కుమారసింహుని వలె నున్నాఁడు. హత్యాచరించిన దీతఁ డేనా?' అని మహమ్మ దడిగెను.

'ప్రభువా! నీకు వలము. హత్యచేయుచుండఁగా గన్నులారఁ గాంచితి' అని ఖానుఁడనెను.

మహమ్మదు మాటాడలేక కుమారసింహుని బంధించెను,

కుమారసింహునకు శిరస్సు త్రిప్పినది. 'నా కేమియుఁ దెలియదు' అని [illegible]

'ఏమో! సర్కారు ఆజ్ఞ' అని మహమ్మ దనెను.

పదిరెండవ ప్రకరణము

—•—

సమయస్ఫూర్తి

[illegible]

[illegible]

—గౌరన మంత్రి.

శ్రీధరుండు హతుండయ్యె నని విని హీరాసుందరి పిడుగు పడినట్లు [illegible]. ఆమె పరిదేవనమునకుఁ [illegible] [illegible] కుమారసింహునిపై [illegible] [illegible] శ్రీధరుండు [illegible] ప్రమాదము, కుమారసింహుండు లేని జగము హీరాసుందరికి [illegible] శూన్యప్రాయమై కన్పట్టినది. కుమారసింహునకు [illegible] దని వినినప్పుడు హీరాసుందరి [illegible] తెల్లవోయెను. [illegible] వస్త్రము [illegible] స్వప్నమందైనఁ దలంచినది కాదు.

'[illegible]! [illegible]! ఈ లోకమున నా కింకఁ దావు లేదు. నా సోదరుండు పోయినాఁడు, సుందరుండు పోనున్నాఁడు. [illegible] విషమును గాని నా కిచ్చి పుణ్యమునఁ బొమ్ము' అని హీరాసుందరి వాపోయెను.

'హీరా! నేను పాతకురాలను. నిన్నుఁ బ్రేమించుట లేదేమో యని కుమారసింహునకు మదుపుమందు పెట్టితిని; కాని [illegible] మది చలించినది. హీరా! ఇది పిచ్చి కాదు; మతిభ్రంశము; తాత్కాలికముగా విక

[illegible] ఆపల సహింపఁ జూపు నని మూఁడులక్షల్ని చెప్ప [illegible]' అని [illegible]గెను.

[illegible]! ఇట్టిది కూర్పంచక యెంతపని చేసితివా! [illegible], అహో! నీని కేది దారి?' అని శోకవ్యాకులయై యడిగినది.

'అహా! హీరా! భగవంతుఁ డున్నాఁడు. శ్రీధరునేమి? [illegible] కాత్యాఁ గావించు టెట్లు? ఇం దేదియో రహస్య మున్నది. ఈ రహస్యము నుద్ఘాటించి, సత్యమును బయలుపఱతును. కుమారసింహునకు బంధవిమోచనముఁ గలిగింతును. శ్రీరామునకు కన్నియను [illegible]. ఈ మహానాటకమునకు వాఁడే సూత్రధారియై యుండును. నాచేతో నాటాడ వచ్చెద నుండుము' అని గౌతమి చెప్పెను.

హీరాసుందరి కనుఁగొనల బాష్పకణములు గొనగొని [illegible] నాను కెడుపుహాయి 'అక్కా! గౌతమీ! నీ కేమి మతిపోయినదా; ఘానునియింటి నాకుఁ బట్టిన గతిని మఱచితివా? వలదు. వలదు. నీవు పోవలదు. వాఁడు రాక్షసుఁడు' అని యడ్డుచెప్పెను.

కాని గౌతమి చెఱఁగునఁ గన్నులు తుడుచుకొని 'హీరా! నీకు పోలె నాకు సౌందర్యమా? చట్టుబండలా? నా కురూపమే నాకు శ్రీరామరక్ష. కటికికక్కసుఁడును నాపైఁ గన్ను వేయఁడు. నా కష్టకాలము. నా సమస్యను నేనే పూరింప వలయును; నా పన్నాగమును నేనే పడఁగొట్టవలయును. కుమారసింహుఁడు ఘోరమాంతకుండుగా కారాగారమున

[illegible] మన మిచట [illegible] పరమాన్నములతో [illegible] పుల [illegible] ?' అని బిరబిర పోయెను.

అనె [illegible] సాక్షముః జేసెనెన. భానుః [illegible] గాంచి [illegible] తలవంపులు [illegible] తన యూహలకు [illegible] గౌతమి — తన దారి [illegible] నిలిచియుండు గౌతమి — [illegible] తానే తలవనితలంపుగా తన యింటికి నడచి [illegible] వైరాంఛానుని [illegible] ములః [illegible]. కాని భానుండు మాయావి మండు. ఆతని [illegible] భావము [illegible] లేదు. [illegible] వాక్చా[illegible] నని [illegible] విశ్వాసము. మాటల [illegible] వరము లిత్తు రనిన మానవు [illegible] ంములకు వచ్చినదో, [illegible] భానుండు తలంచి గౌతమిని గాంచి 'గౌతమీ ! క్షేమమా ! [illegible] వచ్చితివి ?' అని [illegible].

గౌతమి : నీ దర్శనార్థమే. కుమారసింహుండు బంధింపబడియె నంట గదా !

భానుండు : అవి [illegible]. వాండు శ్రీధరుని హత్య గావించెనంట.

గౌతమి : శ్రీధరునియెడ వానికి వైరము లేదు.

భానుండు : ఏల లేకుండును ? కుమారసింహుండు వాని సోదరిని వలపించుకొనెను గదా ? వాని నెయ్యము వాని కిష్టము లేదు.

గౌతమి : అని నీకెట్లు తెలియును ?

ఖానుఁడు : క్లిష్టము లగు రాజకీయముల నవలీలగఁ జక్కఁబెట్టు ప్రతిభగల నాకీవిషయము నెఱుఁగుట కొక్క లెక్కయా? అట్లని శ్రీధరుఁడే నాతోఁ బ్రస్తావించి [illegible] అని ఖానుఁడు లేచి 'నేను బోవలయును' అని పోనికిఁ బోవ సాగెను.

'నేను వచ్చినపని కాలేదు, బాబాజీ! కుమారసింహుని తల్లికిఁ బిచ్చిపట్టి యున్నది. వెఱ్ఱివాని చేష్టలకు విలువ యేమున్నది? అర్థమేమున్నది?' అని పలుకుచు గౌతమి భైరాంఖానుని సాగనంపుటకుఁ గూడ వెంబడించుచుండెను. ఆతఁడు 'అది యొక వేషము.... కాదు, కాదు; గౌతమా! కుమారసింహుఁడు ప్రాణాహుతితోఁ బ్రేమబంధమునకు [illegible]గినాఁడు. ఈనాఁటికి ట్లనుభవించుచున్నాఁడు' అని పలికెను.

గౌతమియు నిలువఁబడి 'బాబాజీ! ఆరహస్యము నాకుఁ దెలియును. అదియే కాదు, మఱియొక రహస్యము కూడ తెలియును. మాయలమల్లి నాకుఁ జెప్పినది' అనెను.

ఖానుఁడు చకితుఁ డయ్యెను. 'పాడుముండ మాయలమల్లి చెప్పియేయుండును. అందులకు సందియము లేదు. గౌతమి యారహస్యమును బ్రకటించెనా, నాకు ముప్పు తప్పదు. కుమారసింహుని పై విడుచుకొని పడనుండు భూతము నా నెత్తురుఁ బీల్చును. మోసమునకు మోసమే ప్రతిక్రియ' అని యాతఁడు తలంచి నిర్లక్ష్యముగా 'గౌతమీ! మాయలమల్లి

సన్నేమిచేయును? ఆ రహస్యమేమనినేను మాయలమల్లి నొక్క నిముసములో మట్టుపెట్టుటకే నాకున్నది' అనెను.

అంతటను గౌతమి సగర్వముగా 'బాబూజీ! ఎప్పటికిఁ గాని ధర్మమార్గమునకుఁ హానిలేదు. దుర్మార్గమునకు తాత్కాలికముగాని శాశ్వతముగాదు' అని వచించెను.

'ఈ ధర్మప్రశ్నములన్నియు నాకుఁదెలియును' అని ఖానుఁడనెను- 'తెలిసియేనా యింత ఘోరాచరణంబునకుఁ గడఁగినది? విషౌషధము నిచ్చుటకై నీవు మాయలమల్లి నడిగినది నేను గ్రహింపలేదనుకొంటివా? మాయలమల్లి పాదములపైఁ బడి పడి పతి ప్రాణశోకకౌషధము ననుగ్రహించునట్లు ప్రార్థన చేసినది నాకుఁ దెలియదనుకొంటివా? ఆ మాయావినియు, కన్నులులేని నాకంట దుమ్ముఁగొట్టి నాకా మందిచ్చినది. నేనును నా యుత్సాహము కొలఁది దానిని కుమారసింహున కిచ్చితిని. పాపము! కుమారసింహుఁ డీకాలపువాఁడు కాఁడు. అతఁడు సత్యసంధుఁడు; స్నేహపాత్రుఁడు. భోగముల నవి యెఱుఁగక అతఁడల్లే యీ యౌషధమును సేవించినాఁడు. కడకపవాదమునకు గుఱియై కారాఁ బడినాఁడు. బాబా! కుమారసింహుఁడు నిరపరాధియని నా యంతరాత్మ ప్రబోధించుచున్నది. వానిని విడువుము. ఇట్లు వేఁడుకొనుటకే నీసన్నిధిమునకు వచ్చితిని' అని గౌతమి ప్రార్థించెను.

ఆ యద్భుత బాలిక యూహాబలమునకును, వాద పటిమకును, మనోధైర్యమునకును శైతాంఖానుఁడు విస్మయ పరీత చేతస్కుఁడై ముక్కున వ్రేలుంచుకొనెను. ఆతఁడా మొమాటల

నాకర్ణించి 'గౌతమీ ! కుమారసింహుఁడు జయరాధి. వానికి మారణదండన తప్పదు. నిన్న ప్రాతఃకాలమే వానికు [illegible] యైనది' అనెను.

వెంటనే గౌతమి యదరిపడినది. ఆమె ముఖాంబుజము జేవురించినది. 'ఔనా! ఆజ్ఞాపాలన మెట్లు జరుగునో చూచెదను. హంతకుఁడవు నీవు; కుమారసింహుఁడు కాఁడు. [illegible] సాక్షులున్నారు. పాదుషా సన్నిధికిఁ బరువెత్తెదను; అంతయు విన్నవించెదను. సార్వభౌముఁడు న్యాయసంవేది; ధర్మమును పాలించును' అని గౌతమి పోవ సమకట్టినది.

జైరాంఖానుఁ డంతలో నొక్క [illegible] [illegible] రోమశోణితమై [illegible] 'పట్టుకొనుడి! [illegible] బడి ప్రస్థానము' అని [illegible] గౌతమిని [illegible] గ్రోసినాఁడు; [illegible] కట్టినాఁడు; [illegible] బము మూసి గొళ్ళెము బిగించినాఁడు; వెడలి పోయినాఁడు. వ్రాయుట కింతయైనది గాని అంతయు నిమేషకాలమున జరిగినది.

గౌతమి బంధనమునఁ బడిపోయినది. ఆమె నెలికిలఁ గ్రిందఁ బడి కూర్చున్నది. లేవఁబోయినది. తల దిమ్ముపట్టినది. మోఁచేతికి దెబ్బ తగిలినది. తడివి చూచుకొనఁగా జేతికిఁ జల్లఁగాఁ దగిలినది. నెత్తురు కారుచున్నదని తలంచి పయంట కొంగుతో నద్దుకొనినది. ఆ బాధతోడనే యెట్లో లేవఁగలిగినది; కాళ్ళు మొద్దువారినవి. ఆమెకు దిక్కు తోఁపలేదు.

'హా హా ! నీ ధర్మ్యము, నన్ను వివాహము నాపై నీకు సాధించుటకు ? నీకు సాధ్యముండునా, నన్ను వివాహము' అని మారామె గదియందలియు విడువుచు నుయ్యిపై సాగినది. గదికి వెలుపలనున్న నాటకుల [illegible] గోడలను విరిచి చూచినది. బయటం బయట కెక్కుడను మహార్ణము గానరాలేదు. 'హా హతవిధీ ! ఎంతం జేసితివి ?' అని యామె యొకయెడం [illegible] మొదలిడినది. కాని యామె యాక్రందనములన్నియు గహన విలాపములైనవి. ఆ మెను విను వారెవరు ?

వైరాంఖానుండు హాజారమునం జేరి సోఫాపై వ్రాలి హాయిగా హుక్కా బీల్చసాగెను. తీంగెలు [illegible] వాయువునందు తేలిపోవు ధూమము [illegible] వివాహమునకు, వివాదమునకు సమత [illegible] అప్పుడవి [illegible] ఒక గ్రుడ్డిముండ నన్ను [illegible] యును. నేను వదరుబయా? అది యింక సందే చిక్కికి చావకే తప్పదు. ఆ పితామహునకే వచ్చిన వచ్చుంగాక! దానికి బంధ ముక్తి మాత్రము కలుగదు. అహా! ఎంత [illegible] ఎంత యానందము ! నా మనోరథప్రాప్తికి రెండు [illegible] ములు తొలంగినవి. ఇంకం గుమారసింహుండా? నాండు జీవ చ్ఛవమై చెఱసాలం బడియున్నాండు. రేవు ప్రాతఃకాల మూఁడుగంటలకు [illegible] కంబము నెక్కును ; హీరాసుందరి యింక నాకుం గాక మఱెవరికి దక్కును?' అని భావించుచుండ మహమ్మదునచ్చి సలాము నొనరించి నిలిచెను. 'మహమ్మద్ ! చాలాదూరమువచ్చితివి?' అని ఖానుండు స్వాగతోక్తు లాడెను.

'తమ దర్శనార్థమే' అని మహమ్మదు చేతులు నలుపు కొనుచుఁ బలికెను.

ఖానుఁడు: విశేష మేమి?

మహ: ఏమియు లేదు. ఒక్క రహస్య మున్నది.

ఖానుఁడు: ఏమది?

మహ: శ్రేపుదయము కుమారసింహుని యురిదీయుదు రఁట.

ఖానుఁడు: ఇది రహస్య మెట్లగును? ఈ విషయము పౌరుల కందఱకుఁ దెలియును.

మహ: కాని కుమారసింహుఁడు నిరపరాధి కదా! ఈ రహస్యము వా రెఱుంగరు.

ఖానుఁడు విభ్రమాక్రాంతుఁ డయ్యెను. 'అసలుసంగతి నీ కెట్లు తెలిసినది? నా సంశయము నిరాధారము కాదా! అని యాతఁడు మహమ్మదుచేఁ జెప్పించి మాటను లాగఁ దలంచి 'మహమ్మద్! అపరాధి కుమారసింహుఁడు కాకున్న మఱెవ్వరని నీ భావము?' అని యడిగెను.

మహ. నీకుఁ దెలియకున్నఁ గదా, నన్నడుగుటకు?

ఖానుఁడు: నీనోటఁ గూడ వినవలయును.

మహ: బాబాఖాన్! పాదుషాయాజ్ఞానుసారము నాఁడు మీ యింటికి వచ్చితిని; నీవు లేవు. నీవు సన్న్యాసిస్వామి యాశ్రమప్రాంతములకు వాహ్యాళి వెడలితి వని విని యా వైపుగా వచ్చితిని. అప్పటికే మార్గమధ్యమున నీవు శ్రీధరుని

భూషించుచుంటివి. ఆ గాఢాంధకారమున నీవు చేసిన [illegible]
చేసిన కొంటిని. క్రోధభాషణముల దారుణాకారముతో
నుండు నిన్నుఁ గాంచి ఆ సమయమున నిలువఁబడఁ బడినచో
'చచ్చునది శ్రీకరుఁడు కాదు ముందు నేను' అని భయమొంది
చెప్పక్రింది పొదయందు దాఁగితిని. అచట జరిగినదాని నచ్చటి
నుండియే కన్నులారఁ గాంచితిని. [illegible] ! పాపము
కుమారసింహుఁ డేమి చేయఁగలఁడు?

వైరాంఖానుని హృదయ గుండమున రోషాగ్ని పుట్టినది
కాని వివేకజలముల నాతఁడదాని నెట్లో యార్చుకొనెను.
అట్టి సమయమునఁ [illegible] కార్యసాధకము గాదని
ఖానుఁడు తలంచి 'మహమ్మద్! ఈవిషయము నెవ్వరికైనఁ
జెప్పితివా?' అని యడిగెను.

మహ : [illegible] ఎన్నియో మాఱులు
[illegible] నాకుఁ బోషకుఁడై యుంటివి. [illegible] యింటి వాసము లెంచు
గుణము మాయింటఁ బుట్టిన పురుఁగుకైన లేదు.

ఖానుఁడు : మహమ్మద్ ! నాకంతగా దాక్షిణ్యము లేదు.
కాని నీముఖవిలాస మేమియోగాని నిన్నుఁగాంచి నంతనే
బహూకరింపవలయునని నని బుద్ధి పుట్టుచుండును.

మహ : బాబాఖాన్ ! ఏమి చేయఁగలను? సంసారము
బహుళము; సంపాదన చాలదు. పిల్ల పెండ్లి యీడుకు వచ్చి
నది. ఏ సంబంధముఁ జూచినను వరకట్నము నడ్గించు
చున్నారు. నేను పెద్దమ్మకు ముద్దుబిడ్డనని నీకుఁ దెలియును
గదా? ఏమి చేయుమందువు?

ఖానుఁడు: మహమ్మద్! చెప్పితిఁ గదా; నేనుండ నీకేమి చింత? ఎంత కావలయును?

మహ: నేను రహస్యమును దాఁచితిని. దానిని బయటఁ బెట్టుట నాకొక ఘనకార్యము గాదు. సర్దారువారి కాంత వంగిక భృత్యుఁడను గాన నేసమయమున నాతనికిఁ జెప్పినను చెప్పుటకు నాకేమి యభ్యంతర ముండును?

ఖానుఁడు: మహమ్మద్! చెప్పవని నాకుఁ దెలియును; నీవు సజ్జనుఁడవు; నాపై నీ కభిమానము మెండు కదా?

మహ: కాఁబట్టి నీవు నాకుఁ గావలసినంత ధనము నీయవలయును.

ఖానుఁడు: కావలసినంతే కాదు, మహమ్మద్! మోయఁగలిగినంత యిచ్చెదను. నావెంట రమ్ము; నా కోశాగారము నకుఁ బోవుదము. నీవే సొంతముగా నెంతధనము కావలసిన నంత నేరికొని తీసికొనుము.

ఖానుఁడు లేచి దారితీసెను. మహమ్మదు వాని ననుగమించినాఁడు. వారిద్దరట్లు సౌధాంతరమున నెంతయో దూరము పోయిరి. ఖానుఁ డొకయెడ నాఁగి మొలనుండు బీగముఁదీసి భాండాగార కవాటమును దెఱచెను. సోపానములు క్రిందికి దిగిపోవుచున్నవి. గవాక్షమునుండిఁ బ్రసరించు సూర్య కాంతి భాండాగారము నందలి నవరత్నరాసులపైఁ బడి నానావిధవర్ణ కిరణములఁ బ్రతిఫలింపఁ జేయుచుండెను. వర

[illegible] మహమ్మదు కన్నార్పక సంనిధానముం [illegible]చూచు [illegible] నిలచియుండెను.

[illegible] ముఖమునఁ జూపు నిలిపి 'మహమ్మదీ! [illegible]కొనుము. నీ చేత కష్టము లేదు. [illegible]సిక్కొని [illegible]మ్ము. నీకన్న నాకు [illegible]? [illegible]మ్మ, మెల్లఁగ '[illegible]మ్మ' అనెను.

[illegible] సముద్ర[illegible] లగుచు [illegible] మెల్లు [illegible] క్రిందికిఁ బోయెను. [illegible] ప్రళయాంతకుని భంగి గర్జిల్లుచు 'నిర్భాగ్యుఁడా! [illegible] కండముఁ బడి పాపము!' అని దశాలునఁ దలుపుఁ ద్రోసి యూచేయి [illegible].

మహమ్మదు నేల నూతయందుఁ జిక్కుకొ[illegible].

'[illegible] [illegible] నా పాపికి పాతక[illegible]?' అని భానుఁడు [illegible] [illegible] వినఁబడెను.

పదిమూఁడవ ప్రకరణము

సాహసము

మానవుల కోటికి సేయుం
బూనిన కార్యంబు వేఱెప్పట్టుట యగునే?

—తామరపల్లి తిమ్మయ ప్రధాని.

గౌతమికిఁ దరుణోపాయము దోఁచినది కాదు. ఉదయమునుండియు నామె కాహారము లేదు. ఆఁకటిచెల్లిన నామె నకనక లాడుచుండినది. కన్నులు కణతల కీడ్చుకొని పోయినవి. చేతోయాతన ఆమెను క్రుంగఁ దీయుచుండెను. [illegible] యామెకుఁ దెలియదు. ఆమెకు [illegible] ముగాఁ దోఁచుచుండినది. బంధవిముక్తి కామె ఎంతయో ప్రయత్నించినది. గోడలఁ దడవినది; గవాక్షములు పరికించినది; కవాటములు తాఁకినది. కాని యెందుఁగాని వీలుకలుగుటలేదు, సందు కానరాదయ్యెను. హతాశయై యామె నేలఁబడినది; పొర్లాడినది.

లేచి తిన్నఁగా ద్వారము కడకుఁ బోయినది. అది బంధింపఁబడియే యుండెను. కోపావేశమున నామె తలుపును బాదినది. 'ఎవరచట? తలుపుఁ దీయుఁడు?' అని యఱచినది. ఎట్టి ప్రత్యుత్తరమును రాలేదు. 'కవాటముఁ దెఱువుఁడు. వినఁబడుట లేదా? ఈయన్యాయ మెంతైనఁగలదా? తలుపుఁ దీయుఁడు' అని కవాటమును దబదబఁ గొట్టినది. కాని యెట్టి యలుకుడును లేదు. 'అయ్యో! ప్రాణము పోవుచున్నది.

గొంతెత్తుచున్నది. మీరాకకుఁ బుణ్యముండును. తలుపుఁ దీయుఁడు.' అని మొఱఁబెట్టినది. కాని యంతయు నరణ్య రోదన మైనది.

ఇఁకేఁ జేయునది లేక యామె కవాటమును గాల నేతఁ దన్న సాగినది. 'తలుపుఁ దీయుఁడు; తలుపుఁ దీయుఁడు' అని యెలుఁగెత్తి విక్రమునఁ గవాటమును గొట్టుచుండెను. 'తలుపును బ్రద్దలు చేసెదను; తెఱువుఁడు' అని యామె విసువక యఱచుచుండెను.

భానుని యాజ్ఞానుసారము ద్వారముకడఁ గావలియుండి, [illegible] అబ్దుల్లా యాగ్రహోదగ్రుఁడై 'ఏమది? ఎందుకీ గోల? నోరు మూసికొని చచ్చినట్లు పడియుండుము' అని గద్దించెను.

పరుషములైన అబ్దుల్లావాక్యములు గౌతమి చెవులకు [illegible] ఇఁక నెట్లో [illegible] మాటలు [illegible] 'ఎవ రక్కడ?' అని యడిగినది.

'ఎవరైన నేమి? చెప్పుక్రింది తేలువలెఁ బడియుండుము.'

'అందులకుఁ గాదు. నీ వెవరవు?' అని గౌతమి మరల నడిగినది.

'ఒక్కమారు చెప్పిన బుద్ధి లేదా?'

'మనుష్యున కొకటే మాట; పశువున కొకటే బాట యని నాకుఁ దెలియును. కాని నేనేమి చేయవలసినది? నా నోరు కుట్టినను పలుక కుండను' అని గౌతమి పలికెను.

'నీనోరే నిన్నింతకుఁ దెచ్చినది.'

'అవును. నాలుకా! నాలుకా! వీపుకు దెబ్బలు తేవల దను సామెత నాకుఁ దెలియును. నీ వెవరో కాని చాల సమత్కారముగా మాట్లాడుచున్నావు. నావలెనే దేవుఁడును గ్రుడ్డివాఁడుగా నున్నాఁడు. కడకు నీయట్టి చతురున కిచ్చుటకు ద్వారపాలక పదవి తప్ప మఱియొకటి యాతనికిఁ దొరక లేదు కాఁబోలు!' అని గౌతమి యనెను.

'అని నా భార్యకూడఁ బలుమారు అనుచుండును. కాని ఆ గొడవ యంతయు నిప్పు డెందులకు? అప్పుదువా? తీర్పుదువా? అవసరమైన నాదుకొందువా? నీతో భాషించుచుంటి నని ఖానుఁడు గాంచిన నాకుత్తుకఁ గోయును.'

'అవు నవును. కన్నుఁ బోవునంత కాటుక యేందులకు? నీ పేరేమో నాకుఁ దెలియదు కాని, నీవు చాల సజ్జనుఁ డవుగా నున్నావు!' అని గౌతమి స్తుతించెను.

'నా పేరు గులాము మహమ్మదు అబ్దుల్లా సాహెబ్! నాకును నీతో మాటాడుచునే యుండవలయు నని యున్నది. కాని యేమి చేయఁగలను? ఖానుఁడు కాలకింకరుఁడు.'

'అవును. నా కది తెలియును. మాణిక్యమును మసిపాత ముడిచినట్లు ఖానునికొలువున నీ వుండుట తటస్థించినది. అందు

లకే ప్రశ్నకు ప్రశ్నయని ఘంటాపథముగా ననుచున్నాను.
అని గౌతమి చెప్పి ప్రకటించెను.

'ఇక్కడనుండియే యెక్కడనో [illegible] రహస్యమును వచ్చునా?'

'అద్దాలవలె నీ సౌజన్యమును జూచి నీ పేరాశకై న సంపన్నురాలవు కాకపో వని నాకుం దోచుచున్నది' అని గౌతమి నవ్వుచుం బలికెను.

ఆ మాటల కబ్బుల్లా హర్షాంబుధి మునుకలు వేయుచు 'అని నిర్ధారణగా నీ వెట్లు చెప్పఁగలవు?' అని యాతురతతో నడిగెను.

గౌతమి మందస్మితముతో 'కేరళపక్షి నాకన్నియుం బలుకుచున్నది' అనెను.

'నీకుం గేరళప్రశ్న కూడ వచ్చునా?'

'మాయలమల్లి పేరును వినియుంటి వనుకొందును. ఆ మాంత్రిక చక్రవర్తిని నాకు మాయవిద్య లన్నియు నేర్పినది.'

'అలాగా! అయిన నాకు భాగ్య మబ్బుట కెంతకాలము పట్టునో కేరళపక్షి నడిగి చూడుము.'

'ఆ సంగతి దానికిం దెలియదు. అందులకు వేఱొకవిధాన మున్నది. దానిఁబట్టి ఖండితముగా నేను చెప్పఁగలను.'

'అయినం గానిమ్ము.'

'ఇప్పుడు కాదు. అర్ధరాత్రి సమయమునంగాని దానిం జెప్పుటకు లేదు.'

'ఇప్పుడు రాత్రి మూడుగంట లైనది.'

'అలాగా?' అని గౌతమి దిగులుపడినది.

'పలుకవేమి?'

'ప్రశ్నకుఁ బరికరము లేమి కావలయునా యని యోచించుచున్నాను.'

'ఏమి కావలయును?'

'ఏమియు వలదు. ఒక గిన్నె, కొంచెము నీళ్ళు.'

'సంబరము! అంతే కదా? తర్వాత?'

'తర్వాత నేమున్నది? నీళ్లను గిన్నెలోఁ బోయవలయును. నేను మంత్రము లుచ్చరించుచు జలములపై దృష్టినిలుపుదును. అంతకాలము నీవును కన్నులఁ గంతఁగట్టుకొని నీ మనస్సును దానిపై లగ్నమొనరించి యుంచవలయును. అవి కళకళ నుడుకును. ఆలెక్క గట్టిఁ నేను ప్రశ్నఁ జెప్పెదను.'

అబ్దుల్లా యొకింత యాలోచించి 'నీప్రశ్నకును, నీకును మాయు సలాములు. ఈ విషయములోఁ బాటిపోవ నెంచి యున్నావు?' అనెను.

కాని గౌతమి వానిసంతతో విడువక 'ఎంత వెఱ్ఱివాగుల వాఁడవు అబ్దుల్లానీవు! చెంపకుఁ జేరెజేసి కన్నులు నీకున్నవి; నేనో గ్రుడ్డివానను. పైఁగా నీవు బాహుబల సంపన్నుఁడవు; అసహాయ శూరుఁడవె. నేనో, అబలను. ఇంకను నీకు సందియమా? కామకూడదని నీకంత సంశయమైన నాగొంతుఁ బట్టుకొని నన్నుఁ బోనీయకుండవచ్చు' అని ప్రబోధించెను.

అబ్దుల్లా నంత రోషించినాఁడు. 'ప్రతిజ్ఞలేమి? తప్పించుకొని పోవుటేమి?' అని యాతఁడు సమాధానపడినాఁడు. కాని వానినంతలో నాశాభ్రాంత మొకవంకకును, భయపిశాచమింకొక వంకకును బట్టుకొని యీడువ నారంభించినవి. కడకుఁ బశ్చాత్తాపమే జయించినది. 'గౌతమీ! అయిన నందుము. పోయి గిన్నెయు నీరును దెకొనివచ్చెదను' అని చెప్పి వాఁడంతలో నాపరికరములఁ గొనివచ్చెను.

అంత నాతఁడు మెల్లఁగాఁ దలుపుగొళ్ళెముఁ దీసి గిన్నెను నీటిని గౌతమి ముందుంచెను. గౌతమి జలమును గిన్నెలోఁ బోసినది. 'అబ్దుల్లా! లోనికి రమ్ము! ఇటు నిలువుము. ఇదిగో నాచీర చెఱఁగు. నీకును నాకును మధ్య నాచీర భూమిపై వదలుగా జీరాడు చుండవలయును. ఇది ముఖ్యము.' అని యామె యనినది.

'గంతఁ గట్టి కొంటివా?' అని యామె వానిని మరలఁ బ్రశ్నించినది.

'కట్టుకొనుచున్నాను. నీచీరచెఱఁ గెక్కడ?' అని యాతఁ డడిగెను.

'ఇదిగో! గట్టిగాఁ బట్టుకొనుము. నిన్ను మోసగించుటకు నేనిచటికి రాలేదు. ఏదీ చూడనిమ్ము! గంత బాగుగాఁ గట్టికొన్నావా?' అని గౌతమి వానికన్నులను బాగుగా నిమిరినది. 'బాగుగనే యున్నది; అట్లుండవలయును; దట్టముగనే కట్టుకొంటివి. దిట్టముగనే బిగించుకొంటివి. చీరకొంగు బాగుగనే భూమిపై జీరాడుచున్నది. భక్తిశ్రద్ధ లుండవలయునుగాని

సీయట్టి మేధావంతులక సాధ్య మేమియుండును? ...
...ను వినుము. మన మిచటి కార్యమున కుపక్రమింప వలసి
యున్నది. వింటివి కదా! శిలావిగ్రహమువలె నీవు నిశ్చలముగా
... ఊపిరిని సైతము గట్టిగా విడువరాదు.
... చిత్తమును నీటియందే లగ్నము చేయవలయును. కాని మనో
నిగ్రహమునకు సాధన యవసరము. కాబట్టి వేయివఱకు
సంఖ్యలను మనస్సులో లెక్కించుకొనుచు ఎప్పుడెప్పుడు నీరు
తుకతుకఁ గ్రాగునా యని నిరీక్షించుచుండుము. ఆలోపలఁ
... నా పనియుఁ బూర్తి యగును. కాని
అబ్దుల్లా! మఱియొక విషయము ప్రధానమైనది. ఎన్ని యంతి
రాయములు వచ్చినను. నీవు నీ వ్రతమును మాత్రము విడువ
రాదు. విడిచితివా, యక్షిణీగ్రహము నెత్తికొట్టి పిచ్చి పట్టిం
చును' అనెను.

అబ్దుల్లా యట్లే ... గౌతమి నీటిగిన్నెను
వానిముం ... ఆమె చీరచెఱఁగు వాని చేతియందే
యున్నది. ... అబ్దుల్లా గట్టిగా పట్టుకొనియున్నాఁడు. వానికి
... నేలపై వదలుగాఁ ... చుండినది. అంతయు
నిశ్శబ్దముగా నున్నది. అబ్దుల్లా మనస్సంతయు నీటిగిన్నెపై
వ్రాలియున్నది. ఒకటి, రెండు నిముసము లైనవి. గౌతమి
సమయమును జాఱ విడువలేదు; ఆ సమయ ...
యామెకుఁ దెలియును. ఆమెగుండె దడదడ లాడసాగినది.
చీమ పారాడినంత శబ్దమైనఁ జేయక చీరచెఱఁగు నడ్డముగాఁ
... మిగిలిన చెఱఁగును మెల్లఁగా లాగుకొనినది. మఱి
యచట నిలువక పిల్లియడుగులతోఁ బ్రాకి పోయినది.

ఎన్నియో యుద్ధములను గాంచినది. ఎన్నియో హజా
రములను గడిచినది. నడుచు నేలను బట్టి యింకను ప్రాసా
దాంతర్భాగము నందే యున్నట్లామె గ్రహించినది.
ఎంత దూరమని యట్లు పోవలయునో [illegible] నేమి
యగునో యని యామెకు తోచుటలేదు. ఇంతలో బంధిత
కవాటమొకటి యామె మొగమునకు తగిలినది. దాని నామె
మెల్లగా దీయ కదలినది. ఆమెను బయటకు నెట్టినది.

ఆలోక యుద్యానమును ప్రవేశించినట్లామె గ్రహింపగ
గలిగెను. దూరాంధకారమున [illegible] భూతలముపై నామె
నడచిపోవు చుండినది. హిమాంబుకణము లామె పాదములం
ప్రక్షాళించు చుండినవి. సద్యోవికసిత కుసుమ [illegible]
తము లగు వల్లీ గుల్మ వనస్పతిజముల చేత నామె చను
చుండినది: పుష్ప సౌరభ భారమును వహించిన మలయానిల
[illegible] మెల్లమెల్లగ [illegible] నామె [illegible]
[illegible] జేయుచున్నది. [illegible] కాలము నిద్రాహార [illegible]
[illegible] చిత్రమైన కల్పనలతో [illegible]
[illegible] చెట్లపై కులాయముల
యందలి పక్షుల కూజితము లామెకు గర్జనము [illegible] ముగా
నుండినవి; అరుణోదయము కావచ్చినదని యామె గ్రహించి
ముందుకు సాగిపోవు చున్నది. ఆమెకు అడుగొక యామడగా
దోచు చుండినది.

ఇంతలో నామెకు 'ఆ పోవునది యెవరు?' అని విన
బడెను. ఆమె కుప్పగూలి పోయినది.

'ఒకసారిట వచ్చి ప్రమాణము గట్టుకొందువా?' అని ముందటివ్యక్తియే మరల వేడుకొనుచుం [illegible]. గౌతమి మనము కుదుటం బడినది. ఆమె యా దిక్కు మొగమై పోయి గవాక్షమును బట్టుకొని నిలిచినది.

'నీ వెవరు?' అని లోనివ్యక్తి యడిగెను.

'నీవో?' అని గౌతమి శంకాకళంకితస్వాంతయై యడిగినది.

'నేనొక [illegible]. పాదుషాకు అంతరంగిక భృత్యుఁడను. బైరాంఖానుఁడు నన్నుఁ దన కోశాగారమున బంధించినాఁడు. నా పేరు మహమ్మదు. ఒక్క పరుగునఁబోయి నాకొఱకై పాదుషా కెఱింగించెదవా? ఆమరణము నీకు అడుగు [illegible] యుందును. ఒక ప్రాణిని రక్షించిన పుణ్యము నీ కబ్బును.' అని యాతఁడు ప్రతిమాలెను.

'అటులనే చెప్పెదను' అని గౌతమి వెనుఁదిరిగి మరల దారిఁ బట్టినది. తిన్నఁగా నుద్యానవన ద్వారమును జేరుకొంటినని గ్రహించినది. నిర్విఘ్నముగాఁ దనకు బంధవిమోచనమైనదని యామెకుఁ గలిగిన యానందమునకు మితి లేక పోయెను. ఆమె దైవమునకనేక ధన్యవాదముల నర్పించినది. 'పాపము, ముందు మహమ్మదు బంధనమును గూర్చి పాదుషాకు నివేదింప వలయును' అనుకొనుచు గౌతమి పేషిలోనికిఁ బ్రవేశించినది.

తోడనే అబ్దుల్లా యెదురుతగిలి రోషతామ్రముఖుఁడై 'బడవముండా! నాకన్నులకు గంతఁగట్టి తప్పించుకొని పరుగెత్తితివా?' అని గొంతుఁ గోయుటకుఁ గొనిపోవు గొఱ్ఱెను వోలె యామెను బడబడ లాగుకొని లోనికిఁ బోసాగెను. గౌతమి 'అయ్యో!' అని కుయ్యిడుచుండినది.

ప దు నా లు గ వ ప్ర క ర ణ ము

ఉ రి కం బ ము

కాలగతి తప్పఁ ద్రోయంగఁ గాదు సుమ్ము

—ములుగు పాపయారాధ్యులు.

రాత్రి పదిరెండుగంటలైనది. కాని బంధితుఁడు కుమార సింహునకు నిదురపట్టలేదు. ఆతఁడు చెఱసాల కటకటాల బట్టుకొని అంబరవీథిఁ బయన మొనరించు జాబిల్లి వంకనట్లే చూచుచు నిలువఁబడి యుండెను. శుభ్ర మేఘము లప్పుడప్పుడా చంద్రమామ కడ్డుతగులఁ గౌముదీకాంతులు మంద మగుచుండినవి. కర్మవైపరీత్యమునఁ జేసియు, స్నేహప్రాబల్యమును బట్టియుఁ గుమారసింహుని యౌవనోత్సాహము సైతము కొడిగట్టుచుండెను. వాని యంతరంగమున భావపరంపరలు చంచలాచంచలముగాఁ బొడసూపు చుండినవి. 'ఎంత దారుణము! ప్రపంచమే తలక్రిందులైనది. నాకేమి తెలియును? పోయి పోయి క్రీడకని నేను హత్యచేయుదునా! నా మోహనాంగి హీరాసుందరిని పగలఁ బాపముఁ జేయుదునా?......ఔను. ధర్మదేవతకుఁ గన్నులుండియు గ్రుడ్డిది. నాలుకయుండియు మూఁగనోముఁ బట్టును... కాని కాలమునకుఁ గజ్జమే పాషాణమట్లు, మిత్రసత్తముఁ డగు పాదుషా సైతము నా నేరమును విశ్వసించి మరణదండనను విధించినాఁడు. ఆహా! ఏమి కాలమహిమ?' అని యాతఁడు భావించుచుండెను. ఆతఁడు సేవించిన వశీకరణౌషధము విక

టించినంతవఱకు విశదీకరించి చూపెల ధైర్యమును గోల్పోయిం నది. శ్రీధరుని హత్యాసందర్భమున బంధించుటనే తడవుగా, వానికిఁ బ్రజ్ఞ కలిగినది. కాని చేయి కాలిననెనుక త్తెక్కు పట్టుకొనుటచే ప్రయోజన మేమి? హంతకుఁ డెవ్వఁడో యని ప్రశ్నము విచారణమునందుఁ దేలినది.

ఇంతలో వానికి గీతము వినఁబడినది. దీని నెవ్వఁడో బాటసారి కారాగృహమునఁ బ్రక్క నుండు ధర్మశాల యందుఁ బాడుచుండెను.

షట్పదమ ! పద్మినీమోహ [illegible]
[illegible] స్వాగినావు;
పైఁడికేని [illegible]
చంద్రహాసము [illegible]
తగును [illegible]

పాటకుని కంఠస్వరము మిక్కిలి కోమలముగా నున్నది. ఏక నాదబ్రహ్మతో మేళవించి యా కంఠస్వరము నిర్మలవాతావరణమున శ్రోతలను దన్పుచుండెను. గీతము నందలి భావము సైతమతిగూఢముగా నున్నది. అది వాని కెంతయు నచ్చినది. అన్యాపదేశముగా నుండియు దాని నాతఁ డాత్మపరముగా సమన్వయించుకొన సాగినాఁడు.

"ఔను. అలౌకికరూప లావణ్యమయిన హీరాసుందరిని వలచితిని, ఆ సుదతియు నన్నుఁ గామించినది. అన్యోన్యానురాగ విలాసమున మా ప్రణయకుసుమము వికసించినది. ఆనంద

సౌరభముల వెదఁజల్లినది......'' అని కుమారసింహుఁడను కోకిలమంజు మాటలఁ బాట వినఁబడినది.

కాని, కాల మొకరీతిఁ గడువఁ బోదు
అరయఁ బాపిష్ఠ కారకుఁ డంధకాసురుండు
మించి నిను బంధనమునఁ జిక్కించినాఁడు
కంజసతి ముంచినాఁ డంధకారమందు
అకట! ప్రేమశ్రీక్రియల సౌఖ్యంబు దొలఁగె.

'నిజమే. వైరాంధాసుఁడు నా ప్రణయసామ్రాజ్యమును నిర్నిరోధముగా నాక్రమించ సమకట్టి, నాపై సమ్మోహనాస్త్రము వేసినాఁడు; నన్ను బంధించినాఁడు. హీరాసుందరిని ఱెక్కమాలిన పక్షిగాఁ జేసినాఁడు. మా సౌఖ్యమునకు ముగింపచ్చైనది.'

ఇంతలో కీరము మరల ప్రోత్సాహకర మైనది.

వలదు చింత; అంధకుఁ డీకఁ బొలియుఁ బోవు
పరమభాస్కరోదయకాల మరుగుదేర
కటికిచీఁకటి పంచబంగాళ మగును
కళల వికసించు నబ్జినీకాంత యపుడు
కలుగు నీకు బంధనముక్తి కార నుండి.

'అన్నన్నీయాపద యెంతకాలము? ఈ వియోగ మెన్నాళ్లు? అక్బరుపాదుషాకు యథార్థము తెలియు నంతవఱకు. అప్పుడు నా మోహనాంగి హీరాసుందరి వంత లన్నియుఁ బోవును. నా నిర్దోషిత్వమును తెల్లమగును ..... కాని, అందులకు

మార్గము,......హా ! హతవిధీ ! సూర్యోదయము మగులోపల నేను వధ్యస్థానమును జేరవలసియుండ నాకు బంధవిమోచన మెట్లగును?'' అని పరితపించి కుమారసింహుండు కూలం బడెను. మరల ధర్మశాలయందలి పాంథుని పాట వానికర్ణ ములం బడినది.

చింత వలదు; చింత వలదు
శ్రీకాంతుం డుండగను చింత వలదు
హరి నారాయణ కృష్ణ అని నోటం బలికిన
దురితజాలములెల్లం దొలంగును నరుం డా
చింత వలదు; చింతవలదు
శ్రీకాంతుం డుండగను చింతవలదు.

కుమారసింహుండు లేచి కమ్ములు పట్టుకొని నిలువంబడెను. భక్తిరసాత్మక మగు పాట వానికి బాగుగ వర్తమైనది. వాని భావములను గలంచినది. అంతయు నబద్ధము. ఆ శ్రీకాంతుండే యుండిన, నిట్టి యన్యాయములు జరుగునా? దేవుండు లేడు ' అని కుమారసింహుం డఱచెను.

ఈవలం గూర్చుండి తూంగుచుండిన కారాగృహరక్షకుం డామాట నాలకించి 'కుమారసింహా! అదేమి యట్లను చున్నావు? పాపము శమించుం గాక' అనెను.

కుమార : మఱి యసత్యమా ? రామసింగూ?

రామ : దేవుండు లేడని యెట్లు చెప్పంగలవు ?

కుమార : [illegible] నుంచిన, నిరపరాధికి నాకీ బంధనమును ఉరిశిక్షను కల్గించుచావా ?

రామ : నాయనా! నీవు నిర్దోషివని లోకమునకుఁ దెలియును.

కుమార : కాని ప్రయోజనము ?

రామ : ఇది కలికాలము; ధర్మమున [illegible] లేదు. ఈ బైరాంఖానుఁ డొక బ్రహ్మ[illegible]. ఈ నడుమనే మా వానిపై రాజద్రోహనేరమును మోపినాఁడు. అన్యాయము. కడకు వానిచే మహా[illegible] స్వీకరింపఁజేసి మన్నించినాఁడు. అవల నంతయునుఁ బాగు పాకుఁ [illegible]; కాని పగిలిన కుండను అతుకులెట్లు?

కుమార : [illegible] ఖానుని క్రూర[illegible] నాకీ పాటునకుఁ గారణమైనది.

రామ : ఈ న్యాయము పా[illegible]కుఁ దెలిసిన మంచిది. బైరాంఖానుఁ డసిన నాకు [illegible] నెత్తి కెక్కుచుండును.

కుమార : నీవు పోయి తెలుపుదువా ? నీకుఁ బుణ్యముండును.

రామ : ఔను, అట్లు చేసిన ఒక యన్యాయకార్యమునకుఁ గూడ నష్టపడినట్లుఁ గాని, అందులకు నాకుఁ దగువ చాలదు.

కుమార : న్యాయమంట కడకుఁ బొమ్ము. పాదుషా దర్శనమగును. అప్పు డాతనికి నా దుర్దశను విన్నవింపుము. రామసింగూ ! నీ మేలు మఱువను.

రామ : ఇది తప్ప నీ రక్షణోపాయము. కొండలు పిండి జేయు మన్నను జేయుదును.

కుమార : కృతజ్ఞుడను. నాకై హేమమాలవార్తి హేమా సుందరి నెఱుఁగుదువు గదా?

రామ : ఎఱుంగుదును.

కుమార : ఆమెకడ కిప్పుడే పోవలయును. పోయి, సూర్యోదయములోపల నన్ను వధ్యశాలకుఁ జేర్చినారని చెప్పుము. ఆమెకు గౌతమి యను సఖి కలదు. న్యాయఘంట [illegible] దెలియును.

రామ : ఆలాగే; రెండుగంటలకు నాకు వంతు మారును. వెంటనే పోవుదును. పోయి నిమురబొమ్ము.

కుమార : [illegible] రానున్నది. ఇప్పుడు [illegible]

రామ : కుమారసింహా! రహస్యమును గాపాడుము. లేకున్న నాకు గొంతుమీదికి వచ్చును. జాగ్రత్త.

కుమార : ఏజన్మమున నేఘోరములు చేసితినో యీ జన్మమున నిట్టి శిక్ష ననుభవించుచున్నాను.

రెండుగంటలకు సరిగా మరియొక రక్షకభటుండు వచ్చెను. కారాగార రక్షణభారమును వాని కొప్పగించి రామసింహుఁడు వెడలిపోయెను.

క్రొత్త సేవకుండు విచ్చుకత్తిని భుజముపైఁ బెట్టుకొని పహారా యిచ్చుచుఁ బచారొనరించుచుండెను. కుమారసింహుఁడు వానిఁ గాంచి 'నీపే రేమి?' అని యడిగెను.

అందులకాతఁ డాగ్రహమున 'నాతో [illegible]వా? నోరు మూసికొని పడియుందువు' అని గర్జించెను.

'నాకేమియుఁ దోఁచుటలేదు. దానిచే నడిగితిని.'

'ఒక్కసారిగాఁ దోఁచువేళ దగ్గఱకు వచ్చుచున్నది. ఓపికఁ బట్టియుండుము.'

'నీయభిప్రాయము నాకుఁ దెలియుటలేదు.'

'తెలియుటలేదా? అట్లయినచో నీకెట్లు తెలియును? ఈచేతఁ [illegible]; ఈచేత ననుభవము ఉరికంబముకడకు నిన్నుఁ గొని పోవుటకు బైరాంఖాను రానున్నాఁడు.'

'ఆసంగతి నాకుఁ దెలియును. వాఁడు నీచాత్ముఁడు. [illegible] నేరస్థుని [illegible] విచారించి[illegible] ఒకసారి! ఒక్కపర్యాయము మాత్రము [illegible]'

'ఏమో! ఆసంగతి నాకుఁ దెలియదు. బై[illegible] నడుము. ఇఁక నోరెత్తకుము. అతఁడును వచ్చుచున్నాఁడు.'

కుమారసింహుని [illegible] అరుణ [illegible] ప్రకాశించినవి. [illegible] బైరాంఖానుఁ [illegible] భటులు వెంటరాఁ బ్రత్యక్షమయ్యెను.

కుమారసింహుఁ డాతని గాంచి 'బాబాఖాన్! నేను నిర్దోషిని. నన్ను ......' అని చెప్పుచుండ ఖానుఁడు 'నోరు మూయుము' అని కసరెను.

'బాబాఖాన్! నేను హత్యచేయలేదు. నాకేమియు...'

'నోరుమూయకున్న నీనాలుకఁ జెక్కెదను.' అని మరల ఖానుఁడు బెదరించెను.

కుమారసింహుఁడందులకుఁ గోపతామ్రాక్షుఁడై 'అన్యాయముగా నాతలఁ దఱుగుటకు సంసిద్ధుఁడవై యుండు నీవు నానాలుకఁ జీల్చుటకు వెనుకాఁడవని నాకుఁ దెలియును. మాణిక్యమువంటి పాదుషాచరిత్రమునకు మసిబొట్టువలె నీవు దాఁపురించితివి' అని నిర్భయముగాఁ దూలనాడెను.

భైరాంఖానుఁడు వానిఁ జెవిఁబెట్టక 'ఓరీ! వీనిని వధ్యస్థానమునకుఁ గొనిరండు' అని యాజ్ఞఁజేసెను.

భటులు కుమారసింహుని వెంటఁబెట్టుకొని వధ్యశాలఁ జేరిరి. ఖానుఁడును వారిని వెంబడించెను. వారు కుమారసింహుని వెనకెక్కలువిఱిచి ఉరికంబమునకుఁ గట్టిరి. కత్తులు దూసి ఖానుని యానతి నిరీక్షించుచుండిరి.

భైరాంఖానుఁడు ప్రళయభైరవాకారమున 'ఓరీ! నీ ప్రాణము లీక్షణముతో సరి. సుగతికి దైవమును వేఁడుకొనుము' అని వచించెను.

కుమారసింహుఁడు మహాక్రుద్ధుఁడై 'ఓరీ! క్షుద్రాధమా! నీవు రాక్షసుఁడవు, మాయరాక్షసుఁడవు. నీముఖావలోకనము పాపహేతువు. ఛీ! ఆవలఁబొమ్ము' అని దూషించెను.

ఖానుఁడా దూషణములకుఁ గాలఁద్రొక్కిన కాకోదరము లీల బుసలఁగొట్టుచు "దుష్టాత్మా! నేనే నీకంఠమును ఖండించెదను' అని కరవాలమునుఁ బైకెత్తెను.

అయ్యో! అయ్యో! ఆవల నేమని వ్రాయుదుము!

షదునైదవ ప్రకరణము

బందీవిమోచనము

ప్రాణదానంబు కన్నను వ్రతము గలదె ?

—చేమకూర వేంకటకవి.

గోధూళివేళ యైనది. కడుపునిండుగఁ బచ్చిగడ్డి మేసిన పశుగణ మంభారావము లొనరించుచుఁ గొట్టములఁ జేరు కొనుచున్నవి.

కాని యింకను గౌతమి యింటికి రాదయ్యెను.

శాబకముల కొఱకు ముక్కున నాహారము మోసికొని పతంగములు కులాయముల విశ్రమించుచున్నవి.

కాని యింకను గౌతమి రాదేమి చెపుమా ?

భాస్కరుఁ డపరదిక్కాంతఁ గూడి పశ్చిమార్ణగోళము నకుఁ బ్రాభవ మొసంగుటకుఁ బయనమైనాఁడు.

కాని యింకను గౌతమి తడయుటకుఁ గారణ మేమై యుండునో కదా ?

అంతలో జగమంతయు మాటుమణిఁగినది. దివాణమున రెండుగంట లప్పుడే కొట్టినాడు.

కాని యర్ధరాత్రమైనను గౌతమి యెచట నిలిచియుండును?

హీరాసుందరి కేమియు నర్థముకాలేదు. బైరాంఖానుని గృహమున కని పోయిన గౌతమి యింకను తిరిగి రాకుండుటకు

హేతు వేమైయుండును? ఖానుఁ డామె మానభంగము గావించి యుండునా? ప్రాణమును బోకార్చి యుండునా? లేక బంధించి యుండునా? కేసరి కుహరమునకుఁ బోయిన కురంగము తప్పి బయటఁ బడునా? గృధ్రకులాయమును జేరిన కీరము జీవములతో నుండునా? రాక్షసావాసమునకుఁ జనినఁ జావు తప్పునా?

దుస్తరములగు నిట్టి భావము లా రమణీరత్నమును విభ్రమసాగరమున ముంచి తేల్చుచుండెను. ఆమె కేమియును దోఁపలేదు. అప్రయత్నముగా నాపంకజాక్షి నేత్రము లశ్రుపూర్ణము లయ్యెను. బావినిఁ ద్రవ్వఁ బోఁగా, భూతము బయటఁ బడినట్లు, కుమారసింహ సంరక్షణార్థము గౌతమి ఖానుని గృహమునకుఁ బోయి కష్టాటవులఁ జిక్కి పరిభ్రమించుచున్నదేమో యని హీరాసుందరి సంశయపడుచుండెను.

హీరా కా రేయి యాహారము హితవైనది కాదు; నిద్ర పట్టలేదు. ఆమె పిలిచినప్పుడు పలుకుట లేదు. కాలుగాలిన పిల్లివలె మాటిమాటికి లోనికి వెలుపలికి తిరుగుచు గౌతమిని నిరీక్షించుచుండినది. కాని యెట్టి పొడకువగాని లేదు. గౌతమినిఁ బట్టి ఖానుని వలన నేదియో కీడు మూడియుండునని హీరా నిశ్చయించుకొనినది.

'ఈ పాడుసోయగమున కొకటి, రెండు, మూఁడు ప్రాణములు బలియిచ్చితిని ...... కాదు కాదు; కుమారసింహునకు, నా కుమారసింహునకు దక్కకున్న, గౌతమిని, నాగౌతమిని గాంచకున్న, నావినాశమున కాత్మబలి నొసంగుదును. ప్రాణేశ్వరుఁడు లేని ప్రాణము, ప్రాణసఖి లేని జీవము నాకేలకో?

పట్టణశోభ కనుపట్టు గాల్చనా ? ...... ఏది గతి ?......సద్గురు స్వామిని [illegible] ...త్తును. మఱి మార్గము లేదు...... ఓహా [illegible]......అబలను...... ఎట్లు [illegible] ? .... నిశా సమయము ...... ఆశ్రమ మిక్కడ లేదు......పోఁ గలనా? ...విఘ్నలేదు ; ఏక లెక్కను, సమయము వచ్చిన [illegible], నా సౌశీల్యమే నాకు బలము.' హీరాసుందరి నిర్ధారణకు రాఁగలిగినది. వేకువ మూఁడు గంటలైనను. నిర్భయముగా ఆ ప్రేమమూర్తి సద్గురుస్వామి యాశ్రమము నకుఁ బోవ సమకట్టినది.

ప్రాంగణద్వారము కడకు వచ్చునప్పటి కామెకొక మానవుఁ డెదురై 'హీరాసుందరి గృహమిదియేనా ?' అని యడిగెను.

అర్ధరాత్రమున నొంటియై వచ్చిన మానవ[illegible] గాంచి హీరా చకితాస్యయై 'అవును. ఎందులకు?' అని ప్రశ్నించెను.

'హీరాసుందరి యెక్కడున్నది ? ఆమెతో మాటలాడ వలసియున్నది.'

'హీరాసుందరిని నేనే. నీవెవరవు ?'

'అమ్మా! ఒక్క రహస్యమును చెప్పుటకై వచ్చితిని. నేను కారాగార రక్షకుఁడను. బంధింపఁబడిన కుమారసింహుని [illegible] చంపివేయ నున్నారు. ఈ విషయమును నీకెఱింగింపుమని కుమారసింహుఁడు నన్నుఁ బ్రార్థించినాఁడు. ఇఁక నేనిచట నిలిచిన నాకొంపకూలును.' అని చెప్పి [illegible] పోవుచుండెను.

హీరాసుందరికి మిన్ను మీఁదఁ గూలినట్లయ్యెను. ఆమె వీఁపు విఱిఁగి పడినది. దేహమంతయుఁ దిమ్మిరి పట్టినది, కన్నులు పచ్చగాఁ బోయినవి. సమాళించుకొని యెట్లో లేచి 'తండ్రీ! ఒక్క మనవి. నేను దిక్కు లేని పక్షి నైతిని. అకారణ బాంధవుండవై వచ్చితివి. నాకీగండమునుదప్పింపవా? నా కుమారసింహుని రక్షింపవా?' అని బతిమాలుకొన సాగెను.

రామసింగు వెనుతిరిగి నిలిచి 'అమ్మా! నన్నేమి చేయు మందువు? ఈవ్యవహారమునందు నాకీషణ్మాత్రమేని జోక్య మున్నదని ఆదానవునకుఁదెలిసెనా, కుమారసింహునిఁ గాదు, ముందు నన్నురికంబమున కెక్కించును. దిక్కులేని వారికి దేవుఁడే దిక్కు. నాకిఁక సెలవు' అని గబగబఁ బోయెను.

చిత్రప్రతిమ చందమున హీరాసుందరి యట్లేనిలిచి పోయి నది. 'అయ్యో! ఎట్టి పాడుకాలము! నా పాపిష్టిచెవులు నేఁ డెట్టివార్తను వినినవి! ఇట్టిదే కాఁబోలు, కష్టము లొంటరిగ రావని కోవిదు లనుచుందురు. నా సద్గురుస్వామియే నా దైవము; ఆమహాత్ముఁడే నాకు రక్షకుఁడు' అనుకొనుచు నామె మార్గమును జేరుకొనినది. లోభోపహతుఁడగు భాగ్య వంతుని కలిమి లోకుల కుపకరింపని కరణి, ప్రకృతి సుందర చంద్రికావిలసిత మయ్యును,తరుశ్రేణులు సాంద్రచ్ఛాయలను పథమునఁ గ్రుమ్మరించి తెరువరుల గమనసౌలభ్యమున కభ్యంతరముఁ గలిగించు చుండినవి.

చకిత హరిణేక్షణములతో నాసమయమున హీరాసుందరి గజగమనమున దారిఁబట్టి పోవుచుండినది. దూరమున సృగాల

ములు కర్ణకఠోరముగాఁ గూయుచున్నవి. ప్రక్కల నికుంజాంతరములఁ గీటకములు గీపెట్టుచున్నవి. అఱచేతఁ బ్రాణము లిడుకొని యెట్లో యా యెలనాగ యాశ్రమాభిముఖియై రేఁగులు తంగేళ్ళుగఁ ద్రొక్కుచు ముందుకు సాగుచునే యుండినది. కడకు దృఢసంకల్పమే యనుఁడు, ప్రణయ మంత్రమే యనుఁడు, మిత్రవాత్సల్యమే యనుఁడు—ఆ కామునిని సద్గురుస్వామి సన్నిధికిఁ దెచ్చి విడిచినది.

హీరాసుందరి యట్లాశ్రమ ద్వారమునుఁ జేరి 'స్వామీ! స్వామీ! నేనూ హీరాను! నేనూ హీరాను' అని తహతహతో నఱువ మొదలిడినది. కాని లోనుండి ప్రత్యుత్తరము లేదు. ఉత్కంఠాకలిత యగు హీరాసుందరి యార్తనాదమున కాశ్రమ మృగము లటునిటుఁ బాఱసాగినవి. మఱెట్టి సవ్వడియును లేదు. ఆమెకు క్షణమొక యుగముగా దుస్సహమై యుండెను. సద్గురుస్వామి యాశ్రమమున లేఁడా? ఇనుపగజ్జెలతల్లి యిక్కడికిని దఱుముకొని వచ్చినదా? 'స్వామీ! నేనూ హీరాను! స్వామీ, నేనూ హీరాను' అని యామె మొఱఁబెట్టుచునే యుండినది.

'హీరా! వేళకాని వేళ నింతరాత్రమున నొంటరిగ నెందులకు వచ్చితివి?' అను ప్రశ్న మామెకు మఠమున కనతిదూరము నుండి వినవచ్చెను. వెంటనే యామె సద్గురుస్వామిని గుర్తించి ఆతని కభిముఖముగాఁ బరుగిడి 'స్వామీ! పూజ్యము లగు మీ పాదపద్మములే నాకు గతి. సర్వజ్ఞులగు మీకుఁ దెలియని దేముండును? బైరాంఖానుఁడు మీ

కుమారికను నా చెలిని గాతయని బాధించినారో, ఏమేమి చేసినారో తెలియదు. వానియింటికి కామె నిష్క్రమణయము బోయినది! ఇంతవఱకుఁ దిరిగి రాలేదు. భానుండు క్రూరకర్మాత్ముఁడు; దేనికిని వెనుకాడఁడు ...... అయ్యో! స్వామీ! విన్నవించుటకు నోరాడకున్నది. నా మోహనాంగిని, నా [illegible] డిల్లవాజి భానుఁడు [illegible]యనున్నాఁడట. నేను [illegible] కాకినైతిని. కథ సంతటిని విశదముగాఁ బోవుచు విన్నవింతును. పాదుషా కడకుఁ బోవలయును; వ్యవధి లేదు; దయచేయుఁడు' అని కరద వోలె విలపించుచు నాతని పాదరాజీవముల కెఱఁగెను.

సద్గురుస్వామి గాఢాలోచనా తత్పరుఁ డయ్యెను. ఆతఁడో [illegible] నా కుటీరంబుని బాములు ముగిసినవి. [illegible] నదీజలముల స్నానముచేయుచుండ 'సత్వర [illegible] దిరిగిపొమ్ము' అని దివ్యవాణి నా కాదేశించి నది; [illegible] వచ్చితిని. కారణమంతయు [illegible]. [illegible] వచ్చితిని. భానుని కాలము మూడినది. వానికిఁ బోఁగాలము దాఁపురించుటఁ జేసియే బుద్ధి [illegible] బట్టినది. అక్బరుపాదుషా యుగములనాఁటి యుధిష్ఠిరుఁ డని [illegible] యును. భానుని దురంత మాహాప్రభుప్రవరుఁ దెలిసెనా, నిట్టి నిలువున రెండుతుండెములుగాఁ జేయును. కుమారీ! కష్టానంతరమునఁ గాని సౌఖ్యములు రాణింపవు. నీ విపన్మేఘములు విడిపోవ నున్నవి; భాగ్యారుణ కాంతు లుదయోదయముతోఁ బ్రసరింపనున్నవి. అదిగో! చూడుము; వేఁగు

జుక్కయు నుదయించినది. రమ్ము ! పోవుదము'' అని సద్గురు స్వామి పయనమయ్యెను.

ఆశ్రమమునుండి గురువును శిష్యురాలును మనోవేగమునఁ బురమును జేరుకొని రనియే వ్రాయుదుము. మనోవేగమునఁ బుత్తెంచి రనియే మనవి చేయుదుము. దుష్టశిక్షణమును, శిష్టరక్షణమును సద్గురుస్వామి సంకల్పించినాఁడు. శరణార్థులఁగావ సమకట్టినాఁడు. సజ్జను లమోఘ సంకల్పులుగదా!

హీరాసుందరిని సద్గురుస్వామి యామె సౌధమున వదలి శరవేగమున పాదుషా సదనమునకుఁ బోయెను. సార్వభౌముని సందర్శనమునకు సద్గురుస్వామి కనుజ్ఞ యెందులకు? కాని, చూడఁగా రాజద్వారము బంధింపఁబడి యున్నది. స్వామి చక్కఁగా న్యాయఘంటా స్థానమును జేరి సూత్రమును లాగ నారంభించెను.

ఆయెడనే ప్రాసాదాగ్రమున దేహవ్యాయామార్థము పాదుషా విచ్చేసి యుండెను. ఘంటారావ మాతని చెవులఁ బడినది. 'రాత్రివేళ నార్తులై న్యాయఘంట నాక్రమించిన దీనులెవ్వరై యుందురు? కంఠగత ప్రాణము రక్షింప విపన్ను లెవ్వరో వచ్చియుందురు' అని పాదుషా భావించి ఘంటకడ కరుదెంచి పైనుండియే 'ఎవరు వారు?' అని క్రిందివానిని ప్రశ్నించుకొనెను.

శీఘ్రగతి వచ్చిన సార్వభౌముని గని సద్గురుస్వామి సంభ్రమసంతోష స్వాంతుఁడై 'సార్వభౌమా! సద్గురుస్వామిని. అత్యవసరమగు విషయమును. ధర్మమునకు హాని కలుగనున్నది' అని పలికెను.

'సద్గురుస్వామియా!' అని ప్రాసాదోపరి తలమునుండి పాదుషా చెక్కిలపై స్వామిసన్నిధికి వ్రాలినట్లు దిగివచ్చెను.

సద్గురుస్వామి సార్వభౌముని గాంచి 'బేటా! మనమిప్పుడు బాబాఖానుని గృహమునకుం బోవలసియున్నది. మెడలో రుద్రాక్షలతో, మదిలో మదిరాక్షులతో నాతం డింత కాలము నా మనకన్నులకు గంతఁగట్టి యుండినాఁడు. వానిపాపము పండినది; క్రిందఁబడి క్రుళ్లుకాలము వచ్చినది. మాటలకు వ్యవధి చాలదు. మార్గమున నంతయుం జెప్పెదను; క్షణ మాలసించినను, గోటఁబోవు దానికి గొడ్డలి కావలసి వచ్చును' అని చెప్పెను.

అక్బరుపాదుషా యీమాటల నాలకించి భైరవాకారుఁ డయ్యెను. 'స్వామీజీ! ఈనడుమ వానికి దుర్బుద్ధి పుట్టినది: అధికార మదము వానికనులు నెత్తికెక్కినవి. వాఁ డాడినదే యాట, పాడినదే పాటయైనది. ఏదియైనా విశ్వాసముతో నేను వానిని లెక్కింపకుంటిని. వానివలన నిప్పటికే పెక్కు అల్లకల్లోలములు చెలరేఁగినవి. ఇంటను, బయటను వాని దుశ్చారిత్రము దుర్భరమగుచున్నది. ఇఁకఁ జెడపికి మించిన పల్లును పెకలింప వలయును.' అని బయలు దేఱెను. గురుశిష్యు లిరువురును భైరాంఖాను భవనము వైపు నడువ నారంభించిరి.

అట్లు వా రుద్యాన ప్రాకార ద్వారమును డాయుటయే తడవుగా 'అయ్యో! అయ్యో! నన్ను విడువుము; నన్ను విడువుము' అను నార్తస్వరము వారి శ్రుతిపుటములం జేరినది. అదియొక స్త్రీకంఠధ్వని. ఒక్కగంతులో వారచటికి దూఁకిరి.

అచట నబ్దుల్లాసాహేబు గౌతమి చేయిఁబట్టుకొని లాగు చుండెను. 'అయ్యో! అయ్యో! నన్ను విడువుము; నన్ను విడువుము' అని గౌతమి యఱచుచుఁ బెనఁగు చుండినది. ఆ దృశ్యమును గాంచి పాదుషా ప్రళయకాలరుద్రుఁడై ఒక్క వ్రేటున నబ్దుల్లాశిరమును నఱకివైచెను. అది మొండెము నుండి వేఱై క్రిందఁ బడినది. వాని కబంధము హస్తవ్యస్తముగా నృత్యమొనరించుచు నల్లంతదూరమున భూమి కొఱఁగినది. ఒక్కకన్నులు లేవనియో కాని, మేధావిని యగు గౌతమి కంతయు నర్థమైనది. గాలికిఁ దూఁగు తీఁగవోలె నా యంధ బాలిక వణఁకుచు నచ్చే నిలిచియుండెను.

పాదుషా యింకను శాంతింపలేదు. రూక్షస్వరముననే యాతఁడు 'గౌతమీ! సంగతి యేమి? ఉన్నది యున్నట్లుగా విన్నవింపవలయును' అని ప్రశ్నించెను.

శోకగద్గదకంఠమున నామె 'మహాప్రభూ! బైరాంఖానుని కోశాగారమున నా యాంతరంగిక భృత్యుఁడు మహమ్మదు బంధితుఁడై యున్నాఁడు. ముందు వానికి విమోచనము గల్గింపవలయుననిమనవి. ఆవల నంతయు దేవరవారి దివ్యచిత్తమునకు వచ్చును; అనంతరమంతయు విన్నవింతును' అని పలికెను.

ఆ మాటలకు పాదుషా యాశ్చర్యోద్రేకమున 'మహమ్మదు బంధితుఁడై యున్నాఁడా? ఎక్కడ? నడువుము' అని ముదల నిడెను.

'నా వెంటఁ దయచేయుఁడు' అని గౌతమి ముందు నడువ సాగెను. ఖడ్గహస్తుండయును, చంద్రహాసహస్తుండగు సార్వభౌముఁడును నామె వెనుకఁ జనుచుండిరి. అట్లంతలో వారు

వనాంతరముఁ జేరిరి. ఒకయెడ గౌతమి యాఁగి 'మహమ్మద్! మహమ్మద్!' అని యఱచెను.

'ఆ నిర్భాగ్యుఁ డిక్కడ నే యున్నాఁడు' అని మహమ్మదు గడెకిటికీ నుండి గాండ్రించెను. అతఁడు పాదుషాను గాంచి 'సర్కార్! సర్కార్! ఖానుసాహేబు నన్నుఁ జెఱయం దుంచినాఁడు. అతఁడు వంచకుఁడు; క్రూరుఁడు; విశ్వాస ఘాతకుఁడు; దొంగ. నా ప్రాణము పోవుచున్నది. రక్షింపుఁడు; రక్షింపుఁడు' అని మొఱఁబెట్టెను.

బైరాంఖాను రాక్షసకృత్యమునకుఁ బాదుషా క్రోధాద్రిక్తుఁడయ్యెను. ఒక్కింతసేపు వేదియో యాతఁ డాలోచించి 'మహమ్మద్! నీ కేమియు భయము లేదు. నీ ప్రాణములకు నా ప్రాణ మడ్డము. ఒక్క నిముసమోపిక(బట్టియుండుము' అని యభయమిచ్చి 'స్వామీజీ! మనమిఁకఁ గుమారసింహాసనరక్షణార్థము మత్త్రిత్వమునకుఁ బోవ్రదముకఁడు. ఏమి పాలసించిన దేమి ఘంచిపోవునో! పదరాక్తుండను' అని వెనుకకు దిరిగెను.

'అధర్మమునకుఁ గల యభ్యుదయము తాత్కాలికము గాని శాశ్వతము కాదు. అధికారముతో నహంకారము మేళవించిన నెట్టి ఘోరకార్యములకైన వెనుకంజ వేయఁడు. వత్సా! పండ్ల చెట్టును ముండ్లకంప కరణి, పరోపకార దక్షుఁడవును, పక్షపాత రహితుఁడవును, పరిపాలనా నిపుణుఁడవు నగు నిన్ను బైరాంఖానుఁడు నిరోధించుచున్నాఁడు సుమా!' అని సద్గురుస్వామి నడచుచుఁ బలికెను.

'అవును. నేఁటితో వానిపీడ వదలించుకొందును' అని పాదుషా నిశ్చయించెగ లిడుచుండెను.

పదునాఱవ ప్రకరణము

అపరాధి

.........ఏరికిఁ జెల్లునె ?

యరయఁగఁ నేమింతవార మనుకొన? ......

—పింగళి సూరన.

సర్వలోక సమాహ్లాదకరం బగు నా ప్రభాతకాలమునఁ బ్రకృతికాంత వినూతన విలాసలావణ్యావతియైయఖిల ప్రపంచ మునకు శోభ నించు చుండినది. పుర ప్రాసాద శ్రేణులందును, యమునా తరంగిణ్యాది జలాశయము లందును, స్త్రీ బాల వృద్ధుల ముఖారవిందముల యందును, ఆ వినూత్నాలంకార సోయగములు ప్రస్ఫుటము లగుచుండెను.

లోకబాంధవుని రాకఁ గని దోషాకరుని మోము వెలవెలఁ బోయినది. వాని పశ్చిమబుద్ధియే వాని పదభ్రష్టతకుఁ గారణ మైనది. ప్రభాకరుఁడును నిశ్శాత్రవ మగు విశ్వసామ్రాజ్య పరిపాలనకు నమకట్టి ప్రతిభను వెలయింప సాగినాఁడు.

పాదుషా పోషకజనకుఁడు బైరాంఖానుఁడేమి? బంధింపఁ బడు టేమి ? ఎంత యాశ్చర్యము ? పౌరులు గములుగట్టి గుజగుజలు వోవుచుండిరి. జనులందఱు తండోపతండములుగాఁ గూడి యుండిరి. 'లోకో భిన్నరుచిః' అను పండితవాక్యాను సారము ఎవరికిఁ దోచినట్లు వారు మాటలాడు చుండిరి.

'మహాచిత్రమా! బైరాంఖానుఁ డింతకాలముగా ఏనుఁగు వేషము వేసి, కడకు గాడిదకూఁతఁ గూసినాఁడు.' అని యొక వర్తకుఁడు మిత్రునితోఁ బలికెను.

'అవు నవును. వేఁడుక కొన్నాళ్ళు, వెతలు కొన్నాళ్ళు; విశ్వమేలిన నలుఁడు అశ్వశిక్షకుఁడు కాలేదా?' అని యాతఁడు బదులిడెను.

'అది కాదు. నలమహారాజు ధర్మాత్ముఁడు. బైరాంఖానుఁడో లోకరావణుఁడు; పరనారీ కంటకుఁడు; అన్యాయపరుఁడు. మూరెడు పోయినాఁడు, బారెడు క్రుంగినాఁడు. ముందున్నది వానికి ముసళ్ళపండుగ. నేఁడు పాలు పోసికొని యన్నము తిందము' అని యొక బడిపంతులు సంతోషమును వెలిపుచ్చెను.

ఆ మాటలకుఁ బౌరాణికుఁ డొకఁడు 'దైవచిత్రముఁ జూడుఁడు! నల్లని కస్తురి కమ్మని పరిమళమును వెదఁజల్లుచున్నది; క్రూరవ్యాళము ఫణాగ్రమున దేదీప్యమాన మగు మణిని పెట్టుకొని యున్నది. అదియే చందమున దురహంకార బంధురుఁడును, తపరపు విద్వేషియు నగు బైరాంఖానుని గర్భవాసమునందు, పండిత వరేణ్యుఁడును, సర్వమత సహిష్ణుఁడు మహాత్ముఁడు నగు అబ్దుల్ రహీముఖాను జనించినాఁడు. ఎక్కడి కెక్కడి సామ్యము? నక్క యెక్కడ? నాగలోక మెక్కడ?' అని యాశ్చర్యమునఁ బలికెను.

బడిపంతులు : రహీముఖానుఁ డాతని కుమారుఁడా? ఇంతవఱకు నాకు తెలియదు.

పౌరాణికుఁడు : రహీముఖానుఁ డక్బరు సార్వభౌమునకుఁ బ్రాణమిత్రుఁడు. ఆహాయము వారిద్దఱు సారస్వత గోష్ఠి యందును, మతచర్చల యందును నిమగ్నులై యుందురు. భారతభూమి నావాసముగాఁ జేసికొని యుండు హిందూ మహమ్మదీయు లనారతము సుహృద్భావముతో మెలఁగు చుండుటకై యామిత్రసత్తములు పాటుపడు చున్నారు.

పరిషత్సభ్యుఁడు : అవును. మహాభక్తశిఖామణి యగు కబీరు దాసు కూడ 'హిందూ మహమ్మదీయులు అను ఘటములు రెండును ఒకమృత్తికతోడనే నిర్మితములై యున్నవి. హిందువులు 'రామ్' అనియు, మహమ్మదీయులు 'రహీమ్' అనియు ఏకేశ్వరునే ధ్యానించు చున్నారు' అని ప్రబోధించెను. దాదూ మహాశయుఁడును 'రాముఁడే రహీము; రహీమే రాముఁడు. కరీమే కేశవుఁడు; కేశవుఁడే కరీము' అని ప్రచార మొనరించినాఁడు.

పౌరాణికుఁడు : వారు మహానుభావులు. వారి పాద ధూళియుఁ బరమపవిత్రమైనది. పసివాఁడయ్యును రహీము ఖాను వారి యడుగుజాడలయందే నడచుచున్నాఁడు. సంస్కృతము, హిందీ. పార్సీ, అరబ్బీభాషల యందా యువకున కఖండ పాండిత్యము గలదు. ఆతని కవిత్వము ధారాశుద్ధితో, మనోహరముగా నుండును. హిందూ మహమ్మదీయ మత మూల సిద్ధాంతము లేకైకము లని ప్రకటించు తలంపున నాతఁడు దేవభాషయందు 'రహీమ్‌కావ్యము' అను శ్రీకృష్ణస్తుతిని రచించినాఁడు. మచ్చున కొక శ్లోకము నాకర్ణింపుము:

యద్యాత్రయా వ్యాపకతా హతా తే
భిదైకతా వాక్పరతా చ నుత్యా
ధ్యానేన బుద్ధేః పరతా పరేశ
జాత్యాఽజతా క్షంతు మిహార్హసి త్వమ్.

బడిపంతులు : ఆహాహా! ఏమి శ్లోకము! ఏమి శ్లోకము! దీని యర్థమును విశదీకరింతురా?

పౌరాణికుఁడు : అర్థము తెలియకున్న వ్యర్థమే కదా; వినుఁడు : 'ఓ పరమేశ్వరా! నీవు సర్వవ్యాపకుఁడవు. నిన్ను దర్శించుటకై తీర్థయాత్రలు సేయుట నీ సర్వవ్యాపకత్వమును సంకుచిత మొనరించిన యట్లగును. సహస్రముఖమగు నీనామ సంకీర్తనముచేఁ నీయేకత్వమునకు భంగమువాటిల్లునని భీతిల్లుదును. వాగతీతుఁడ వగు నిన్ను నుతించినను, పంజర బద్ధునిఁ జేసినట్లగును. బుద్ధికి సైతమందరాని నీతత్త్వమును ధ్యానించుట యనునది యసంభవముగదా! పుట్టుక లేని నీకుఁ బుట్టువుఁ గల్పించినను అపరాధుల మగుదుము. సర్వేశ్వరా! మా యవివేకమును మన్నింపుము.'

బడిపంతులు : మహానుభావుఁడు. ఇట్టి భావరత్నములు విశ్వజనీనములు కదా! ఏమతమున కివి యన్వయింపవు? అందఱ కియ్యవి సమాదర ణీయములే సుమా!

పౌరాణికుఁడు : మఱియొక శ్లోకము.

రత్నాకరోఽస్తి సదనం గృహిణీచ పద్మా
కిందేయ మస్తి భవతే జగదీశ్వరాయ,

రాధాగృహీతమనసే మనసేచ తుభ్యం
దత్తం మయా నిజమన స్తదిదం గృహాణ.

అని భావము వినుము : 'ఓ జగదీశ్వరా! నీసదనము రత్నాకరము. గృహిణి యన్ననో, సర్వమంగళ. ఇంక నీకొఱకు నేను సమర్పింపఁ దగిన వస్తు వేమున్నది? నీవు నిరంతరము రాధాగృహీత మనస్కుఁడ వని తలఁపోసి తలఁపోసి, తుదకు నా మనస్సునే నీ కుపగరగా నర్పించుచున్నాను. కృపఁ జూడుము.'

ఇంతలో నచటి కొక వృద్ధుఁ డరుదెంచి 'నాయనలారా! ప్రభు వనిన మనపాదుషాయే ప్రభువు. మొన్ననే సహస్ర చంద్ర దర్శన ప్రాయశ్చిత్తమును గావించుకొంటిని. ఇంత వయస్సు వచ్చినది కదా! నే నిప్పటికి మన యక్బరు సార్వభౌముని వంటి ధర్మరాజును జూచి యుండలేదు' అనిపలికెను.

బడిపంతులు : నీమాట సత్యము

వృద్ధుఁడు : నాయనా! నారికథనును నీకుఁ దెలియు నను కొందును. పాపము, నిన్న సాయంకాలము వాని పుత్రుఁడు గతించినాఁడు. పూర్వాచారము ననుసరించి భార్య మృతుఁడగు భర్తతో సహగమన మొనరించుటకై సర్వ మాయత్త మొనరింపఁ బడినది. అచట ననుకూలురు కొందఱు, ప్రతికూలురు కొందఱు మూఁగిరి. సనాతనులకును, సంస్కారప్రియులకు సంఘర్షణ జరుగునట్లుండినది. ఒక్కనిముస మాలస్యమై యుండిన నంతయు సాగియుండెడిది. కాని యంతలో నెక్కడి నుండి వచ్చిరో, రాజభటు లరుదెంచి పాదుషాగారి యాజ్ఞ

డని యాఘోరకార్యమును నిరోధించిరి. పాదుషాగారి పరి పాలనమునఁ బ్రజలఁ కెట్టి సౌకర్యములు కలుగుచున్నవో చూచితిరా ?

పౌరాణికుఁడు : అప్రసన్నము. అధరణీశుని శాసనము నిశిత మయ్యెను, న్యాయ సంశోభితము. పక్షపాత రహితము. దానికి జాతి మత వర్ణ వివక్షతలు లేవు.

బడిపంతులు : ఆ యధర్మ మంతయు బైరాంఖాను కడ నుండినది. ఆ శనియు మనకు వదలినది.

ఒక బాలుఁడు వారికడకు వచ్చి 'అటుఁ జూడుఁడు. బంధితుఁడగు బైరాంఖానుఁడు రాజభటులవెంట దర్బారు నకుఁ బోవుచున్నాఁడు. అని చెప్పెను.

మూర్తిఁ దాల్చిన దుష్కీర్తియో యన బైరాంఖానుఁ డధోవదనుఁడై సాయుధు లగు భటులతోఁ జనుచుండెను. జనులందఱు వాని జూచుచుండిరి.

బడిపంతులు పౌరాణికునితో రహస్యముగా 'పాదుషాయే సమయమునకుఁ బోకయుండినఁ, గుమారసింహుఁడు ఖానుని కోపాలనమున కాహుతియై యుండెడివాఁడు కదా! గాత మియు జచ్చియుండెడిది; మహాత్ముఁడు భ్రష్టుఁడయియుండెడివాఁడు. అనెను.

'అధర్మమును విజృంభించి యుండెడిది. క్రూరకర్ములకుఁ గాలక్రమమునఁ గష్టములు తప్పవను గుణపాఠమును బైరాం ఖానుని జీవితము ప్రకటించుచున్నది. ఇంతకును సద్గురు

స్వామి యీ నాటకమునఁ బ్రధానభూమికను నిర్వహించి నాఁడు. ఇది ప్రమోదాంతముగా నా సంయమీంద్రుని వల్ల సనే పరిణమించినది' అని పౌరాణికుఁ డనెను.

అందులకు బడిపంతులు 'సద్గురుస్వామి యెప్పటి వాఁడో, ఎక్కడివాఁడో తెలిసినవారెవ్వరును లేరు. స్థితప్రజ్ఞులు జీవన్ముక్తులై లోకసంగ్రహార్థము జనావాసముల మసలు చుందురు' అని పలికెను.

*　　　*　　　*

పౌరప్రముఖులకు మాత్ర మా దినము రాజసభకుఁ బ్రవేశ మీయఁ బడినది. జనులు గుంపులుగుంపులుగా సభాద్వారమునఁ గూడియుండిరి. అక్బరుపాదుషా పేరోలగమున నున్నాఁడు. వజీర్లు, సరదార్లు, ఉల్మాలుఁ, వైద్యులు, కవులు, పండితులు—అందఱు నుచితాసనములం దుపవిష్టులై యున్నారు. సభయంతయు నిశ్శబ్దముగా నున్నది.

విచ్చుకత్తులతో నిరువురు భటులు బైరాంఖానునిఁ బ్రభు సన్నిధికిఁ గొనివచ్చిరి. వానిహస్తములు నిగళ బద్ధములై యున్నవి. అధికార మందముచే మిన్ను మన్నుఁ గానక వర్తించిన బైరాంఖానుఁ డిప్పు డపరాధియై యవమానభరమున నధోవదనుఁడై జడఁజిక్కిన దయ్యమువలె నిలిచి యుండెను. సభ్యుల వీక్షణములన్నియు వానిపైఁ గేంద్రీకరింపఁబడి యుండినవి. పుంఖానుపుంఖములగు నిశిత నారాచముల చందమున నా విలోకనములు ఖానునకు వేదనాకారణములై యుండెను.

మహిమమయ సింహాసనమున దుర్నిరీక్ష్య తేజో విభవాభి రామముగ నాసీనుఁడై యుండు అక్బరుపాదుషా ఖైరాంఖా నునిపై దారుణ విలోకనములఁ బఱపుచు భీషణ స్వరమున 'ఓయీ ఖైరాంఖాన్! ఇంతకాలముగా నిన్ను త్యాదరమున 'బాబాజీ' అని పిలుచుచుంటిని, కాని యా గౌరవమును నీవు నిలుపుకొన నైతివి. నింకితుఁడా! నిరంకుశాధికార దుర్వి దగ్ధుఁడవై నీవు నీచాతి నీచములకుఁ బాల్పడితివి. ఘోరాతి ఘోరములకుఁగడంగితివి. కన్నాకన్నిగ నీదుశ్చారిత్రము మాకుఁ తెలియకుండెనది గాని, బాల్యమునుండి నన్నుఁబోషించినవాఁడ వను విశ్వాసబుద్ధి నిన్నుచితరీతి దండించుట కడ్డుతగులు చుండె నది. కాని యెంతకాలమని యోపికఁబట్టి యుండగలము ? నీస్వార్థ[illegible] ప్రజాసౌఖ్యమునకు భంగముఁ గలిగించి [illegible] మందఱకుఁ దెలియును. నీకపటాలోచనలు మా [illegible] స్పృగలను రేకెత్తించినవి. సంసారము [illegible] నానుసరించి వాని నిట వివరించు [illegible]. నీ స్వేచ్ఛాప్రవృత్తి ప్రజల [illegible] గలిగించినది. నీ [illegible] భద్రనారా ప్రలకు భయ కారణ మైనది; ఇందులకు మా దూరంతరంగిక భృత్యుఁడు మహమ్మదు ఒక్కని ప్రాణము చాలును. నీ కాముక వ్యాపారము మానవతుల పాతివ్రత్యమును గొల్లఁగొట్టినది; దీని కుదాహరణముగా హీరాకుమారి హీరాసుందరి చాలును. దుర్మార్గుఁడవగు నీ వలన నిరపరాధు లెందఱో దండనపాలైరి. సజ్జనశిఖామణి కుమారసింహుఁడే యిందులకు నిదర్శనము. కులాభిమానగ్రస్తము లగు నీ కుత్సిత వ్యవహారములు

ప్రశాంత మగు హిందూ మహమ్మదీయ మైత్రిని గల్లోల మొనరించుట కారంభించినవి. ఇవి కారణములుగ నిచటి నీ యునికి మా రాజ్యమునకు క్షేమకరము కాదు......ఇంటి దీపము కదా యని ముద్దుపెట్టుకొను వెంగిలియు నుండునా? ఒండొరుఁ బైకఁ గడికండలుగా ఖండించి కాకులకును గ్రద్దలకును విందుచేసి యుందుము. నిన్ను ప్రాణ్ల విడియఁబోయించి యుందుము. కాని నీ చిరకాలమునుగా సార్వభౌమ సంరక్షణోద్యోగమును నిర్వహించి నందులకును, మొగలు సామ్రాజ్య నిర్మాణ ప్రయత్నమునఁ దోడ్పడినందులకును, అట్టి దారుణ శిక్షకు నిన్నుఁ బాల్పఱచుటకు మా యంతరాత్మ సమ్మతించుట లేదు' అని పలికి దీర్ఘాలోచన మొనరింప సాగెను.

బైరాంఖానుఁడు వంచియుండిన తలనెత్తి 'నన్నుఁ రక్షించుటకును, నీ రాజ్యమును నిలువఁ బెట్టుటకును నాసర్వస్వమును ధారవోసితిని' అని పలికెను.

అందులకుఁ బాదుషా 'సత్యము. మాకు దెలియు నని ముందే చెప్పితిమి. నీ రాజభక్తియే నీ ప్రాణములకు రక్షా కవచమైనది. కాని నిండిపోఁడా! ఒక్క జంకతో నూఱు నోములు సరి. ఒక్క బొంకుతో వేయిసత్యములు మాయును. మంచెడుపాలకు ముత్యమంత చేమిరి చాలును. పేరుఁ దెచ్చికొనుటకుఁ బెద్దకాలము పట్టునుగాని, పోగొట్టుకొనుటకొక్క క్షణమును బట్టదు. కాఁబట్టి, నిన్నిపు డపరాధిగా, న్యాయ

చోదితమగు మా శాసనము నిర్ణయించినది. దేశభ్రష్టతయే నీకు శిక్షగా విధించుచున్నాము. నీ విక నొకదినమైన మా సామ్రాజ్యమున నిలువరాదు. ఇదియే మా యాజ్ఞ' అని కఠినముగఁ బలికెను.

భటులు జైరాంఖాను నావలకుఁ గొనిపోయిరి. పాదుషా ధర్మదృష్టికి సభ్యులాశ్చర్య మందిరి. న్యాయశీలుఁడగు సమ్రాట్ప్రభుపు పరిపాలనమునఁ బ్రజలు ప్రమోదసాగరమునం దోలలాడుదు రని వారు సంతుష్టాంత రంగులైరి.

అక్బరుపాదుషా సభ నుద్దేశించి 'పౌరులారా! నేఁడు మొదలు సామ్రాజ్య పరిపాలనా భారమును మా భుజస్కంధముల వహించితిమి. రైతుక్షేమమే రాజునకు భాగ్య మని మాకుఁ దెలియును. ఒకజాతి తక్కువ యనియు, ఒకజాతి యెక్కువ యనియు మాకుఁ దెలియదు. మాకు గుణము ప్రధానము గాని కులముకాదు. సకల చరాచర ప్రపంచమునకుఁ గల్యాణ సంధాయకుఁడును, భుక్తిముక్తిప్రదుఁడు నగు నర్కు నుపాసించుచు, అర్కప్రతాప లంబనమున మేము రాజ్యపరిపాలనా చక్రమును ద్రిప్పుచుందుము. నేఁటి కింకఁ సభఁ జాలింతుము' అని యుపన్యసించి సింహపీఠి దిగిపోయెను.

సభ్యుల జయజయ ధ్వనులతో దర్బారు ప్రతిధ్వనించినది.

ఉ ప సం హా ర ము

కరముచేఁ గంకణమ్ము గంకణము వలన
గరముఁ గరమొప్పు........

—కంకంటి పాపరాజు.

కుమారసింహుఁడు బంధవిముక్తుఁడై ఒక్క పరుగునఁ జక్కఁగా హీరాసౌధమునకుఁ బోయినాఁడు. గౌతమి ద్వారమునందే యెదురైనది.

'గౌతమీ!' అని కుమారసింహుఁడు పరమానందమున హెచ్చరించుకొనెను.

కుమారసింహుని యాగమనమును గమనించిన గౌతమికి దేవేంద్రపదవి లభించినట్లయ్యెను. ఆ యువకునిపట్లఁ దాను శుభోదర్కముగాఁ గావించిన యుపచారము పటాపంచలైన ట్లామె భావించినది. 'వచ్చితివా? కుమారసింహా! వచ్చితివా?' అని గౌతమి వాని హస్తమును గ్రహించి లోనికి లాగుకొనిపోవుచు 'హీరా! కుమారసింహుఁ డిదుగో! హీరా! మన కుమారసింహుఁడు వచ్చినాఁడు' అని యఱువసాగినది.

హీరాసుందరి కుమారసింహునిఁ గాంచి విస్మయాక్రాంత చేతస్కయైనది; సంతోష సమ్మిళితాత్మయైనది; మోహావేశ పరవశయైనది. ఆ ప్రేమమూర్తి యవశయై యట్లే తన ప్రియుని బిగ్గగాఁ గౌఁగిలించికొనినది. కుమారసింహుఁడు తమిమీఱఁ దన మోహనాంగిని నాలింగన మొనరించుకొని ముద్దిడుకొనినాఁడు.

[illegible] పేసియున్నది. నలుగురు చూచిన నవ్వుదురు కాబోలు' అని యూరకుండెను.

హీరాసుందరి యానందాశ్రు పూరిత నేత్రములతో 'ఆర్యపుత్రా! చూచిన నేమి? చూచి యానందింప నిమ్ము! జగమంతయు మన ప్రేమసుధా పూరమునఁ దేలియాడు చుండుఁ గాక' అని హాస్యస్వరమునఁ బలికినది.

'ప్రేయసీప్రియు లేమి చేయు చున్నారో?' అని గౌతమి పకపక నవ్వ మొదలిడెను.

నామ మంతగనే సద్గురుస్వామి యచట సాక్షాత్కరించెను. ఆ కాముకీకాముకులు కౌఁగిళ్ళు వీడి యానందబాష్ప జలములతో నాయతీంద్రుని పాదముల కభిషేక మొనరించిరి.

'అవ్యాజ మగు తమ వాత్సల్యాతిరేకమున మా ప్రణయము గాఢ ప్రమోదాంతముగా మాకు ముదముఁ గూర్చినది' అని కుమారసింహుఁడు మనవి చేసికొనెను.

'అంతయు దైవసంకల్పము' అని సద్గురుస్వామి ప్రసన్నవదనమున ఆ పుణ్యదంపతుల నిట్లు దీవించెను.

*ఓం సర్వేఽత్ర సుఖినస్సంతు సర్వేసంతు నిరామయాః సర్వేభద్రాణి పశ్యంతు మా కశ్చిత్ దుఃఖమాప్నుయాత్.

ఓం తత్సత్

---

* ఎల్లవారలు సుఖము బొందుదురు గాక! అందరును ఆరోగ్యము గలవారు గాక! ఎల్లరును సుఖములఁ గాంతురు గాక! ఎంతమాత్రము గాని దుఃఖమును గాంచకుందురు గాక!